15-10Pg1exHNWMJQE.qxd:15-10Pg1exHNWMJQE.qxd 01/01/01 9:39 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
15-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 257 పేజీలు: 12 వెల: 6.50

ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం!
9లో

పూరీ జగన్నాథ్ ఆలయంలో ఉచితంగా ప్రసాదం



డారెన్ ఏస్‌మోగ్లు సిమోన్ జాన్సన్ జేమ్స్ ఎ.రాబిన్సన్

## అర్థశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### సంపద అసమానతలపై పరిశోధనలు చేసిన డారెన్, సిమోన్, రాబిన్సన్

**స్టాక్‌హోం, అక్టోబరు 14:** అర్థశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. 2024 సంవత్సరానికి ముగ్గురికి అందించనుంది. దేశాల మధ్య సంపదలో అసమానతలపై పరిశోధనలకుగానూ డారెన్ ఏస్‌మోగ్లు, సిమోన్ జాన్సన్, జేమ్స్ ఎ.రాబిన్‌సన్ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని స్వీకరించనున్నారు. వైద్య విభాగంలో మొదలైన నోబెల్ బహుమతుల ప్రకటన సోమవారంతో ముగిసింది. గత సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను >>2

## అమరావతిలో 'టాటా ఇన్నోవేషన్ హబ్'

### ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్‌లో మహిళలకు అదనపు ప్రోత్సాహకాలు

### ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**కొత్త పాలసీలతో విభిన్న సంస్కరణలు: సమీక్షలో సిఎం చంద్రబాబు**

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడుదారులను ఆకర్షించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. సచివాయంలో ఇండస్ట్రియల్ డెవప్‌మెంట్, ఎంఎస్ఎంఇ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేటు ఇండస్ట్రీయల్‌పార్క్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ప్రైవేట్ ఇండస్ట్రీయల్‌పార్క్ పాలసీపై మరికొంత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగిలిన మూడు పాలసీలను వచ్చేక్యాబినెట్ ముందుకు తీసుకు వచ్చేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని సిఎం అన్నారు. దాదాపు 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న >>2



సోమవారం ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న మంత్రులు టిజి భరత్, కొండపల్లి శ్రీనివాస్

## అత్త, కోడలు గ్యాంగ్ రేప్‌పై ప్రత్యేక కోర్టు విచారణ

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవలన్న సిఎం చంద్రబాబు**

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలపై నేరాలు చేసిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు ఖచ్చితంగా వేగంగా శిక్ష పడేలా ధర్యాప్తు సాగాలని సిఎం ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని చంద్రబాబు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి డిజీపి ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా,చిలమత్తూరు మండలం,నరల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచార ఘటనలో జరుగుతున్న విచారణమైె సమీక్షించారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందన్న ముఖ్యమంత్రి ప్రత్యేకకోర్టు ఏర్పాటు చేసి కేసును విచారించాలన్నారు. దీని కోసం హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని ఆయన అన్నారు. దీనితో పాటు గతంలో బాపట్ల జిల్లాలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపైనా ప్రత్యేక కోర్టుద్వారా విచారణ జరిపించి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చేయాలని సిఎం అన్నారు. లైంగిక వేధింపులు,మహిళలపై దాడి వింటి అంశాలపై కఠినంగా వ్యవహరించి త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఘటనకు సంబంధించి ఇప్పటికే పలు కీలక అంశాలను దర్యాప్తు బృందం రాబట్టిందన్నారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో పాటు అత్యాచారాలకు పాల్పడతారన్న అంశం విచారణలో తేలింది. నేరస్థులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిసిటివి కెమేరాల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని సిఎం అన్నారు. అదే విధంగా నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడ తీసుకోవాలని..ఎక్కడైనా లైంగిక వేధింపులు,ఘర్షణలు,వివాదాలు,అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని వాటికి తగ్గ ఆధారాలను పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు.

పోలీసులకు సమాచారం పంపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామనే నమ్మకాన్ని కూడ పోలీసు శాఖ కల్పించాలని సిఎం అన్నారు. ఈ విషయంలో అపోహలు తొలగించి ప్రజల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. ప్రజల ప్రాణాలకు,మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళా స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతిభద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటా మని సిఎం చంద్రబాబు అన్నారు.

## ● గ్రామాల సమగ్ర అభివృద్ధికి 'పల్లెపండుగ' పునాది

### రూ. 4,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 30వేల అభివృద్ధి పనులకు శ్రీకారం

**కంకిపాడు, పునాదిపాడు కార్యక్రమంలో డి.సిఎం పవన్**

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పునాది రాయి వందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలోని గ్రామాలన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనదే తమ సంకల్పమన్నారు. ఎపి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లెపండుగ' వారోత్సవాలను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ సమీపంలోని కృష్ణాజిల్లా కంకిపాడులో పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పలుఅభివృద్ధి పనులకు శంకస్థాపన, ప్రారంభోత్సవాలు చేసారు. రూ.95.15లక్షలతో రోడ్లు, మిని గోకులాలు, పునాదిపాడులో రూ.52లక్షలతో 2 అంతర్గత రహదారులు రూ.54లక్షలతో సామాజిక ఆరోగ్యకేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ తమ ఆకాంక్ష అంతా ఒక్కటనేనని, అది రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నారు. పల్లెల్లో వెలుగులు నిండాలన్నారు. ఇవన్ని జరగాలంటే వైఎస్సార్సీ ప్రభుత్వం దిగిపోవాలనే గత ఎన్నికల్లో గట్టిగా కృషి చేసామన్నారు. అనుకున్నట్లుగానే ప్రజా సహకారంతో విజయం సాధించామన్నారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం బలీయంగా ఉన్నప్పుడే అనుకు న్నది సాధ్యమగుతుందన్నారు. ఒకే >>2



సోమవారం కంకిపాడులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డి.సిఎం పవన్

## జెత్వానీ కేసు సిఐడికి బదలీ

**డిజిపి ఆదేశాలు జారీ**

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సంచలనం సృష్టించిన సినీనటి కాదంబరీ జెత్వాని కేసు దర్యాప్తు బాధ్యతలను సిఐడీకి అప్పగిస్తూ డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తుచేశారు. అప్పటి సిఎం కార్యాలయంలో జెత్వానీ అక్రమ అరెస్ట్ కుట్రకు ప్రణాళిక రచించడం సీనియర్ ఐపిఎస్ అధికారుల ప్రమేయం ఉండడంతో దీని వెనుక సూత్రధారులను కనిపెట్టేందుకు లోతైన దర్యాప్తు అవసరమని ప్రభుత్వం భావించింది. దీంతో ఈ కేసులకు సంబంధించిన అన్ని దస్త్రాలను సీఐడీకి అప్పగించారని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నిఘా విభాగం అదిపతి సీతారామాంజనేయులు ఆదేశాల మేరకు సినీనటి కాదంబరీ జెత్వానీపై విజయవాడలో కేసు నమోదుచేశారు. వైఎస్సార్సీ నేతపై జెత్వానీ నమోదుచేసిన కేసు ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేసేందుకే తప్పుడు కేసు పెట్టారు. నాటి విజయవాడ సిపి కాంతిరాణా, డిసిపి విశాల్ గున్నీలను సీఎంఓకు సీతారామాంజనేయులు పిలిపించి వైఎస్సార్సీనేత కుక్కల విద్యాసాగర్‌తో కలసి ప్రణాళిక రచించారు. విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కాదంబరీ జెత్వానీతో పాటు ఆమె తల్లిఆశా జెత్వానీ తండ్రి నరేంద్రకుమార్ సోదరుడు అంబరీష్‌లపై ఈ ఏడాది ఫిబ్రవరి 2న >>2

## పారదర్శకంగా కొత్త మద్యం విధానం

### 349 శాతం పెరిగిన మద్యం ఆదాయం

### ముగిసిన దుకాణాల కేటాయింపు ప్రక్రియ

**లాటరీ విధానంలో 3396 షాపుల కేటాయింపు**

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారదర్శక విధానంలో నూతన మద్యం పాలసీని అమలు చేస్తున్నట్లు ఎపి ఏక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆయన మీడియాతో అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, గనులశాఖ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌తో, అబ్కారీ శాఖ సంచాలకులు నిశాంత్‌కుమార్‌లతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వం మద్యం విధానాన్ని భ్రష్టుపట్టించిందన్నారు. మద్యం తయారీ నుంచి విక్రయాల వరకు అన్ని ప్రభుత్వ ఆధీనంలోనే పెట్టుకున్నారన్నారు. సొంత బ్రాండ్లను ప్రమోట్ చేసుకొని దోపిడీ చేసారన్నారు. మద్యం విధానాలపై తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేసి, తక్కువ ధరకు నాణ్యమైన మద్యం ఇచ్చేలా విధానం రూపొందించిందని అన్నారు. అన్ని మద్యం బ్రాండ్లను ప్రమోట్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకం మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు వచ్చాయన్నారు. బడికి, గుడికి 100మీటర్ల దూరంలో దుకాణాలు ఉంటాయన్నారు. ఈ సాయంత్రానికి దుకాణాల కేటాయింపు ముగుస్తుందన్నారు. మంగళవారంనుంచే మద్యందుకాణాలు అందుబాటులోకి వస్తాయన్నారు. బెల్టుషాపులకు, ప్రత్యేక గదుల నిర్వహణకు అనుమతి లేదన్నారు. ఇక మద్యం దుకాణాలు సంఖ్య తగ్గించడంతో గణనీయంగా అప్లికేషన్లు పెరిగాయి,

2017-19 ఆర్థిక సంవత్సరంలోతో పోల్చితే 22%దుకాణాలు తగ్గిస్తే 18% అప్లికేషన్లు పెరిగాయి. నూతన మద్యం పాలసీతో కూటమి ప్రభుత్వం తీసుకొ చ్చిన మార్పులు కారణంగా పెరిగిన ఆదాయం, 2017-19లకు >>2



మద్యం దుకాణాలకు ఎన్టీఆర్ జిల్లాలో లాటరీ తీస్తున్న దృశ్యం

## భారత్, కెనడా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు

## దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిచిన కేంద్రం

9లో

## మద్యం టెండర్లలో కిడ్నాప్ కలకలం

**పుట్టపర్తి టౌన్ అక్టోబరు 14 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో చిలమత్తూరు వ్యక్తి కిడ్నాప్ కలకలం రేపింది. సోమవారం జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలకు టెండర్ ప్రక్రియలో భాగంగా పట్టణంలోని సాయిఆరామం అతిధి గృహంలో లాటరీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్డీఓ సువర్ణ, ఎక్సైజ్ అధికారులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారిగా లాటరీ నిర్వహించారు. హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం ఎగ్గిలి కొత్తపల్లి గ్రామానికి చెందిన రంగనాథ్ అనే వ్యక్తి లేపాక్షి మండలానికి సంబంధించిన షాప్ నెంబర్ 57కు దరఖాస్తు దాఖాలు చేశారు. లాటరీలో ఆయన పేరు రావడంతో ఇది జీర్ణించుకోలేని లేపాక్షి స్థానిక టిడిపి నాయకులు ఆయనను కిడ్నాప్ చేశారు. దీంతో ఆయన భార్య అశ్విని బంధువులతో కలిసి పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు చుట్టూ తిరిగిన తమకు న్యాయం జరగలేదని సాయిఆరామం గేటు వద్ద బైఠాయించి ఆయన బంధువులు ధర్నా నిర్వహించారు, రంగనాథ్ తండ్రి ఓబులేషు మాట్లాడుతూ కిడ్నాప్ చేసిన వ్యక్తులు తన కుమారుడు టెండర్ వదిలేయాలని 10 లక్షలు గుడ్ విల్ ఇస్తామని, ప్రతినెల 15 వేలు భరణం ఇస్తామని తెలిపారన్నారు. ధనికులకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయమా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. భార్య అశ్విని మాట్లాడుతూ తమకు ఎలాంటి టెండర్ అవసరం లేదని తమ భర్తను వదిలేయాలని కోరుతున్నామన్నారు.



సోమవారం ఒంగోలులో కురుస్తున్న జోరు వాన

## వర్షాలపై హై అలర్ట్

### తాజా పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**అల్పపీడనం ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు**

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలు ఆయా ప్రాంతాల్లో అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై సమీక్షలో సిఎం చర్చించారు. రాష్ట్రంలో ఈ సీజన్ లో 676 ఎంఎం సరాసరి వర్షపాతానికి గాను ఇప్పటివరకు 734 ఎంఎం వర్షపాతం నమోదైంది. 18 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. 18 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి సూచనలు, ఆదేశాలు, రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజులు పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలి. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్‌లు పంపి అలెర్ట్ చేయాలన్నారు. చెరువు కట్టల కాలువ కట్టల పరిరక్షణపై దృష్టిచెట్టాలన్నారు.

వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రెయిన్ ఫాల్ వివరాలను కూడా రియల్ టైంలో అందుబాటులో ఉండాలన్నాఉ. అప్రమత్తతో ప్రాణ, ఆస్థినష్టం లేకుండా చేయాలి. కంట్రోల్ రూంల ఏర్పాటుతో వినతులపై వేగంగా స్పందించాలన్నారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా చెరువులు, రిజర్వాయర్లు నిండేలా ఇరిగేషన్ శాఖ చర్యలుతీసుకోవాలన్నారు. ప్రకాశం నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం నెల్లూరులో 30 ఎంఎం వర్ష >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన ఢిల్లీ కొత్త సీఎం అతిశీ

# 'పల్లెపండుగ' పునాది

>> రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారన్నారు. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరి పాలన, సాంకేతిక ఆమోదం ఇవ్వామన్నారు. రూ.4500 కోట్ల నిధులు విడుదల చేస్తున్నా, పంచాయతీల్లో పనులపై డిస్ప్లే బోర్డులు ఉండాలన్నారు. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో కనిపించాలన్నారు. మేం ఎంత పారదర్శకంగాఉన్నా, వ్యవస్థలో వ్యక్తులు కూడా బలీయంగా ఉండాలన్నారు. రాష్ట్రానికి నాలుగో దఫా ముఖ్యమంత్రిగానున్న చంద్రబాబు తనకు స్ఫూర్తి అన్నారు. ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం, నాయకుడి కష్టం, అనుభవం అన్నారు. రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసిన వాళ్ళ మవుతామన్నారు. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయన్నారు. కేబినెట్ సహ అధికారులతో జరిగే సమావేశంలో చూస్తుంటాన్నారు. వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలీయంగా మాట్లాడుతుంటారు. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలనే దానిపై దిశా నిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. కాకినాడలో ఓ ఐఏఎస్ అధికారి మా పేరుచెప్పి డబ్బులుఅడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంలో అలాంటి వారి ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను. ఉంటాలు ప్రభుత్వం కావడమన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అన్నారు. గుడివాడ నియోజకవర్గంలో 43 గ్రామాల్లో మంచినీటి సమస్యను అక్కడి ఎంఎల్ఏ రాము తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు బూతులు, శాపనార్థాలు తప్ప ఈ నీటి సమస్య గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. వెంటనే గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రతీ గ్రామానికి బృందాలను పంపి నీటినాణ్యత పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సంవత్సరానికి రూ.10వేల కోట్లు ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి నిధులు వస్తాయని, దీనిద్వారా నైపుణ్యం లేని వ్యక్తులకు ఉపాధి అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పని చేయాలని సిద్ధంగా ఉన్నవారికి 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. 15 రోజుల్లోగా పని కల్పించకపోతే నిరుద్యోగ భృతిని అందించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. దానికి అనుగుణంగా ప్రతీఒక్కరికీ ఉపాధి కల్పించేలా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, కృష్ణా జిల్లాకు చెందిన శాసనసభ్యులు బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, డైరెక్టర్ కృష్ణతేజ, కలెక్టర్ డి.కె.బాలాజీ, కంకిపాడు, పునాదిపాడు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

**రాష్ట్రమంతటా పల్లెపండుగలు**

రాష్ట్ర మంతటా పల్లె పండుగ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకే సారి పల్లెపండుగ వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగనుంది. కృష్ణా జిల్లా కంకిపాడులో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పల్లెపండుగ కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రమంత్రులు కొలుసు పార్థసారధి, అచ్చెన్నాయుడు, బాల వీరాంజనేయులు, సవిత, నారాలోకేష్, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర తదితర మంత్రులు పల్లెపండుగను ప్రారంభించారు. పల్లెపండుగలో భాగంగా దాదాపు రూ.4500 కోట్లతో 30వేల పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. మొత్తం 3వేల కిలోమీటర్ల మేర సిసిరోడ్లు, 500కిలో మీటర్లుతారురోడ్లు, వ్యవసాయి కుంటలు, పశువులశాలలు, ఇంకుడు గుంతలు నిర్మాణంవంటి పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది.

# 'టాటా ఇన్నోవేషన్ హబ్'

>> ప్రభుత్వం వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి సూచనలు పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా అధికారులు పాలసీలు రూపొందించి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిపై సిఎం లోతుగా చర్చించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలపై ఆలోచనలు పంచుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారులు ఆయా పాలసీలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్ డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ విధానాలను రూపొందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్‌లు దక్కుతాయని ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు. త్వరితగతిన ఉపాధి ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహందం చేస్తాయని ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను విదివిధానాలను సమగ్రంగా స్టడీ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు సిఎం చంద్రబాబు తాను ప్రయత్నాలు గురించి వివరించారు. ఎంప్లాయిమెంట్ ఫస్ట్ అనేదే ప్రభుత్వ విధానమన్నారు ముఖ్యమంత్రి చంద్ర బాబు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడుదారులను ఆకర్షించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు, ప్రతీ పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్న ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో పోల్చుకున్నా ఏపీ పారిశ్రామిక విధానం అత్యుత్తమంగా ఉండాలన్నారు. పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడులు పెట్టే విషయంతో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలన్న సిఎం, వచ్చే క్యాబినెట్ ముందుకు ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ నూతన పాలసీ, ఎంఎస్ ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెచ్చేందుకు, పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినవారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. కన్సెంట్ ఆప్, ఎస్టాబ్లిష్‌మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట పాలసీలో ప్రతిపాదనలు ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అడిషనల్‌గా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలో చేస్తున్నట్లు కీలక వ్యాఖ్యలు చేసారు. తద్వారా ఆయా సంస్థలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్‌లు దక్కుతాయని ఇది పారిశ్రామిక ప్రగతికి ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందన్నారు. త్వరతి గతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఇ పాలసీ ఉండాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక హబ్ తీసుకురావాలన్నారు. స్కిల్స్ డవల్మెంట్ ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధంగా సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు.



ఆస్ట్రేలియా రక్షణ మంత్రి గ్రగ్ మోరియార్టీ శనివారం న్యూఢిల్లీలో డిఫెన్స్ చీఫ్ అనిల్ చౌహాన్‌తో భేటీ అయిన దృశ్యం

# కొత్త మద్యం విధానం

>> రూ.1,4కోట్లు రెవెన్యూ ఉండగా 2024-26 సంవత్సరాలకు రూ.6,384 కోట్లు రెవెన్యూ నమోదయ్యింది. రెవెన్యూ గ్రోత్‌పరంగా రాష్ట్రానికి 349% ఉంది

**లాటరీ విధానంలో మద్యం దుకాణాలు కేటాయింపు**

ఆంధ్రప్రదేశ్ మద్యం దుకాణాల లైసెన్సుల జారీకి లాటరీ విధానం నిర్వహించారు. 26 జిల్లాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచే కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ప్రారంభించారు. సాయంత్రానికి ముగించారు. జిల్లా గెజిట్‌లో ప్రచురించిన దుకాణాల క్రమసంఖ్య ప్రకారం లాటరీ తీసారు. ఈ ప్రక్రియంతా దరఖాస్తుదారుల సమక్షంలోనే నిర్వహించారు. సోమవారం సాయంత్రానికి దాదాపు 3,396వరకు మద్యం షాపులను కేటాయించారు. రాష్ట్రంలో అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40, అత్యధికంగా తిరుపతి జిల్లాల్లో 227 దుకాణాన్ని నోటిపై చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్యయ్యేసరికి మొత్తం 3396 మద్యం దుకాణాలకు రాష్ట్రవ్యాప్తంగా 89882 దరఖాస్తులు వచ్చాయి. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ.1797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది. తిరుపతి, శ్రీసత్యసాయి, బాపట్ల అన్నమయ్య, ప్రకాశం, పల్నాడు వంటి జిల్లాల్లో దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఆయాజిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో ముఖ్యనేతలు దరఖాస్తులు వేయనివ్వకుండా అడ్డుకోవటం, కొన్నిచోట్ల మద్యం వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడడంతో ఈ పరిస్థితి తలెత్తింది. తాడిపత్రి, కమలాపురం వంటి నియోజకవర్గాల్లో ఒక్కో దుకాణానికి రెండు మూడేసి దరఖాస్తులే వచ్చాయి. రాష్ట్రంలోసగటున ఒక్కో మద్యం దుకాణానికి 26 దరఖాస్తులు దాఖలయ్యాయి. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 51-52 దరఖాస్తులు పడ్డాయి. సగటున ఒక్కో దుకాణానికి ఏలూరు జిల్లాలో 38, తూర్పు గోదావరి గుంటూరు జిల్లాల్లో 35, విజయనగరం జిల్లాల్లో 34 , పశ్చిమ గోదావరిలో 32, కర్నూలు డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో 30 దరఖాస్తులు వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి తిరుపతి శ్రీసత్యసాయి జిల్లాలో 17, చొప్పున బాపట్లజిల్లాల్లో 18 అన్నమయ్య జిల్లాల్లో 19, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో 20, నంద్యాల, నెల్లూరు. కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో 21 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఈ జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు పడ్డాయి.

# ముగ్గురికి నోబెల్

>> ప్రకటించగా.. తర్వాత వరుసగా భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, సాహిత్యం విభాగాల్లో పురస్కారాలను ప్రకటించారు. శుక్రవారం నాడు నోబెల్ శాంతి బహుమతిపై ప్రకటన చేయగా.. తాజాగా అర్థశాస్త్రంలో ముగ్గురు ఆర్థికవేత్తల పేర్లను వెల్లడించారు. డారెన్, సిమోన్.. అమెరికాలో కేంబ్రిడ్జ్‌లోలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందినవారు కాగా.. షికాగో యూనివర్సిటీలో రాబిన్‌సన్ పరిశోధనలు చేస్తున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును అందచేస్తున్న విషయం విదితమే.

1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ నగదు అందుతుంది. డిసెంబరు 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

# జెత్వానీ కేసు సిఐడికి బదలీ

>> ఎఫ్ఐఆర్ నమెదుచేశారు. ఫిబ్రవరి 3న ముంబయిలో కాదంబరి ఆమె తల్లిదండ్రులను ఆరెస్టు చేసి విజయవాడ తెచ్చారు. ఆమె పెట్టిన కేసు విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు. ఇది ఆగస్టు 26 న వెలుగుచూసింది. అనంతరం జెత్వానీ విజయవాడ వచ్చి సిపి రాజశేఖర్‌బాబును కలిశారు. ఈ వ్యవహారంపై ఎసిపి స్రవంతిరాయ్ విచారణలో పలు కీలక అంశాలు వెలుగు చూశాయి. కేసు నమోదుచేయక ముందే విశాల్ గున్నీ, పలువురు పోలీసు అధికారులు ముంబయి వెళ్లారు. తప్పుడు పత్రాలను సృష్టించి కోర్టునూ తప్పుదారి పట్టించారని తేలింది. దర్యాప్తు ఆధారంగా ఐపీఎస్‌లు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణలను సస్పెండ్ చేశారు. కాదంబరీ ఫిర్యాదు ఆధారంగా గత నెల 14న ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో వైకాపా నేత విద్యాసాగర్ ఐపీఎస్ అధికారులపై కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఈ రెండు కేసులనూ సీఐడీకి బదిలీ చేశారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై వైకాంగ్రెస్ మాజీ ఎంఎల్‌ఏ వంశీ తదితరులపై నమోదైన కేసును సీఐడీకి బదిలీ చేసారు.

# వర్షాలపై హై అలర్ట్

>> పాతం నమోదు అయ్యిందని వివరించిన అధికారులు రేపటి నుంచి వర్షాలు ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపిన అధికారులు, నెల్లూరు తిరుపతి జిల్లాలో అవసరమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ సిద్ధంగా పెట్టినట్లు అధికారులు తెలిపారు.

**పలు జిల్లాల్లో భారీ వర్షాలు.!**

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఎపిలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ. కోస్తాంధ్ర జిల్లాలపై వర్షాల ప్రభావం తీవ్రంగానే ఉంది. ఉమ్మడి చిత్తూరు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాల తెల్లవారుజాము నుంచి వర్షం పడుతోంది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తిరుమలలో కురుస్తున్న భారీ వర్షంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఇబ్బందికర పరిస్థితులు తెలిపారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే 0861-2331261, 7995576699, 1077 నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. డివిజన్, మండల కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, నీటిపారుదల అధికారులు పెన్నా నది గట్లు పరిశీలించాలని ఆదేశించారు. మరోవైపు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు నేడు సెలవు ప్రకటించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు, మద్దిపాడు, గిద్దలూరు, కొమరోలులోద ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షంతో ఒంగోలులోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. బాపట్ల, చీరాల, వేట పాలెం, చినగంజాం, కారంచేడు, పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు, కొల్లూరు, వేమూరు, అద్దంకి, యద్దనపూడి జె.పంగులూరు బల్లికురవ, నిజాం పట్నం కర్తపాలెంలో వర్షం కురుస్తోంది, కృష్ణా జిల్లా మచిలీపట్నం, ఉయ్యూరు, అవనిగడ్డలో ఈదురుగాలులతో వర్షం పడుతోంది. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. అన్నమయ్య జిల్లాలోనూ వర్షం కురుస్తోంది. దీంతో ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ సెలవు ప్రకటించారు.

**తిరుమలలో జోరువాన**

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమవారం ఉదయం నుండి తిరుమలలో జోరు వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురుస్తున్నా ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో జోరువాన కురుస్తోంది. ఉదయం నుండి మొదలైన వాన రాత్రి కూడా కురుస్తోంది. భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు, ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగ మంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.

**ప్రకాశం జిల్లా వణుకుతోంది..**

ఆదివారం రాత్రి నుంచే ప్రకాశం జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. మరో వైపు 24 గంటలు పాటు కంట్రోల్ రూమ్‌లను కలెక్టర్ కార్యాలయంలో తెరిచి అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారులకు, సిబ్బందికి సెలవును రద్దు చేశారు. అత్యంత వేగంగా తుఫాన్ వస్తుందని భావిస్తున్నారు. గంటకు 120 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తుఫాన్ తీరం దాటే సమయంలో విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేయాలని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళికలను జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు.

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు:
# లొంగిపోయిన ప్రధాన నిందితుడు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య మంగళగిరి కోర్టులో లొంగిపోయాడు. ఆయన వైఎస్సార్సీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నాడు. గతంలో టిడిపి కార్యాలయంలపై దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. చైతన్య వైఎస్సార్సీ ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డికి ప్రధాన అనుచరుడు. వైఎస్సార్సీ అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19న ఆ పార్టీకి చెందిన మూకలు టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. వైకాపా నేతలు దేవినేని అవినాష్, లేళ్ళ అప్పిరెడ్డి , ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారు. మరోవైపు ఈ కేసును వేగంగా విచారించేందుకు ఇటీవల సీఐడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని సాంకేతికకారణాలతో అప్పగిం చడంలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో మంగళగిరి పోలీసులు విచారణను కొనసాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా.12.19
పూర్వాభాద్ర రా.10.08
వర్జ్యం : ఉ.6.26-7.51
దు.ఉ.8.29-9.16, 2) రా.10.38-11.25
శుభసమయం : ఉ.10.30-11.15
సా.4.50-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కొత్త విద్యల పట్ల ఆసక్తి చూపుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానంగా వ్యవహరించడం మంచిది, తొందరపాటు తగదు.

**మిథునం:** అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం:** ముఖ్యమైన వ్యవహారాలు ఆలోచించి చేపట్టడం అన్ని విధాల మంచిది. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**సింహం:** ఎంత శ్రమించినా ఫలితం అంతంత మాత్రంగా వుంటుంది. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కోవలసి వుంటుంది. అంతర్గత శత్రువులు అధికమై సమస్యలు సృష్టించవచ్చు.

**తుల :** సన్నిహితులు నుండి సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. రెండు, మూడు విధాలుగా డబ్బు అందుతుంది.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. ధనలాభాలు.

**మీనం :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 382845
2nd Prize Rs.7000/- 24452
3rd Prize Rs.3500/-
20271 29938 32301 37354 47054
53806 57698 71302 72390 78288
4th Prize Rs.200/-
0040 0275 2226 3095 3717
4068 4275 4297 4750 8263
5th Prize Rs.100/-
0146 0459 1577 1670 4811
5117 7546 7553 9199 9547
6th Prize Rs.50/-
0152 1469 3662 6170 7112 8761
0266 1523 3745 6394 7168 8837
0284 1704 3760 6397 7169 8985
0438 1850 3835 6424 7204 9007
0476 1854 3909 6485 7332 9026
0490 2015 4338 6614 7550 9174
0587 2325 4480 6698 7714 9341
0595 2393 4549 6759 7734 9492
0874 2548 4564 6828 7925 9591
0883 2677 5042 6875 8079 9836
0942 2761 5053 6903 8340 9841
1003 2968 5127 6964 8350 9915
1007 3005 5322 6990 8365 9931
1099 3068 5388 7019 8476 9943
1141 3122 5408 7041 8546 9982
1161 3308 5805 7097 8612
1286 3552 5947 7103 8623

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 304546
2nd Prize Rs.7000/- 29049
3rd Prize Rs.3500/-
06719 08606 12877 33462 38579
42255 51503 83733 87236 89597
4th Prize Rs.200/-
1581 4354 4395 5097 5940
6096 8787 9119 9237 9635
5th Prize Rs.100/-
0721 1087 2072 5021 5042
6474 7596 7962 8161 8801
6th Prize Rs.50/-
0117 1698 3103 4608 6602 8088
0125 1727 3127 4737 6739 8178
0154 1782 3146 4749 6837 8321
0340 1855 3148 4904 6971 8422
0574 1884 3224 5111 6997 8682
0581 2044 3275 5410 7088 8754
0702 2318 3402 5909 7253 8840
1042 2385 3464 5960 7383 8925
1148 2443 3524 5967 7438 8980
1195 2466 3739 6079 7471 8988
1225 2703 3785 6166 7545 9024
1262 2736 3996 6317 7599 9027
1365 2766 4218 6351 7915 9444
1539 2801 4281 6515 7964 9613
1543 2980 4367 6550 7977 9763
1571 3010 4495 6553 8057
1640 3094 4506 6557 8084

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 494930
2nd Prize Rs.7000/- 06886
3rd Prize Rs.3500/-
16112 16374 21981 83539 85906
86976 88707 94435 94448 96996
4th Prize Rs.200/-
0354 1541 2445 5860 6678
7642 7864 8669 9016 9718
5th Prize Rs.100/-
1414 1430 4661 5078 6228
6714 6955 7740 8285 8509
6th Prize Rs.50/-
0051 2056 3530 5516 6738 8515
0297 2102 3601 5517 6929 8685
0434 2319 3994 5547 7272 8941
0483 2643 4067 5605 7360 9044
0527 2697 4084 5656 7444 9060
0625 2773 4096 5658 7495 9084
0731 2949 4287 5831 7804 9256
0922 2979 4766 6003 7824 9339
0960 3034 4794 6061 7843 9399
1009 3037 4866 6199 7931 9450
1154 3044 4869 6236 7939 9507
1163 3123 4986 6394 8009 9577
1244 3139 5039 6422 8051 9706
1419 3151 5353 6435 8075 9792
1617 3169 5428 6548 8348 9997
1769 3450 5460 6615 8370
2027 3456 5506 6622 8421

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 224537
2nd Prize Rs.7000/- 90099
3rd Prize Rs.3500/-
01044 35197 41858 56102 61024
68658 72603 77019 95192 95229
4th Prize Rs.200/-
0713 1131 1263 2188 2936
3457 3673 4314 5292 8815
5th Prize Rs.100/-
0073 0761 0764 1322 2155
2240 2446 3295 8185 9585
6th Prize Rs.50/-
0135 1811 3197 4585 6511 8068
0177 1925 3211 4687 6520 8137
0237 2022 3228 4945 6584 8170
0271 2114 3577 4992 6644 8263
0375 2276 3600 5019 6671 8282
0538 2291 3658 5178 6712 8682
0542 2333 3901 5260 6874 8710
0574 2401 3914 5343 6916 8716
0607 2402 4026 5353 7279 8826
0766 2429 4078 5520 7351 9027
1014 2451 4119 5578 7392 9449
1068 2767 4379 5696 7543 9662
1173 2794 4425 5849 7639 9805
1250 2820 4452 5907 7704 9905
1459 2859 4548 6042 7775 9924
1470 2898 4549 6424 7782
1621 3092 4563 6471 7947

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 751970
2nd Prize Rs.7000/- 93710
3rd Prize Rs.3500/-
10586 15357 17536 34092 56562
58118 64353 68760 84704 85081
4th Prize Rs.200/-
0619 1461 1737 3537 6499
6814 7287 8083 8241 8738
5th Prize Rs.100/-
0329 1108 1319 1383 4112
4608 7153 7192 7728 8461
6th Prize Rs.50/-
0278 2279 3853 4989 7009 8655
0593 2336 4033 5016 7127 9046
0938 2520 4102 5040 7173 9089
1010 2917 4189 5097 7309 9112
1069 2951 4192 5210 7320 9117
1148 2971 4290 5216 7373 9128
1266 2976 4313 5247 7417 9142
1364 3042 4369 5305 7686 9256
1481 3051 4384 5586 7802 9351
1625 3188 4400 5624 7878 9505
1891 3199 4403 5822 7979 9539
1956 3415 4445 5934 7982 9596
2037 3425 4486 5948 8025 9691
2077 3461 4523 6049 8218 9933
2098 3498 4854 6071 8433 9937
2150 3704 4979 6227 8481
2193 3841 4987 6243 8646

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 337418
2nd Prize Rs.7000/- 50618
3rd Prize Rs.3500/-
22097 25414 33727 45938 62251
65660 67358 70570 93520 96154
4th Prize Rs.200/-
0373 0449 1073 2563 4213
4289 4625 5604 6688 7892
5th Prize Rs.100/-
1096 1566 1999 2812 3197
3669 5271 7299 7440 7557
6th Prize Rs.50/-
0037 1270 2995 4822 6586 8544
0109 1295 3000 4861 6745 8549
0160 1312 3185 5029 6764 8648
0203 1351 3355 5219 6828 8767
0242 1358 3689 5262 6873 8965
0256 1499 3767 5403 6978 9037
0439 1509 3793 5427 7007 9361
0660 1518 3858 5449 7371 9487
0672 1551 3878 5508 7567 9604
0692 1725 4023 5593 7700 9694
0754 1830 4109 5641 7815 9734
0756 2030 4196 5793 7861 9778
0808 2343 4414 5922 7862 9796
0859 2438 4454 6046 8039 9826
1136 2451 4521 6387 8259 9871
1154 2656 4683 6392 8288
1169 2865 4706 6407 8436

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 579785
2nd Prize Rs.7000/- 82208
3rd Prize Rs.3500/-
08930 26821 27386 30368 44978
47277 52219 70127 74790 82913
4th Prize Rs.200/-
1416 4041 4295 4297 4959
6178 7552 7681 7932 9942
5th Prize Rs.100/-
0071 0555 1526 3482 4120
4375 6803 7166 7564 9847
6th Prize Rs.50/-
0054 1801 3206 4384 6238 7947
0174 1815 3277 4899 6239 8084
0233 1875 3332 4932 6604 8234
0259 2035 3441 5049 6613 8253
0433 2048 3492 5110 6641 8344
0447 2097 3696 5253 6900 8358
0575 2381 3743 5302 6962 8503
0655 2393 3752 5418 6964 8588
0659 2510 3817 5421 7103 8870
0898 2614 3818 5463 7265 8913
0949 2708 3853 5690 7276 9097
1222 2759 3875 5795 7333 9196
1248 2889 4067 5796 7538 9272
1439 2927 4148 6029 7733 9377
1450 3077 4151 6086 7850 9724
1507 3091 4192 6112 7852
1745 3177 4246 6162 7945

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 461824
2nd Prize Rs.7000/- 86377
3rd Prize Rs.3500/-
17451 18613 39088 46900 54772
77480 80473 81834 92852 98513
4th Prize Rs.200/-
0051 0668 1307 1548 3170
3265 4017 6283 6983 7762
5th Prize Rs.100/-
0221 0904 1108 1123 1458
1647 2392 5121 6230 6421
6th Prize Rs.50/-
0322 2808 3855 5255 6299 8261
0436 2971 3893 5364 6321 8505
0595 3029 4013 5403 6526 8621
0701 3054 4025 5468 6563 8659
0705 3124 4104 5518 6735 8663
0743 3152 4206 5522 6791 8866
0981 3186 4562 5722 7150 9024
1090 3231 4628 5781 7351 9059
1100 3269 4691 5823 7398 9104
1165 3336 4712 5827 7407 9108
1235 3496 4781 5844 7607 9238
1291 3526 4878 5866 7757 9322
1398 3608 4895 5924 7819 9441
1595 3638 5106 5951 8007 9671
1874 3659 5194 5977 8123 9748
2503 3726 5236 6128 8127
2682 3750 5252 6172 8140

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 976250
2nd Prize Rs.7000/- 81248
3rd Prize Rs.3500/-
13562 20797 47460 53876 66339
79158 80489 82919 95245 97056
4th Prize Rs.200/-
1584 2841 4161 4262 4493
4911 5356 7765 9076 9195
5th Prize Rs.100/-
0192 2019 2358 2706 2975
5138 5295 6917 8581 9639
6th Prize Rs.50/-
0013 1758 3144 5047 6698 7936
0393 1832 3240 5175 6701 8245
0486 1872 3266 5201 6749 8255
0675 2014 3333 5279 6770 8608
0786 2040 3445 5300 6943 8631
0805 2043 3596 5327 7080 8808
0872 2069 3665 5410 7083 8824
0884 2083 3684 5441 7172 8932
0897 2203 3761 5731 7173 8946
0962 2322 4044 5786 7179 9148
1112 2357 4149 5791 7212 9714
1276 2370 4172 5867 7363 9813
1420 2425 4289 5894 7387 9819
1456 2480 4763 5985 7431 9861
1471 2568 4921 6209 7528 9927
1544 2710 4985 6234 7616
1668 3139 5024 6391 7659

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 653109
2nd Prize Rs.7000/- 15927
3rd Prize Rs.3500/-
05686 07169 13415 18857 28557
30236 50827 51154 53115 97124
4th Prize Rs.200/-
1661 1802 2351 4364 5833
7984 8404 8459 9642 9936
5th Prize Rs.100/-
0145 0189 1076 1203 3399
3775 4040 4904 8394 9011
6th Prize Rs.50/-
0030 2119 4478 5647 7318 8937
0283 2215 4568 5705 7345 8999
0297 2256 4750 5781 7427 9071
0302 2269 4831 5963 7437 9158
0346 2459 4895 6331 7608 9165
0742 2632 4909 6356 7866 9221
0856 2849 4964 6412 8159 9261
0923 3093 4986 6417 8258 9275
1122 3199 5030 6472 8363 9327
1210 3437 5117 6475 8477 9365
1249 3724 5141 6842 8490 9518
1418 3889 5149 6857 8568 9622
1683 3934 5306 6886 8710 9695
1866 3954 5362 6887 8781 9788
1999 4122 5412 6962 8790 9813
2006 4283 5511 7030 8904
2101 4423 5628 7031 8920

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 657139
2nd Prize Rs.7000/- 35486
3rd Prize Rs.3500/-
13200 13856 35166 35877 46423
57857 68680 79602 81748 92604
4th Prize Rs.200/-
1047 1895 2183 2217 4645
5749 7030 8791 8950 9070
5th Prize Rs.100/-
0747 0952 3415 4142 4742
4981 5992 6160 7165 7890
6th Prize Rs.50/-
0133 1164 2882 4783 6980 8660
0169 1302 2909 4989 7046 8746
0285 1335 2980 5101 7106 8806
0321 1509 2990 5514 7154 8822
0322 1637 3000 5582 7325 8904
0324 1693 3146 5771 7349 8966
0412 2051 3274 5791 7384 8983
0572 2098 3661 5802 7442 9073
0590 2145 3717 6007 7511 9178
0683 2190 3801 6064 7590 9358
0711 2251 3874 6134 7961 9396
0775 2448 4083 6169 8005 9421
0927 2671 4185 6226 8340 9616
0980 2693 4265 6388 8384 9816
1060 2710 4560 6535 8421 9959
1136 2725 4607 6590 8557
1156 2764 4649 6758 8657

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389206
2nd Prize Rs.7000/- 67295
3rd Prize Rs.3500/-
12961 23508 34501 45681 56230
78273 78451 89379 91173 91394
4th Prize Rs.200/-
2212 2638 4030 5064 5203
5471 5870 8514 8658 8665
5th Prize Rs.100/-
2561 2655 3423 5791 5816
6171 7584 8096 8538 9076
6th Prize Rs.50/-
0034 1243 4134 5211 7194 8747
0502 1254 4135 5279 7261 8841
0503 1459 4141 5590 7410 8858
0508 1527 4314 5636 7503 9036
0592 1554 4369 5660 7619 9064
0645 1582 4392 5673 7657 9100
0763 1635 4611 5703 7707 9156
0797 1891 4612 5730 7750 9195
0845 2132 4640 5811 7883 9197
0913 2170 4681 6138 8136 9200
0916 2451 4698 6223 8154 9243
0984 2520 4808 6367 8155 9597
1039 2704 4839 6943 8224 9823
1086 2842 4971 6948 8244 9901
1166 3222 5006 6979 8463 9973
1189 3246 5052 7001 8649
1211 3476 5070 7170 8709

# నెల్లూరులో భారీ వర్షాలు, ముందస్తు చర్యలు: కలెక్టర్



జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు అర్బన్, అక్టోబరు14, ప్రభాతవార్త:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం, చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు, పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. 161 బోట్లు సముద్రంలో వేటకు వెళ్లగా అన్ని బోట్లను కూడా తిరిగి రప్పించి, 650 మంది మత్స్యకారులను సురక్షితంగా వెనక్కు రప్పించినట్లు కలెక్టర్ చెప్పారు. అల్పపీడనం తుపానుగా మారితే ప్రజలను సురక్షితంగా తరలించేందుకు 146 పునరావాస కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో అవసరాన్ని బట్టి 9 మండలాల్లో 42 గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు అన్ని ముందస్తు చర్యలు చెపట్టామన్నారు. సోమశిల, కండలేరు జలశయాలకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సోమశిలకు వరద ప్రవాహం పెరిగితే ముంపునకు గురయ్యే 127 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులకు ఆదేశిలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని కలెక్టర్ చెప్పారు. పెన్నా నది పరివాహాక ప్రాంతంలో పెన్నా రక్షణ గోడలను పరిశీలించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చామని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎదుర్కొనేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. పూరిళ్లలో వున్న ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సమీపంలోని సురక్షితమైన భవనాల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా వుండాలని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వెంకటగిరిలో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలెవ్వరు భయపడాల్సిన అవసరం లేదని మరో మూడు రోజులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రైలు మార్గాల పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయండి: రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో ఇటీవల చోటు చేసుకున్న అవాంఛనీయ సంఘటనల దృష్ట్యా ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి బృందాల సమన్వయంతో రైలు మార్గాల పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆదేశించారు. సోమవారం రైల్ నిలయంలో భద్రతపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై వివరణాత్మకంగా జరిగిన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అదనపు జీఎం నీరజ్ అగర్వాల్ తోపాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్ల డిఆర్‌ఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. సేఫ్టీ డ్రైవ్‌లు క్షేత్రస్థాయిలో తరచుగా తనిఖీలు నిర్వహించాలని, లోకోపైలెట్లు, సహాయ లోకో పైలెట్లు, గార్డులు, ముఖ్యంగా ట్రాక్‌మెన్‌లతో సహా భద్రతా సంబంధిత సిబ్బందికి సలహాలు ఇవ్వాలని, ట్రాక్‌ల వెంట పెట్రోలింగ్ చేసేప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రైళ్లను సురక్షితంగా నడిపేందుకు సురక్షితమైన పని పద్ధతులను అనుసరించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జోన్‌లో రైళ్లలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతను ఆయన సమీక్షించారు. ఎలాంటి అత్యవసరమైనా సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారానికి రిడ్రెసల్ సిస్టమ్ రైల్ మదద్ ని కూడా సమీక్షించారు. వీలైనంత త్వరగా ప్రయాణికుల ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రన్నింగ్ స్టాఫ్ పనివేళలపై సమీక్షిస్తూ సిబ్బందిపై అధిక పని వేళలను తగ్గిస్తు సురక్షితమైనపని పరిస్థితులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుని వారి పనివేళలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. లెవెల్ క్రాసింగ్ గేట్లను మూసివేసిన పరిస్థితుల్లో వాటిని అతిక్రమించకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ లెవల్ క్రాసింగ్ గేంట్ల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జోన్ పరిధిలో లెవెల్ క్రాసింగ్ గేట్ల తొలగింపుపై పరిస్థితిని సమీక్షిస్తూ, వాటి తొలగింపుకై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా డివిజన్ల డిఆర్‌ఎంలను ఆదేశించారు. అరుణ్‌కుమార్ జైన్ పని ప్రదేశాలల భద్రతా విధి విధానాలను తప్పక పాటించాలని జోన్‌లోని అన్ని డివిజన్లకు నొక్కి చెప్పారు. వివిధ పని ప్రదేశాలలో పని చేసేటప్పుడు వ్యక్తిగత భద్రతకు సంబంధించి ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార ఇమకులకు కూడా క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఉద్యోగులు/కాంట్రాక్ట్ కార్మికులు పనులు చేస్తున్నప్పుడు భద్రతకు సంబంధించి చేతి తొడుగులు, హెల్మెట్లు, బెల్టులు మొదలగు భద్రతా పరికరాలను తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

## మచిలీపట్నంలో ఇతర రాష్ట్రాల వారికి దక్కిన రెండు మద్యం దుకాణాలు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ కొనసాగుతోంది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రెండు వైన్‌షాపులను ఇతర రాష్ట్రాలకు చెందిన వారు దక్కించుకున్నారు. పట్టణంలోని 1వ నంబర్ దుకాణం కర్ణాటకకు చెందిన మహేశ్ ఎ బాతే 2వ నంబర్ షాపు యూపీ వాసి లోకేశ్ చంద్‌కు దక్కాయి. లాటరీలో వారి పేర్లు రావడంతో ఆనందం వ్యక్తంచేశారు. మిగిలిన దుకాణాలకు జిల్లాఅధికారులు లాటరీ ప్రక్రియ నిర్వహిస్తున్నారు.సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మద్యందుకాణాల లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. కలెక్టర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే నేరుగా జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. లాటరీ సమయంలో దరఖాస్తుదారు హాజరు తప్పనిసరి కాదన్నారు. దరఖాస్తుదారు లేనప్పటికీ వారికి లాటరీ తగిలితే అధికారులు సమాచారం అందజేస్తారని తెలిపారు.

# ఆరు నెలల బిడ్డకు కిడ్నీలో రాళ్లు

## లక్ష మందిలో పది మందికి ఇలాంటి సమస్య

## ఆంధ్రప్రదేశ్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి

## పెద్దపరిమాణంలో రాళ్లతో ఆగిపోయిన మూత్రం

### ఎండోస్కోపిక్ విధానంలో తొలగించిన కర్నూలు కిమ్స్ వైద్యులు



వివరాలు వెల్లడిస్తున్న డా.మనోజ్‌కుమార్

**కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** చిన్న పిల్లలకు అవయవాలు చాల చిన్నగా ఉంటాయి. అందులో ఆరు నెలల పిల్లలంటే అత్యంత సున్నితమైన అవయవాలు కలిగి ఉంటారు. కానీ ఆ సమయంలో కిడ్నిలో రాళ్ల ఏర్పడడం అంటే చాల ఇబ్బందికరమైన పరిస్థితి. అలాంటి రెండు కిడ్నిల్లో ను రెండేసి రాళ్ల అవి పెద్ద పరిమాణంలో ఏర్పడడం ఆ బాబుకు మూత్ర విసర్జన అగిపోయి పొట్ట ఉబ్బిపోయింది. ఇంత చిన్నవయసులో రెండు కిడ్నిల్లో రెండేసి రాళ్ల ఏర్పడడం ఏపీలో ఇదే తొలిసారి. లక్షమందిలో కేవలం పది మందికే ఇలాంటి సమస్య తలెత్తుతుంది. ఆ బాబుకు ఎండోస్కోపిక్ విధానంలో మొత్తం రాళ్ళను తొలగించి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు ఊరట కల్పించారు. వివరాలను ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు ఆండ్రాలజిస్టు, లాప్రోస్కోపిక్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.మనోజ్ కుమార్ తెలిపారు. ఆరునెలల బాబుకు మూత్రవిసర్జన కాకపోవడంతో బాబు తల్లి, మేనమామ కలిసి ఆసుపత్రికి తీసుకు వచ్చారు. బాబు తండ్రి సైన్యంలో పనిచేస్తుండడంతో వారిద్దరు వచ్చారు. బాబును పరీక్షించగా రెండు కిడ్నిల్లో రాళ్ల ఏర్పడి అప్పటికే దాదాపు కిడ్ని ఫెయిల్యూర్ పరిస్థితి ఏర్పడింది. దాంతో ముందుగా స్టెంట్‌లు అమర్చాం. దాని వల్ల కిడ్నిలు మళ్లీ మాములు స్థితికి చేరుకున్నాయి. ఎడమవైపు కిడ్నిలో 11 మిల్లిమీటర్ల 9 మిల్లిమీటర్ల, 7 మిల్లిమీటర్ల చొప్పున రాళ్ల ఉన్నాయి. నిజానికి ఇవి పెద్దవయసువారిలో ఏర్పడినా పెద్ద రాళ్ళనే చెప్పాలి. ముందుగా ఒకవైపు కిడ్నికి ఒకసారి, రెండోవైపు కిడ్నికి రెండోసారి ఎండోస్కోపిక్ పద్దతిలో కుట్లు లేకుండా లేజర్ ద్వారా ముఖ్యమైన అవయవాలకు గాయాలు కాకుండా అత్యంత జాగ్రత్తగా రాళ్ల తొలగించాం. ఇప్పుడు స్టంట్‌లు కూడ తొలగించాం. పెద్దవయసు వారికంటే చిన్నపిల్లల కిడ్నిల్లో రాళ్ల మళ్లీ మళ్లీ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఈపరీక్షలను బట్టి చూసి అవసరమైతే కొన్ని మందులు వాడాలి. ఇంత చిన్నవయసు పిల్లలకు రాళ్ల ఏర్పడడం చాల అరుదు. అందులో ఏడు నెలల వసులో రెండు కిడ్నిలకు శస్త్రచికిత్సలు చేసి రాళ్ల తొలగించడం కూడ అత్యంత అరుదు. కర్నూలు కిమ్స్ అసుపత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు అనుభవజ్ఞులైన నిపుణుల కారణంగానే ఇలాంటివి కూడ చేయగలుగుతున్నామని డా. మనోజ్‌కుమార్ వివరించారు.



# తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద

**హాలహర్వి, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం 84,141 క్యూసెక్కుల నీరు వచ్చిందని డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయం 101.65 టీఎంసీల నీరు నిల్వ ఉందని వెల్లడించారు. జలాశయం నుంచి వివిధ కాలువలకు 88,148 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా అలహాబాద్–బెంగుళూరు–అలహాబాద్, ముంబై– కరీంనగర్–ముంబై మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలహాబాద్‌లో బెంగుళూరు వెళ్లే నెంబర్ 04131 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి నవంబర్ 17 వరకు ప్రతి ఆదివారం అలహాబాద్ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి అలహాబాద్ వెళ్లే నెంబర్ 04132 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈ నెల 16 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి బుధవారం బయల్దేరుతుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో మాణిక్‌పూర్, సత్నా, కత్ని, జాబల్‌పూర్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, వరంగల్లు, ఖమ్మం, విజయవాడ, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూర్, కాట్పాడి, జోలార్ పేట్, క్రిష్ణరాజపురం స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే ఎల్‌టిటి ముంబై నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 01067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 నుంచి నవంబర్ 5వరకు ప్రతి మంగళవారాల్లో ఎల్‌టిటి ముంబై నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కరీం నగర్ నుంచి ఎల్‌టిటి ముంబై వెళ్లే నెంబర్ 01068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30 నుంచి నవంబర్ 6 వరకు ప్రతి బుధవారాల్లో కరీంనగర్ నుంచి బయల్దేరుతుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు థానే, కళ్యాణ్, ఇగత్‌పూరి, నాసిక్, మన్మాడ్, నాగర్ సోల్, ఔరంగాబాద్, జాల్నా, పార్టూర్, సెలూ, పర్భనీ, పూర్ణా, నాందేడ్, ముద్ఖేడ్, ధర్మాబాద్, బాసరా, నిజామాబాద్, ఆర్మూర్, మెట్పల్లి, కొరాటాల స్టేషన్లలో నిలుస్తాయి.

టిడిపి కార్యాలయంపై దాడి కేసు

# విచారణకు హాజరైన వైఎస్సార్సీ నేతలు

**విజయవాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైకాంగ్రెస్ పార్టీనేతలు లేళ్ల అప్పిరెడ్డి తలశిల రఘురాం, దేవినేని అవినాష్ పోలీసుల విచారణకు హాజరయ్యారు. మంగళగిరి గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఈ ముగ్గురు వైకాంగ్రెస్‌పార్టీ నేతలను విచారిస్తున్నారు. దాడి రోజు ఉదయం వీరంతా ఎక్కడెక్కడ కలిశారు. ఏయే ప్రాంతాల్లో సమావేశమయ్యారు? తదితర వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఈ కేసును వేగంగా విచారించేందుకు ఇటీవల సీఐడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కొన్ని సాంకేతిక కారణాలతో అప్పగించడంలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో మంగళగిరి పోలీసులు విచారణను కొనసాగిస్తున్నారు. వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19న ఆపార్టీకి చెందిన మూకలు టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. వైకాపా నేతలు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామ కృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారు.

# యుఎ సర్టిఫికెట్ల జారీ లోప భూయిష్టం

## హైకోర్టులో కేసు వేస్తాం

### మా ఎపి అధ్యక్షుడు దిలీప్‌రాజా




సోమవారం మీడియాతో మాట్లాడుతున్న దిలీప్ రాజా

**తెనాలి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** కేంద్ర సెన్సార్ బోర్డు ద్వారా ఏ సర్టిఫికెట్ స్థాయి చిత్రాలకు సైతం యుఎ సర్టిఫికేట్స్ జారీ అవుతున్నాయని ఇది పూర్తిగా లోపభూయిష్ట చర్య అని ఈ విధానంపై హైకోర్టులో కేసు వేస్తామని మా ఎపి అధ్యక్షులు దిలీప్‌రాజా పేర్కొన్నారు. సోమవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ప్రస్తుతం విడుదలయ్యే కొన్ని చిత్రాలకు యుఎ సర్టిఫికేట్ల జారీ తీరును ఆక్షేపించారు. వాస్తవ పరిస్థితులను వివరించారు. ఏ సర్టిఫికేట్‌తో విడుదల అవుతున్న పెద్దలకు మాత్రమే మార్కు సినిమాలకు యుఎ సర్టిఫికేట్ పేరుతో తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లలు చూడవొచ్చని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ యుఎ సర్టిఫికెట్లను జారీ చేయ్యడం నేరపూరిత చర్యగా పేర్కొన్నారు. దీని ప్రభావం 18 సంవత్సరాల లోపు పిల్లల జీవితాలపై తీవ్రంగా ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై గతంలో కాగ్ భారత సెన్సార్ బోర్డును తప్పు పట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే అరచేతిలో సెల్‌ఫోన్ ద్వారా ఫోర్న్ సైట్లును పిల్లలు చుస్తూ తల్లిదండ్రులకు ప్రశ్నార్ధకంగా మారిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

యు సర్టిఫికేట్ సినిమాలను ఎవరైన చూడవొచ్చని, ఏ సర్టిఫికేట్ సినిమా పెద్దలకు మాత్రమేనని, ఎస్ సర్టిఫికేట్ సినిమాలకు కేవలం డాక్టర్లు, సైంటిస్టులకు మాత్రమే పరిమితి చేస్తూ సెన్సార్ నిబంధనలు ఉండగా యు ఎ పేరుతో పిల్లలను అనుమతించాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యుఏ పేరుతో పిల్లలను అనుమతించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యుఏ సర్టిఫికెట్ వల్ల 30శాతం వినోదపన్ను మినహాయింపు కోసం కొందరు ఇలాంటి సర్టిఫికెట్లు లంచాలు ఇచ్చి తెచ్చుకుంటున్నారని కాగ్ తెలియజేసిందన్నారు.

గతంలో అప్పటి సెన్సార్ బోర్డు సీఈవో రాకేష్‌కుమార్ లంచం తీసుకుంటూ అరెస్టు అయ్యారని దిలీప్‌రాజా వివరించారు. పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల చట్టం మేరకు సెన్సారు బోర్డుపై కేసును హైకోర్టులో వేస్తామని చెప్పారు. పిల్లలపై లైంగిక అత్యాచార నిరోధక చట్టం ప్రకారంగా ఎందుకు సెన్సార్ బోర్డుపై చట్టరీత్యా చర్యలు తీసుకోరాదని ఆయన ప్రశ్నించారు. మీడియా సమావేశంలో నటుడు మిలటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 22,23 తేదీల్లో అమరావతి డ్రోన్ సదస్సు-2024

**విజయవాడ, అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజధాని ప్రాంతంలో అక్టోబరు22,23 తేదీల్లో జరగనున్న అమరావతి డ్రోన్ సదస్సు-2024 నిర్వహణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.డ్రోన్ ఫెడరేషన్ఆఫ్ ఇండియాను ఈ జాతీయసెమినార్ నిర్వహణ భాగస్వామిగా నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది.ఈసదస్సు నిర్వహణకు రూ.5.54 కోట్లు వ్యయమవుతుందని వివరించింది. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రెండురోజులపాటు ఈ జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. వ్యవసాయం, వైద్యారోగ్యం,అర్బన్ ప్లానింగ్, శాంతి భద్రతలు, వస్తు ఉత్పత్తి రంగాల్లో డ్రోన్లు వినియోగంపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి పెట్టనుంది. వాణిజ్య పరంగా డ్రోన్లు వినియోగాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. డ్రోన్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన రోడ్ మ్యాప్‌కు ఈ సమ్మిట్‌లో రూపకల్పన చేయనున్నారు.ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు సహా కేంద్ర పౌరవిమానయానశాఖ కార్యదర్శి పుల్నమ్ హాజరు కానున్నారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల్లో భారీగా పెరిగిన వడ్డీకాసులవాని హుండీ ఆదాయం

### తొమ్మిదిరోజుల రాబడి రూ.28.72కోట్లు

### మూలవిరాట్టును దర్శించుకున్న 6.74లక్షలమంది భక్తులు




**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలపై అత్యంత భక్తిభావంతో జరిగిన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో దాదాపు 29కోట్లు రూపాయలు కానుకల రూపంలో హుండీ ఆదాయం చేకూరింది. తొమ్మిది రోజులు పాటు జరిగిన స్వామివారి వాహనసేవల్లో పాల్గొని, అనంతరం ఆనందనిలయంలోని శ్రీనివాసుడి మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు కానుకలుగా హుండీలో సమర్పించారు తొమ్మిదిరోజులు వరుసగా 3.56కోట్లు రూపాయలు, 2.60కోట్లు, 2.54కోట్లు, 3.63 కోట్లు, 3.31కోట్లు, 4.10కోట్లు, 3.88కోట్లు, 2.72కోట్లు ,2.56కోట్లు రూపాయలు ఇలా వరుసగా దేవదేవునికి ఆదాయం లభించింది. ఇక భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా తిరుమలకు చేరుకుని రోజుకు రెండు వాహనసేవలు ఉదయం, రాత్రి వేళల్లో స్వామివారిని దర్శించుకున్న వారి సంఖ్య 6.74లక్షలమందికిపైగా ఉన్నారు. దేవదేవుని దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్యకంటే స్వామివారి వాహనసేవల వీక్షణకు 16లక్షల మంది భక్తులు రావడం విశేషం. ఈనెల 8వతేదీ జరిగిన ఒక్కగరుడసేవరోజునే దాదాపు 3.50లక్షలమంది భక్తులు తిరుమలకు చేరుకుని స్వామివారి వాహనసేవతో ముక్తులయ్యారు. ఈ భక్తులందరూ 30లక్షలు లడ్డూలు కొనుగోలు చేశారు. తిరుమలకు తొమ్మిదిరోజులు వచ్చిన ప్రముఖులేగాక సామాన్యభక్తులు కూడా సంతోషంగా తిరిగి వెళ్ళేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి సమన్వయంతో వ్యవహరించారు.

# భారీ వర్షాలతో రేపు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

## నేడు సిఫార్సులేఖలు తేవద్దు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంతో అల్పపీడనం ప్రభావంతో వాతావరణ శాఖ హెచ్చరికలతో తిరుమలకు భారీ వర్షం సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో 16వ తేదీ బుధవారం తిరుమలకు ప్రముఖులు రావద్దని, ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేస్తున్నట్లు టిటిడి తెలిపింది. అంతేగాక విఐపి బ్రేక్ దర్శనాలకు మంగళవారం ఎవరూ ఎలాంటి సిఫార్సులేఖలు తీసుకురావద్దని ఆ లేఖలు స్వీకరించడంలేదని తెలిపారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రముఖులు, విఐపి భక్తులు టిటిడితోసహకరించాలని విజ్ఞప్తి చేసింది.



# కొండచరియలపై అప్రమతంగా ఉండాలి

## విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా సిద్ధంకావాలి

## టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,అక్టోబరు14ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై కొలువైన ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నెలవైన శేషాచలంకొండల్లోని తిరుమల ఘాట్‌రోడ్లపై కొండచరియలు విరిగిపడకుండా అన్ని విభాగాలు మరింత అప్రమత్తంగా ఉండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదని ఆదేశించారు. కీలకమైన అగ్నిమాపకశాఖ, ఆరోగ్యశాఖ, విజిలెన్స్ విభాగం, పోలీసు,అటవీశాఖ కీలకమైన విభాగాలు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుచేయాలని నిర్ధేశించారు.కొండ చరియలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారితే బలమైన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో తిరుమలలో, ఘాట్‌రోడ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం నుండి అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులం దరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. రాగల 48గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలన్నారు. 2021లో భారీగా కొండచరియలు విరిగి పడిన ఘటనతో టిటిడి 700పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందని, మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఇఒ స్థాయి లో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అదనపు ఇఒ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. ఘాట్‌రోడ్లపై కొండచరియలు విరిగిపడకుండా చూడాలన్నారు. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చౌదరి సూచించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే నేపథ్యంలో వైద్యశాఖ అంబులెన్స్‌లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం తిరుమలలోని అన్ని జలాశయాల గేట్లను తనిఖీ చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ,ఘాట్‌రోడ్లలో జెసిబిలు, ట్రక్కులు, ట్రాక్టర్లు తగినంతమంది సిబ్బందిని సిద్దంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని అదనపు ఇఒ తెలిపారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్నిమాపక సిబ్బంది 24గంటలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని ఏర్పాట్లుచేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

## శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి వెంకటరమణ



**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పాల వెంకటరమణ తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# టిటిడికి వెయ్యిరగ్గులు వితరణ

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో మారిన వాతావరణ పరిస్థితులు, భక్తులకు గదుల్లో చలినుండి రక్షణకు అవసరమైన రగ్గులను రేమాండ్స్ అధినేత గౌతమ్‌సింఘానియా వితరణ చేశారు. టిటిడిలో రేమాండ్స్ సంస్థ కూడా తమవంతు దాతగా వుంది. ఈ నేపథ్యంలో గౌతమ్‌సింఘానియా సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన డిప్యూటీ ఇఒ భాస్కర్‌కు వెయ్యి రగ్గులను విరాళంగా అందజేశారు.

# 16, 17 తేదీల్లో దుర్గమ్మ ఆలయ హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 14, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి ఆలయానికి తరలి వస్తున్న భవానీల రద్దీ సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. ఈనెల 16, 17 తేదీల్లో హుండీలను లెక్కించనున్నామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

**దుర్గమ్మవారి సేవలో విఐపి:** దుర్గమ్మవారిని సోమవారం డిఆర్‌డిఒ మరియు కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు సతీష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ వారిచిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



సతీష్‌రెడ్డికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఒ రామారావు

వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# ‘కిడ్నీవైద్యం’ అందేనా?

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బుసంపాదనలో మంచి,చెడు ఆలోచించడం లేదు. మానవ అవయవాల వ్యాపారం తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చాపకింద నీరులా విస్తరిస్తున్నది. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసు దృష్టికి వచ్చింది. మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. తాజాగా వెలుగు చూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రదారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు గుర్తించారు. కొచ్చి విమానాశ్రయంలో పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ముఠా ఈ కిడ్నీవ్యాపారంలో పాలుపంచుకోగా అందులో ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. అటు కర్ణాటక ఇటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకవెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏ గ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈ మార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. బాధిత యువకుడు ఒకరు ఇటీవల మరణించడంతో అతని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీలాగుతున్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లో ఇలాంటి సంఘటనే చోటు చేసుకొన్నది. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు విశాఖపట్నం వెళుతున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లి శ్రీలంకలోని కొలంబోలో శవమై తేలాడు. కూపి లాగడంతో కిడ్నీ మార్పిడి అపరేషన్ విఫలమై ప్రాణాలు కోల్పోయినట్లు వెలుగుచూసింది. కిడ్నీవ్యాదులు ప్రభలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ నలభై నుండి యాభై లక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణకాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుకమిట్లాడుతున్నారు. దాదాపు పది లక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లో లేరు.. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి ‘జీవన్‌ధార్’ పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ మౌలిక వసతులు కానీ లేవనే విషయం మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో బయటపడింది. సమయానికి ప్రాణవాయువు అందించ లేక పోవడంతో ఎందరో కరోనా రోగులు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్టు కన్పించడంలేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో,అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

# సర్వేలు తప్పని తేల్చిన ఫలితాలు

**జమ్మూకాశ్మీర్ ఫలితాలు స్థూలంగా సమీక్షిస్తే 2014 ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉన్నాయి. కాశ్మీర్ లోయప్రాంతాలలో ఇండియా బ్లాక్ ఈసారి పి.డి.పిని ప్రక్కకు నెట్టేసింది. జమ్మూలో మాత్రం బిజెపితన హవాను నిలుపుకొని హిందువులు గణనీయంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ సీట్లు సాధించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే మతపరంగా ప్రాంతాల ఓట్లుపడ్డాయా అని అనుకోవచ్చు. కానీ జమ్మూలో ఇండియా బ్లాక్ ఓటు షేర్ బాగానే సాధించింది. బిజెపి కాశ్మీర్‌లో ఓట్ల విషయంలో ఘోరంగా దెబ్బతిన్నది. రాష్ట్రాలలో ముందు జరగబోయే ఎన్నికలలో ముఖ్యంగా మహారాష్ట్ర, ఢిల్లీలలో ఈ రెండు జాతీయ పార్టీలు ఏవిధంగా సత్తా చాటుతాయో వేచిచూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికల ఫలితాల జోస్యాలుచెప్పే వారి సంఖ్య ఈమధ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. ఆధునిక నామకరణంతో ‘సర్వే’ పేరిట ఈ జాతకాల రాయుళ్ల విజృంభిస్తున్నారు. ‘చిక్కావురా మిడతం భొట్లు’ మాదిరి ఈ సర్వే రాయుళ్ల ఊహాగానాలు అప్పుడప్పుడు నిజాలుగా మారుతుండటంతో మీడియాలో అనేక కారణాల వల్ల వీరి ప్రాముఖ్యత ఇటీవల కాలంలో పెరిగినమాట వాస్తవం.అంతమాత్రాన అందరి సర్వేలు అలాంటివే అని తప్పు పట్టడం, అందరినీ ఒకే గాట కట్టటం కూడా సమంజసంకాదు. శాస్త్రీయ దృక్పథంతో కొన్ని కొలబద్దలతో బలమైన ఆధారాలతో, జనం నాడిని పట్టేవారు ఇప్పటికీ ఉన్నారు. కానీ వారి లెక్కలు బహుళ ప్రచారాన్ని పొందటం కష్టం. రాజకీయ పార్టీలు ఎప్పుడైతే డబ్బులు ఇచ్చి సర్వేలు చేయించుకోవటంమొదలు పెట్టారో సర్వేల నాణ్యత తగ్గింది. ఓటర్ల నాడి పట్టడం అంత తేలిక కాదని ఎప్పుడూ బయటపడే వాస్తవాన్నే హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు మరొక్కసారి రుజువు చేశాయి. సర్వేల వారి అంచనాలకు భిన్నంగా ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ముఖ్యంగా హర్యానా విషయంలో దాదాపు అన్నిసర్వేలు తప్పు లెక్కలతో తలకిందులయ్యాయి. అందువల్లే సర్వేలముందస్తు ఫలితాలను హర్యానా వాస్తవ ఫలితాలు ఎగతాళి చేసినట్లయింది.హర్యానాలో బిజెపి మూడవసారి ముచ్చటగా అంచనాలను తారుమారు చేస్తూ మళ్లీ అధికారాన్ని చేపట్టింది. 40 నుంచి 48 సీట్లకు 36.5 శాతం నుంచి 39.9 శాతం వరకు ఈసారి పెంచుకోవటంతో జయభేరి గట్టిగానే మ్రోగించినట్లయింది. కాంగ్రెసు అధికారం చేజిక్కించుకోలేకపోయినా ఆరుసీట్లు ఎక్కువ సాధించి ఈసారి ఎన్నికలలో 37కు చేరుకుంది. 39.1 శాతం ఓట్లు పర్సెంటేజీ వారీగా పెంచుకున్నట్లు లెక్క. బిజెపి చాకచక్యంగా నాన్-జాట్ ఓ.బి.సి వారిని వారి నాయకులను దగ్గరకు తీసుకొని మచ్చిక చేసుకొని సీట్లను పెంచుకుంది. పట్టణ ప్రాంతాలలో కూడా ఓ.బి.సి నాన్ జాట్ ఓట్లు గణనీయంగానే పడటం చేతనే అంతటి విజయం సాధ్యమైంది. ఇది రాజకీయ పండితులు ఊహించలేదు.యాంటీ ఇన్‌కంబెన్సీ తోపాటు కాంగ్రెసుపార్టీ ఎగ్రెసివ్ కాంపేయనింగ్ ఈసారి బిజెపిని గట్టిగానే దెబ్బతీస్తుందని అందరూ నమ్మి నానా లెక్కలు కట్టారు. కానీ ఓటర్ల లెక్క ఓటర్లదే. పైకి మాత్రం గుంభనగా ఉండ టంతో కాంగ్రెసు పార్టీముఖ్యంగా నాయకుడు రాహుల్‌గాంధీ ప్రచారసరళితో, ప్రియాంక గాంధీ రాక ఇందిరా గాంధీ రాకలా అనుపించటంతో ప్రజలు సభలకు ఎక్కువ సంఖ్యలో రావటంతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలతోపాటు హర్యానాలో కూడా తాము అధికారంలోకి వస్తున్నట్లు ప్రగాఢంగా నమ్మారు. కానీ నమ్మకాలు వొమ్ముగా మారాయి. విజయం తమదే అనుకొని సంబరాలు చేసుకుంటున్నకాంగ్రె సు కార్యకర్తలు మధ్యంతరంగా ఆపేసి మాడు మొహాలు వేయాల్సివచ్చింది. కాంగ్రెసుపార్టీ పాత అలవాట్లు మానుకొనే టైప్ కాదు. పొరపొచ్చాలు ఏ రాష్ట్రంలోనైనా (అధికారంలో ఉంటే) ఏర్పడకపోతే ఆశ్చర్యపడాలి. ఆర్నెళ్ల తర్వాత పితూరీపర్వం మొదలవుతుంది.కాంగ్రెసులోని ‘ఇన్-బిల్ట్’ లక్షణం చాలాసహజంగా వందేళ్ల నాటి నుంచీ ఉన్నది. పార్టీలోనే ప్రతిపక్షం, బయట ప్రతిపక్షాలకన్నా బాహాటంగా ఉన్న నాయకుడిని గద్దెదింపే ప్రయత్నంలో భాగంగా ఢిల్లీకి వంతులు వారీగా నాయకులు వెళ్లి కనపడ్డ చిన్నా, పెద్ద హైకమాండ్ పెద్దలను సామదాన భేద దండం ఉపాయా లతో వశపర్చుకొని మొత్తానికి లక్ష్యం నెరవేర్చుకోవటం! అధి కారంలోకి ఎన్నికల ముందు ప్రచార మప్పుడు రాబోతున్న సంకేతాలు కనపడితే, సి.యం సీటు కోసం ఎత్తులకు పై ఎత్తులు వేసి చివరకు తమను తామే ఓడించుకోవడం! అందుకనే కాంగ్రెసు ఓటమి ప్రజలనేమీ




ఆశ్చర్యపర్చలేదు. ఈ విజయంవల్ల బిజెపి 2024సార్వత్రిక ఎన్నికలలో వెనుకడుగు వేసినట్లు, అధినాయకత్వం ఆకర్షణ తగ్గుమొహం పట్టినట్లు కనిపించిన సంకేతాలు మబ్బుల్లా విడిపోయాయి. మళ్లీ మోడీ ప్రాభవం ముందుకొచ్చినట్లయింది. ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రాల ఎన్నికలముందు ఆయాచితంగా దేవుడు వర మిచ్చినట్లయింది.జమ్మూకాశ్మీర్ ఎన్నికలలో కాంగ్రెసుకూటమి గెలుపు కన్నులొట్టపోయినా చావు తప్పినట్లయింది. జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు కొన్నివిషయాలను బహిర్గతపర్చాయి. జమ్మూలో బిజెపి ఓటు షేరు 45 శాతం పోయిన ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. అంతేకాదు 29సీట్లు గెలిచి జమ్మూ-కాశ్మీర్‌లో బలమైన పార్టీగా ఏర్పడింది. నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెసు నాయకత్వంలోని కూటమి అంటే రిజర్వుడ్ ‘ఇండియా బ్లాక్) షెడ్యూల్డ్ ట్రైబ్ సీట్లలో నాలుగు గెలిచింది. రెబెల్ కాండిడేట్లు కొన్ని సీట్లు గెలవకపోయినట్ల యితే ఇండియా బ్లాక్ 49 సీట్ల కంటే ఎక్కువగానే గెలిచేది. బిజెపి ఎత్తుగడలు అధికారం చేజిక్కించుకోవడానికి పనిచేయ లేదు.బలమైన ప్రతిపక్షం పాత్రనే ప్రజలు బిజెపికి కట్టబెట్టారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్రప్రతిపత్తి సాధించడానికి సి.యం డిజిగ్నేట్ ఉమర్ అబ్దుల్లాసర్వప్రయత్నాలు చేయకతప్పదు. పెద్ద మెజార్టీ సాధించిన కూటమి ప్రజల తోడ్పాటుతోశాంతిని నెలకొల్పే అవకాశం ఈవిధంగా కలిగినట్లయింది. కేంద్రంతో స్నేహం నెరపి కాశ్మీరు ప్రజల కోరికలను తీర్చే ప్రయత్నం కొత్త ప్రభుత్వం చేయకతప్పదు. కేంద్రం కూడా జమ్మూ-కాశ్మీర్ ప్రజల మాండేట్‌ను స్వీకరించి కొత్త ప్రభు త్వం నుంచి పాలన ఇచ్చే విధంగా వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు సహకరించే బాధ్యతను గౌర వించకతప్పదు. బిజెపి,కాంగ్రెసు రెండు జాతీయ పార్టీలకూ ఈ ఎన్నికలు ఒక గుణపాఠం లాంటివి. రాబోయే రాష్ట్రాలఎన్నికలలో ఇప్పటినుంచే బలమైనవ్యూహాలను ఆయుధాలుగా మల్చుకుంటేనే గెలుపు గుర్రాలు ఎక్కే అవకాశం ఉంది. బిజెపి హర్యానాలో సర్వశక్తులు ఒడ్డి గెలుపునుసాధించింది. కాంగ్రెసు గెలవడానికి ఉన్న అన్ని అవకాశాలనూసద్వినియో గపర్చుకోలేకపోయింది. రాహుల్ గాంధీ దాదాపు కాంగ్రెసు పార్టీని రెండు గెలుపులు (కర్ణాటక తెలంగాణాల్లో)సాధించిన తర్వాత అటు తర్వాత వచ్చే ప్రతి ఎన్నికలలోనూ విజయా లను సాధించి కాంగ్రెసుపార్టీ వైభవాన్ని పునఃప్రతిష్టిస్తారని అందరూ అనుకున్నారు. కానీ రాజకీయాలలో ఎన్నికల ముందుపరిస్థితులు ఒక విధంగానూ ప్రచార సమయంలో ఇంకోవిధంగాను ఫలితాలలో మరొకవిధంగాను ఉండటం సర్వసాధారణం. తప్పక గెలుస్తామనుకున్న కాంగ్రెసు హర్యానాలో గణనీయమైన ఫలితాలు సాధించినా, పై మెట్టు దగ్గర బోల్తాపడింది.బిజెపి ఆచితూచి అడుగులువేస్తూ ఓడిపోతుందా అన్న అనుమానాలు కలిగిస్తూ చివరి మెట్టు వరకూ అన్నిప్రయత్నాలు చేస్తూ సులభంగానే పైమెట్టుఎక్కి విజయాన్ని ఖాతాలో వేసుకోగలిగింది.ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు స్థూలంగా విశ్లేషిస్తే హర్యానాలో ఓటు షేరు రెండు పార్టీల మధ్య దాదాపు సమానంగానే ఉన్నట్లు అనిపించినా బిజెపి విజయానికి కారణం దక్షిణ, పడమర ప్రాంతాలలో బలంగా పనిచేసి ఓట్లు సాధించడంవల్ల అని అనుకోవచ్చు.కాంగ్రెసు రోహ్‌టక్‌తోపాటు దగ్గరగాఉన్నినియోజకవర్గాలు గెలిచినా బిజెపి ఇతర సీట్లను పెద్ద మెజార్టీలతో సునాయసంగా గెలిచింది.బిజెపి పట్టణాలతో పాటు టౌన్లలో అంటే గుర్‌గాం, ఫరీదాబాద్, పానిపట్, కర్నాల్‌లో మంచి ఫలితాలు సాధించింది. కాంగ్రెసు రాష్ట్రమంతటా చొచ్చుకొనిపోయినట్లు కనిపించినా పట్టణప్రాంతాలలో పేలవ ప్రదర్శన ఇచ్చింది.ముస్లింలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలోమంచి ఫలితాలు సాధించినా అలాంటి ఫలితాలను ఇతర ప్రాంతాలలో చూపెట్టలేకపోవటంవల్ల గెలుపుగుర్రాన్ని సి.యంకుర్చీ దగ్గరకు తీసుకొని వెళ్లలేకపోయింది.జమ్మూకాశ్మీర్ ఫలితాలు స్థూలంగా సమీక్షిస్తే 2014 ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉన్నాయి.కాశ్మీర్ లోయప్రాంతాలలో ఇండియా బ్లాక్ ఈసారి పి.డి.పిని ప్రక్కకు నెట్టేసింది.జమ్మూలో మాత్రం బిజెపితన హవాను నిలుపుకొని హిందువులు గణనీయంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ సీట్లుసాధించింది.దీనిని పరిగణనలోకి తీసుకుంటే మతపరంగా ప్రాంతాల ఓట్లుపడ్డాయా అని అనుకోవచ్చు. కానీ జమ్మూలో ఇండియా బ్లాక్ ఓటు షేర్ బాగానే సాధించింది. బిజెపి కాశ్మీర్‌లో ఓట్ల విషయంలో ఘోరంగా దెబ్బతిన్నది. రాష్ట్రాలలో ముందు జరగబోయే ఎన్నికలలో ముఖ్యంగా మహారాష్ట్ర,ఢిల్లీలలో ఈరెండు జాతీయ పార్టీలు ఏవిధంగా సత్తా చాటుతాయో వేచిచూడక తప్పదు. ●

ఇచ్చింది మర్చిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచు కోవడమే స్నేహం.



మహాత్మాగాంధీ

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

# ఉన్నత విద్యతోనే అవినీతిరహిత సమాజం సాధ్యం

బి.మధుపాళి

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా అవినీతి రహిత సమాజ స్థాపన దాదాపు అసాధ్యంగా కనపడుతున్నది నేటి ప్రజాస్వామ్యంలో. ఎందుకంటే ఉన్నత చదువులు చదువుకున్న సామాన్యులకు రాజకీయ అధికారం దాదాపు అందని ద్రాక్షగా మారిపోయింది.కేవలం అంగ,అర్థ బలంఉంటే చాలు మరే కనీస అర్హత లేకపోయినా అధిక శాతం అంటే మెజార్టీ వ్యక్తులు నేటి ప్రజాస్వామ్యంలో రాజకీయ పదవులు పొందుతుండటం, అందలం ఎక్కుతుండటం అత్యంత దురదృష్టకరం. దీంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా తమ ఇష్టం వచ్చినట్లుగా అధికారం చెలాయిస్తూ కేవలం కోట్లాది రూపాయలు సంపాదించడమే పనిగా పెట్టుకున్నారు కేవలం తమ అధికారాన్ని ఆసరాగా చేసుకొని. అయితే ఇప్పటికీ రాజకీయాలలో కొద్దో గొప్పో ప్రజలకు మేలు చేసే నాయకులు ఉన్న అలాంటి వారిని మనం వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. అంతే తప్ప సామాన్య ప్రజలకు ఒక స్ఫూర్తిదాయకమైన పాలనను అందించడంలో, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో మాత్రం ఇప్పటి నాయకులు దాదాపుగా వైఫల్యం చెందుతూనే ఉన్నారు అనే మాట అక్షర సత్యం. ఇలాంటి సంకట, క్లిష్ట పరిస్థితుల్లో సామాన్య ప్రజలు నాయకులు సమకూర్చే డబ్బుకు, మందుకు, విందులకు లొంగిపోకుండా అత్యంత వివేకంగా వ్యవహరిం చి తమ విలువైన ఓటు అనే వజ్రాయుధంతో ఉన్నత చదువులు చదువుకున్న సామాన్యులకు రాజకీయ అధికారం కట్టబెడితేనే అవినీతి రహిత సమాజం ఈ ప్రజాస్వామ్యంలో సాధ్యం అవుతుంది. పైగా ఇలాంటి సామాన్యులు రాజకీయంగా ఉన్నతస్థానం అధిరోహిస్తేనే ప్రజలు తమకు కావలసిన కనీస సౌకర్యాలు పొంది తమ జీవితాలను ఎలాంటి ఒడిదుడుకులు, ఆటుపోట్లు లేకుండా గడపగలుగుతారు. ఎందుకంటే ఉన్నత చదువులు చదివిన సామాన్యులకు ఎలాగో సామాన్య నిరుపేద ప్రజల దయనీయ పరిస్థితులు, గగన కుసుమంగా మారిన వారి బతుకుతెరువు వారికి ఎరుకనే కాబట్టి వారు సరైన న్యాయం సామాన్య ప్రజలకు చేయగలుగుతారు అనేది జగమెరిగిన సత్యం. ఇలా ఏ విధంగా చూసినా పూర్తిగా స్వార్థం, బంధుప్రీతి, అవినీతి వంటి అవలక్షణాలతో కుళ్లు పట్టిపోయిన నేటి రాజకీయ రంగాన్ని ప్రక్షాళన ఒక్క ఉన్నత చదువులు చదివిన సామాన్యులకే సాధ్యం అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఇప్పటికైనా ప్రజలు, ఓటరు మహాశయులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోని, అత్యంత చైతన్యంతో, వివేకంతో వ్యవహరించి ఉన్నత చదువులు, చదువుకున్న సామాన్యలకు అధికారాన్ని కట్టబెడితే మనం కోరుకుంటున్న, కలలుకంటున్న రామరాజ్య స్థాపన, అత్యంత నీతివంతమైన, న్యాయబద్ధమైన పాలన మన కళ్లముందు సాక్షాత్కరిస్తుంది అనే మాట వాస్తవదూరం కాదు. పైగా ఇందులో ఎలాంటి సందేహానికి కూడా తావులేదు.ఏమైనా అలాంటి గొప్పరోజులు మన ప్రజానీకానికి రావాలని, మంచి స్ఫూర్తివంతమైన, నిస్వార్థమైన సుపరిపాలన అందించే నాయకులు పుట్టుకు రావాలని మనసా, వాచ,కర్మణా సహృదయ పూర్వకంగా మనమంతా ముక్తసరిగా ఒకేమాట, ఒకేబాటగా కోరుకుందాం. చదువుకున్న యువతకు రాజకీయ అధికారం కట్టబెట్టడమే ప్రజలందరి ప్రధాన ఎజెండా కావాలి. ●

# ప్రజావాక్కు



### హామీలను నెరవేర్చాలి

ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి చాలా రోజులు గడిచినా వారు ఇచ్చిన హామీ మాత్రం అమలుకు నోచుకోలేదు. మాట మార్చేస్తూ తప్పించుకునే ప్రయత్నంచేస్తున్నారు.తెలంగాణలోఅధికారంలోకి వచ్చిన నెలరోజులలోపు నుంచే మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మధ్యనే రైతు రుణమాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చారు.కొందరి రైతుల రుణాలను మాఫీ చేశారు. దశలవారీగా రైతులందరి రుణాలు మాఫీ చేసి తీరుతామని అంటున్నారు. దీపం పథకాన్ని మాత్రం దీపావళికి అందిస్తామంటున్నారు. దీంటో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చినట్లు అవుతుంది.

-కె.రాధాకృష్ణ, విశాఖపట్నం

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలి

భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థ వైపునుండి భారత్ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన ప్రధాన మంత్రి పట్టణ ఆవాస్ యోజన ఒక మెలి మలుపుగా పరిగణించవచ్చు.ఎలాగైతే బ్రిటిష్ కాలంలో మధ్యతరగతి వర్గం వచ్చిందో అలాగే ఆహార భద్రత చట్టం తరువాత, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి పథకాల తరువాత చాలామంది ప్రజలు ఆహారం కోసం తండ్లాట ముగిసి నిజ ఆదాయం కోసం ఉరుకులాట మొదలైంది.

-బి. అవినాష్, జనగామ

### పారిశుద్ధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం

కురుస్తున్న వర్షాలు, దానికితోడు పారిశుధ్య నిర్వహణలో లోపాలు వెరసి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి.ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చి రోడ్లపై, మురుగు కాలువలలో పడేస్తున్నారు.పలు ప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వర్షాలు కురుస్తుండడంతో వ్యర్థాలు కుళ్లిదుర్వాసన వ్యాప్తి చెందడమే కాక, దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి.

-బి.రాజేష్, నల్గొండ జిల్లా

### మత్తులో యువత

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తుపదార్థాలు, మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తి వైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాలుపడుతున్నారు. ఇటు కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. అటు వ్యవస్థను కలుషితం చేస్తున్నారు. చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయి. నేటి యువత ఆలోచనలకూఅనుగుణంగా చట్టాలలో మార్పులు చేయకపోవడం కూడా ఒక ప్రధాన కారణం. మార్పులను స్వీకరించి అమలు చేయకపోతే విద్యావ్యవస్థ పతనానికి దారితీస్తుంది. ప్రతి కాలేజీలో నెలకు ఒక్కసారి చెడు అలవాట్ల మీద, భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహించాలి.

-ఎన్.నాగరాజు, హైదరాబాద్

### రైల్వేశాఖలో సిబ్బందిని నియమించాలి

భారతదేశంలో తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రయాణికులతోపాటు రైలు కార్మికులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రమాదాల ఫలితంగా మరణాలు, తీవ్ర గాయాలు, ప్రజా ఆస్తులు విపరీతంగా నష్టపోతాయి. అసలు కారణాన్ని గుర్తించకముందే లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, రైలు మేనేజర్లు సిగ్నలింగ్ సిబ్బంది మొదలైన వాటితో సహా రైల్వే కార్మికులను బలి చేస్తున్నారు. రైల్వే అధికారులు భద్రతా కేటగిరి కార్మికులపై తీవ్ర ఒత్తిడి రైల్వే ప్రమాదాలకు ప్రధాన కారణం అని తెలుస్తుంది. పని ఒత్తిడిని తగ్గించేందుకు రైల్వేలలో భద్రతా విభాగంలో ఖాళీగా ఉన్న అన్ని స్థానాలను భర్తీ చేయాలి.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

### ఆరోగ్య కేంద్రాలను విస్తరించాలి

కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం మన రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ఉత్తరాంధ్ర ఐదు జిల్లాలకు ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నవి. యేటా రిటైర్ అయ్యే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు విపరీతంగా ఉన్నారు. దీనిలో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా భాగమే. సెంటర్లు అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు, సామాగ్రితో లేక పేషంట్స్ ఇక్కట్లకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖకు పంపిన నివేదికలు రాష్ట్ర సహాయ కార్యదర్శి వారి కృషి, సంఘం ప్రతినిధుల జోక్యంతో మంజూరు అత్యవసరం. వైద్యుల నియామకాలను చేపట్టాలి.

-ఎమ్, రామకృష్ణ, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పోషకాహార లోపాలను అధిగమించడమెలా?



మోటె చిరంజీవి

మనపుడు ఎక్కడ చూసినాకూడా నాసిరకం పదార్థాలు, వస్తువులు కనిపిస్తున్నాయి. తినే పదార్థాలను కూడా కల్తీ చేస్తున్నారు. నాణ్యమైన, మేలు రకాలైనటువంటి పదార్థాలు కానీ, వంగడాలు కానీ మనకు బయ ట దొరకటం లేదు. పండించే పంట లలో కూడా దేశవాళి కంటే హైబ్రిడ్ రకాలను పండిస్తున్నారు. ఎక్కువ దిగుబడి కోసం అనేక పెస్టిసైడ్స్‌ను పిచికారి చేస్తున్నారు. వీటిని తీసుకోవటం ద్వారా కూడా పిల్లలనుండి మొదలుకొని పెద్దల వరకు అనేక పోషకాహార లోపాలు కనిపిస్తున్నాయి. మనం పండించే పంటలు, పదార్థాలను తీసుకోవటం తగ్గించిన మాట అటుఉంచితే ఫాస్ట్‌ఫుడ్ పదార్థాలకు,బయట హోటల్‌లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో దొరికే పదార్థాలకు అలవాటు పడి ఎటువంటి పోషక విలువలు లేనటువంటి పదార్థాలను మనం రోజువారి జీవితంలో తింటున్నాం. మనం తినటమే గాక పిల్లలకు కూడా వాటినే అలవాటు చేస్తున్నాం. దీనిద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పిల్లల పెరుగుదల అంతర్జాతీయంగా జనాభాలో పోషకాహారస్థితి,ఆరోగ్యానికి ముఖ్యమైన సూచికగా గుర్తించబడింది. తక్కువ ఎత్తు ఉన్న పిల్లల శాతం అనగా తక్కువ వయస్సుగల వారు పుట్టినప్పటి నుండి, పుట్టుకకు ముందు కూడా పోషకాహార లోపం, అంటువ్యాధుల సంచిత ప్రభావాలను ప్రతిబింబిస్తుంది. అందువల్ల ఈకొలత పేద పర్యావరణ పరిస్థితులకు సూచనగా లేదా పిల్లల ఎదుగుదల సంభావ్యత దీర్ఘకాలిక పరిమితిగా అర్థంచేసుకోవచ్చు. వయస్సుకు తగ్గ బరువులేని పిల్లల శాతం ఎక్కువగా వుంది.ఇది తీవ్రమైన బరువు తగ్గటం, కుంగిపోవటం వంటి వాటిని సూచిస్తుంది.అందువల్ల, తక్కువ బరువు అనేది ఒక మిశ్రమ సూచిక, దానిని అర్థం చేసుకోవటం కష్టం. తల్లిదండ్రులు తమ వంతుకృషి చేసినప్పటికీ, పిల్లలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పోషకాహార లోపాలతో బాధపడుతున్నారు. చాలామంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. పేదవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పోషకాహారం అందకపోవటమేనని నిపుణులు భావిస్తున్నారు. వలసలు ఈ సరిస్థితికి ఒక ముఖ్యకారణం అని అభిప్రాయ పడుతున్నారు. పిల్లలలో పోష కాహార లోపం వారి మొత్తం అభివృద్ధి, ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తుంది. ఆహారం నుండి అవసరమైన ప్రాథమిక పోషకాలను శరీరం గ్రహించలేనప్పుడు ఇవి సంభవి స్తాయి. ఇది శారీరక ఎదుగుదల, మానసిక అభివృద్ధిలో అసాధారణతలకు దారితీయవచ్చు. కొంతమంది పిల్లలు పోషకాహార లోపాలు వున్నాకూడా సాధారణంగా కనిపిస్తారు. తల్లిదండ్రులు వారిని గుర్తించటం కష్టం. లక్షణాల గురించి మనకు తెలియకపోతే పిల్లలకు పోషకాహార లోపాలున్నాయో లేదో నిర్ధారించటం సులభం కాదు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత సాధారణ, నిర్లక్ష్యం చేయబడిన వైద్య సమస్యలలో ఇది ఒకటి. శరీరంలో తగినంత అవసరమైన ఖనిజాలు, విటమిన్లు, ఇతర సేంద్రియ మూలకాలులేని కారణంగా ఇటువంటి వ్యాధులు సంభవిస్తాయి.అంతేకాకుండా, ఆరోగ్యకరమైన ఆహారం కొరత, ఆహర వినియో గంపై సరైన అవగాహన లేనప్పుడు శరీరంలోని కొన్ని భాగాలు కూడా లోపానికి గురికావచ్చు.విటమిన్ డి, విట మిన్ బి9,విటమిన్ బి12 లోపాలను కలిగి ఉన్నప్పుడు కొన్ని వ్యాధులు సంభవిస్తాయి. బలహీనమైన ఆహారం లేదా తక్కువ పోషకాహారం తీసుకోవటం గుండె సమస్యలకు దారి తీస్తుంది. అదనంగా, అధిక వినియోగం వాపును ప్రేరేపిస్తుంది. ఇది స్ట్రోక్ వంటి గుండె జబ్బులకు దారితీస్తుంది. పోషకాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచటంలో, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపటంలో సహాయపడతాయి. అనేక వ్యాధులతో సతమతమవుతున్న వేళ ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. ఇది వైద్యఖర్చులు, ఆరోగ్యసమస్యలు, ఇతర వైద్యఅత్యవసర పరిస్థితుల కారణంగా ఉత్పన్నమయ్యే ఖర్చులను కవర్ చేస్తుంది. కాబట్టి భారీఖర్చులను భరించాల్సిన అవసరం లేదు. పోషకాహారలోపం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, ప్రధానంగా గుండె జబ్బులు, స్ట్రోక్, మధుమేహం, మస్క్యులో స్కెలిటల్ డిజార్డర్స్, ముఖ్యంగా ఆస్టియో ఆర్థరైటిస్, ఎండోమెట్రియం, రొమ్ము, పెద్దప్రేగు క్యాన్సర్. తక్కువబరువు ఉన్న పిల్లలలో మరణాల ప్రమాదం పెరుగుతుంది. తీవ్రమైన తక్కువ బరువు ఉన్న పిల్లలలో ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. పోషకాహార లోపమును నివారించేందుకు పోషకాహారాన్ని మెరుగుపరచటం, ఆరోగ్య సంరక్షణను మెరుగు పరచటం, పోషకాహార విద్య, పునరుత్పత్తి వయసులోని మహిళలు, కౌమార బాలికల పౌష్టికతను మెరుగుపరచేందుకు అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు. జబ్బుపడ్డప్పుడు కాని కోలుకున్నాక పిల్లలకు ఆహారమివ్వటం, చిన్న పిల్లలకు అనగా 2 సంవత్సరాల వయసున్న పిల్లలకు సూక్ష్మ పోషకాల పోషకాహార లోపము లోటును భర్తీ చేయాలి.వ్యక్తులు, సమాజం, ప్రభుత్వాల మద్దతు, చొరవ దీని నివారణకు అవసరము. పోషకాహార లోపమును నివారించేందుకు ప్రభుత్వం అన్ని స్థాయిలలో జాతీయ స్థాయి నుండి గ్రామస్థాయి వరకూ వివిధ పథకాల ప్రణాళికలు,అమలు దీనికి అవసరం. సాధారణ ఆహార పదార్థాల పోషకాహార నాణ్యత,ముఖ్యంగా స్థానికంగా లభించే తక్కువ ధర ఆహార పదార్థాలు.పిల్లలకు తల్లి పాలివ్వటం,అనుబంధ ఆహారాన్నివ్వటం ప్రాముఖ్యత, తీసుకునే మొత్తం ఆహారపు మాంసకృత్తుల విలువను పెంచేందుకుగాను సరియైన పరి మాణాల్లో పాలు, గుడ్లు, మాంసం,ధాన్యాలను కలపాల్సిన అవసరం ఉంటుంది. జబ్బు పడ్డప్పుడు పిల్లలకు, పెద్దలకు ఆహారాన్నిఇవ్వాల్సిన ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు వివిధ ఆహారపదార్థాల ద్వారా క్యాలరీలు, మంసకృత్తులు, సూక్ష్మపోషకాలైన ఐరన్, విటమిన్ ఎ, జింకు మొదలైన వంటి వాటిని తీసుకోవటం ద్వారా లోటు భర్తీ చెయ్యవచ్చు.తద్వారా గర్భిణీ స్త్రీలు,శిశువులు, చిన్నపిల్లలను పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదం నుంచి కాపాడవచ్చు.అవసరమైన సూక్ష్మపోషకాలు ఆహార పదార్థాల ద్వారా లభించనట్లయితే వైద్యుల సలహామేరకు కొన్ని మందులు ఉపయోగించి ఆ లోటును భర్తీచెయ్యాలి.విటమిన్-ఎ లోపము ఉన్న ప్రదేశాలలో పెచ్చు మోతాదు విటమిన్-ఎ బిళ్లలను ప్రసవమైన వెంటనే, ప్రసవమైన ఎనిమిది వారాల లోపు తీసుకోవాలి.చనుబాలలోని విటమిన్-ఎసారం పెరుగుతుంది.తల్లీపిల్లలను వ్యాధిగ్రస్తులు కాకుండా సహాయపడుతుంది. జబ్బుపడ్డప్పుడు పిల్లలకు చాలినంత పోషకాహారం అందించాలి.కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు మహిళల సంక్షేమం, పిల్లల సంక్షేమం పిల్లలకు ప్రతిరోజు పాలు, గుడ్లతో పాటు మరిన్ని పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు.అయినప్పటికి అక్కడక్కడ పోషకాహార లోపాలు మనకు కనిపిస్తున్నాయి. వాటిని కూడా అధిగమించటానికి ప్రయత్నం చేయాలి. ●

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 9:30 AM Page 1



# విజయవాడ వార్త

## సిబ్బంది అప్రమత్తంగా ఉండండి : మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 14,ప్రభాతవార్త :** నగరంలో భారీ వర్ష సూచనలున్నందున సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకునే భాధ్యత సిబ్బందిదే అని, బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందుగానే డీసిల్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన 8వ డివిజన్ సిద్ధార్థ నగర్ ప్రాంతంలో పర్యటించి క్షేత్రస్థాయిలో డ్రైన్‌లను పరిశీలించారు. అక్కడి నుండి



వెంటనే జోనల్ కమీషనర్లు,శాఖాధిపతులు,సచివాలయ సిబ్బంది,స్పెషల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో భారీ వర్షం సూచనలున్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలందరికీ ఈ సమాచారాన్ని అందచేయడమే కాకుండా ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న చాకింగ్ పాయింట్లను గుర్తించి వెంటనే అక్కడున్న ప్లాస్టిక్‌ను,ఫ్లోటింగ్ గార్బేజ్,డీజిల్టింగ్ చేసి వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా సులువుగా వెలిపోయేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడకముందే వర్షపు నీరు నిలువ ఉండే చోట్లను గుర్తించి డీజిల్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టి ఇప్పుడు వర్షం పడిన నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో కూడ నీటి నిల్వలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం పడిన వెంటనే సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ ఫీల్డ్‌లో వర్షపు నీటి నిలువలను ఎక్కడా నిల్వకుండా చూసుకోవాలని, అధికారులు,జోనల్ కమీషనర్లు వారివారి ప్రాంతాల్లో దగ్గరుండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంతటి భారీ వర్షం వచ్చినా ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకునే ప్రక్రియను మనం వెంటనే మొదలుపెట్టి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా చూసుకునేటట్లు చేయాలని,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకోవలని, ఎటువంటి అసౌకర్యం కల్గకుండా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోక్వల్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులను సన్మానించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,అక్టోబరు 14,ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా బందోబస్థులు నిర్వహించిన పోలీసు సిబ్బందికి,అధికారులకు,మీడియా ప్రతి నిధులకు అభినందనలు తెలిపిన సిపి రాజశేరబాబు వారికి అమ్మవారి శేఈ నెల 12 వరకు ప్రతిష్టాత్మకంగా జరిగిన దసరా శరన్నవరాత్రుల్లో దసరా పర్వదినంతో పాటు,మూలా నక్షత్రం,విజయదశమి రోజుల్లో భక్తుల రద్దీ దృష్ట్యా నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ,ఎక్కడా చోరీలు జరుగకుండా,అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భాధ్యతగా విధులు నిర్వహించి,విజయవంతంగా ఉత్సవాలను



నిర్వహించడంలో తోడ్పాటునందించిన దేవాదాయ శాఖ,రెవిన్యూ,ప్రభుత్వ శాఖల వారికి,ప్రజా ప్రతినిధులకు,స్వచ్ఛంధ సంస్థల వారికి,భక్తులకు,భవానీలకు,మీడియా ప్రతినిధులకు,అన్ని విభాగాల వారికి,వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులకు,లోకల్ పోలీస్ అధికారులు,సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా మృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాల నుండి దసరా మహోత్సవాలకు బందోబస్థు నిర్వహించడానికి వచ్చిన పోలీసు అధికారులకు తదితరులకు ఆయన శేషవస్త్రం,అమ్మవారి ఫోటో,లడ్డూ ప్రసాదాన్ని బహూకరించారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతమిపాలి,ఏబిటిఎస్ ఉదయరాణి,కృష్ణమూర్తి నాయుడు,ఏడిసిపిలు, ఏసిపిలు,సిఐలు,ఎస్ఐలు,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా నేత గ్రామ మాజీ సర్పంచ్ మాజీ సొసైటీ అధ్యక్షులు కోగంటి విష్ణువర్ధన్ అంతిమయాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

కంచికచర్ల అక్టోబరు 14 ప్రభాతవార్త: చెవిటికల్లు గ్రామం నందు నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హఠాన్మరణం చెందిన తెదేపా నేత, గ్రామ మాజీ సర్పంచ్ మాజీ సొసైటీ అధ్యక్షుడు కోగంటి విష్ణువర్ధన్ పార్థివ దేహాన్ని స్థానిక కూటమి నేతలతో కలిసి సందర్శించి పూలమాలేవసి నివాళులర్పించి కడసారి గా ఆయన అంతిమయాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కోగంటి విష్ణు తన



హయాంలో ఎన్నో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గ్రామ అభివృద్ధికి నిరంతరం పరితపించేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఎటువంటి కష్టకాల సమయంలో ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలుగజేయాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కంచిచర్ల పట్టణంలో అత్యంత వైభవంగా ప్రారంభమైన పల్లె పండుగ...

**కంచికచర్ల అక్టోబరు 14 ప్రభాతవార్త:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామల అభివృద్ధిని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ నాయకుల దే అని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపించారు. పల్లెలను ప్రగతి బాట పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ కార్యక్రమాన్ని కంచికచర్ల పట్టణ పరిధిలో గల పలు వార్డు నందు ఎన్‌ఆర్‌ఈజీఎస్ మరియు పంచాయతీ 22 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన 33 సీసీ రోడ్ల మరియు ఎన్‌ఆర్‌ఈజీఎస్ కోటి రూపాయల నిధులతో పట్టణ పరిధిలోని పలు వార్డులనందు డ్రైనేజ్ సిసి రోడ్లు నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి తో పాటు ఎన్టీఏ జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు సోమవారం గావించారు. ఈ సందర్భ:గా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దోచుకోవటం దాచుకోవటం తప్ప గ్రామాలతోపాటు ప్రజల అభివృద్ధిని పట్టించుకున్న నాధుడు లేడని ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారులు రాగానే మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామాలను సహకరాం చేసుకునేందుకు నడుంబిగించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు నందిగామ నియోజకవర్గానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్రింద 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ఒక కంచికచర్ల పట్టణానికే పలు వార్డులను అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిసి రోడ్లు డ్రైనేజ్‌నూతన నిర్మాణాలు చేపట్టేందుకు కోటి రూపాయలు ప్రభుత్వ నిధులు కేటయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులను



పరుగులు పెట్టించడమే పల్లెపండుల ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో ప్రతి పల్లె ప్రగత పాట పట్టించేందుకు అన్ని విధాల చేయూత నిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ఎమ్మెల్యే సౌమ్య కృతజ్ఞతలును తెలిపారు. నందిగామ నియోజకవర్గ జనసేన కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రూ.4500 కోట్లతో చేపట్టే 30 వేల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నట్లు అలాగే ఈపల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 3వేల కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్లు 500 కిలోమీటర్ల తారు రోడ్లు 25వేల గోకులాలు పదివేల వాన నీటి సంరక్షణ కందకాలనుపల్లె పండుగ వారోత్సవాల్లో గ్రామాల అభివృద్ధికి నేడు తొలి అడుగుకు సహకరించి నిధులను మంజూరుచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు రమాదేవి తెలియజేశారు. భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను జనసేన నందిగామ నియోజకవర్గ కన్వీనర్ ఘనంగా స్వాగతులు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ నన్నపనేని నరసింహారావు ఓంకార్ ఎంపీడీవో లక్ష్మి కుమారి, సిఐచవాన్ పి ఆర్ డి ఈ ఎం శ్రీనివాస్ పి ఆర్ ఏ ఈ రవికుమార్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీలో రమాదేవి మండల సమైక్య అధ్యక్షురాల నల్ల నాగుల అరుణ ఏపిఎం శ్రీనివాస పలువురు ఎంపీటీసీ వార్డు సభ్యులతోపాటు సీసీలు ఎన్టీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్‌ను క్రమబద్ధీకరణ చేయాలి

**తిరువూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ పిలుపులో భాగంగా తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్‌ను క్రమబద్ధీకరణ చేయాలని పసుపు రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. గత



ప్రభుత్వం జీఎన్‌వో 114 ప్రకారం కాంట్రాక్టులెక్చరర్స్ అందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పి కాలయాపన చేసిందని, ఈ ప్రభుత్వమయిన తమను రెగ్యులర్ చేయాలని లెక్చరర్స్ కోరారు. 14వ తేదీ నుండి 19 వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రామలు చేయనున్నట్లు వారు తెలిపారు.

## గ్రామాలను స్వర్గసీమలుగా మారుస్తాం: ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

**కంకిపాడు అక్టోబరు14 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలోనే నాయకత్వం దాగుందని రాష్ట్రానికి పరిపాలన అనుభవమున్న పాలకులు కావాలని అప్పుడే క్షేమం సమృద్ధిగా విరాజిల్లుతుందని అది కేవలం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,పంచాయతీరాజ్‌గ్రామీణాభివృద్ధి గ్రామీణనీటి సరఫరా,అటవీ, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు కొణిదెల పవన్‌కళ్యాణ్ అన్నారు.

పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలను కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామంలో సోమవారం ఈయన ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉపాధిహామీ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,500కోట్ల రూపాయల వ్యయంతో 30వేల పనులు, 8లక్షల కుటుంబాలకు ఉపాధిహామీ వందరోజుల పనిదినాలు, 3వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం,25వేల గోకులాల నిర్మాణం, 10వేల ఎకరాల్లో నీటి సంరక్షణ కందకాలు త్రవ్వకం పనులకు శిలాఫలకాన్ని ఉపముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కంకిపాడు గ్రామ పంచాయతీలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 95.15లక్షల రూపాయల అంచనా వ్యయంతో 11అంతర్గత సిమెంటు రహదారులు రెండు మినీగోకులాల నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. పునాదిపాడు గ్రామపంచాయతీలో 52లక్షల రూపాయల అంచనా వ్యయంతో 2అంతర్గత రహదారుల నిర్మాణానికి, 54లక్షల రూపాయల వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి చేతులమీదుగా శంఖుస్థాపన చేసారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ చూడని భవిత గ్రామాభివృద్ధి మా ప్రభుత్వ పాలనలోనే జరుగుతుందని తెలిపారు. వారం రోజులపాటు ప్రజల కోసం చేస్తున్న గొప్ప అభివృద్ధి పండుగలో అన్ని శాఖల సమన్వయంతో, అధికార యంత్రాంగం బాధ్యతతో, సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.సామాన్యుడు సైతం పనులు నిధులు నాణ్యత తెలుసుకునేలా పూర్తి పారదర్శకతతో పనులు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గ్రామప్రజలందరూ ఈ పనుల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 3వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 500కిలోమీటర్ల బీటీరోడ్లు, 120 పాఠశాలలకు ప్రహరీలు, ప్రభుత్వ కార్యాలయ భవనాలకు రూఫ్‌టాప్స్, సామాజిక భవనాలు రావాలని భావిస్తున్నామన్నారు.25.50కోట్ల పనిదినాలు 8లక్షల కుటుంబాలకు 100రోజుల పని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఒకేరోజు 13,326గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన ఘనత మాదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రగనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖా మంత్రి వర్యులు కొల్లురవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రధానకార్యదర్శి శశిభూషణ్ కుమార్, సంచాలకులు కృష్ణతేజ, కలెక్టర్ డీ.కె.బాలాజీ, పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సంబంధిత అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



పల్లె పండుగ పంచాయతీవారోత్సవాలను ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

## పోస్టర్ ఫ్లెక్సీ-ఫ్రీ సిటీగా జగ్గయ్యపేట : ఎమ్మెల్యే రాజగోపాల్

### -జగ్గయ్యపేట నియోజకవర్గంలో రూ.17 కోట్లతో గ్రామాల అభివృద్ధి

**జగ్గయ్యపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణాన్ని పోస్టర్ ఫ్లెక్సీ-ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ అధికారులతో కలిసి తొలుత తమ పార్టీకి సంబంధించి కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ, కటౌట్స్‌ను సోమవారం స్వయంగా తొలగించారు. ఈసందర్భంగా రాజగోపాల్, రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణ ప్రధాన వీధుల్లో ఎక్కడబడితే అక్కడ ఫ్లెక్సీలు, పోస్టర్లు, కటౌట్స్ ఏర్పాటుచేస్తుండటం వలన వాహనదారులకు దారి కూడా సరిగా కన్పించని పరిస్థితులు నెలకున్నాయని, పర్యావరణానికి కూడా వీటి వలన నష్టం కలుగుతుందని అన్నారు. పురపాలక శాఖ




మంత్రి నారాయణ నెల్లూరు పట్టణాన్ని పోస్టర్ ఫ్రీగా మారుస్తున్నారని అదే స్ఫూర్తితో జగ్గయ్యపేట పట్టణాన్ని కూడా ఫ్లెక్సీ రహితంగా మార్చేందుకు సంకల్పించామని తెలిపారు. వారం క్రితమే వీటిని తొలగిస్తామని ప్రకటించామని ఈరోజు తొలగింపు పనులను తొలుత తమపార్టీ ఫ్లెక్సీల నుండే ప్రారంభిస్తున్నామని అన్నారు. మున్సిపల్ అనుమతితో నిర్దిష్ట కాలం వరకే అనుమతితో ఉండే ఫ్లెక్సీలను అనుమతిస్తామని, ఆయా పండుగలు గడిచిపోగానే వాటిని వెంటనే తొలగించుకోవాల్సి వుందని వివరించారు. ఈబృహత్ కార్యక్రమానికి అన్ని రాజకీయపార్టీల వారు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ప్రచారాలకు డిజిటల్ మీడియాను సాధనంగా వాడుకోవాలని, సోషల్‌మీడియాను చక్కగా ఇందుకు వినియోగించుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రామ్మోహన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నేతలు పాల్గొన్నారు.

**నియోజకవర్గంలో రూ.17 కోట్లతో గ్రామాల అభివృద్ధి :** జగ్గయ్యపేట నియోజకవర్గంలో రూ.17 కోట్లతో గ్రామాలను అభివృద్ధి పరుస్తున్నట్లు ఎంఎల్ఏ రాజగోపాల్ వెల్లడించారు. సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి ఈపనులను పూర్తి చేయాల్సి వుందన్నారు. కాగా కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, షేర్‌మహ్మద్‌పేట, గౌరవరం గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బలుసుపాడులో గ్రామ పెద్దలు వెలమాటి చంద్రమౌళి (చిట్టిబాబు) వెలమాటి గిరిజా మనోహర ప్రసాద్ స్మారక జెడ్‌పి ఉన్నత పాఠశాల రహదారిని రూ.20 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డుగా నిర్మించేందుకు గ్రామ పెద్దలతో కలిసి శంకుస్థాపనచేశారు. కార్యక్రమంలో బద్దుల వెంకట్రామయ్య, వల్లెపు శ్రీను, అర్జున్, రైతునేత కానూరి కిషోర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత్‌లో డైపోల్ కార్యకాపాల విస్తరణ

### - విజయవాడలో ప్రధాన కార్యాలయం

**విజయవాడ, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** ఆస్ట్రేలియాలో 12 ఏళ్ళుగా ఐటి, కమ్యూనికేషన్స, బ్రాడ్‌కాస్టింగ్ రంగంలో సేవలందిస్తున్న డైపోల్‌గ్రూప్ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా గద్దె రామ్మోహన్‌మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌యువతకు ముఖ్యంగా విజయవాడలో ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు డైపోల్ సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్రంలోని స్థానిక ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ విద్యార్థులను రిక్రూట్ చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన కంపెనీకి సూచించారు.



అనంతరం సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ రవి నెక్కలపూడి రాబోయే 3-5 సంవత్సరాల్లో డైపోల్ గ్రూప్ ఉత్పత్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దాదాపు 500ల మందికి అత్యంత నైపుణ్యం కలిగిన ఐటి నిపుణులకు ఉపాధి, స్థానిక ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధికి పెద్ద వేస్తున్నామన్నారు. నెట్వర్క్ సొల్యూషన్స్, సేవలు, డిజిటల్ఇంజనీరింగ్ (కృత్రిమ మేథ ఎ1 సామర్థ్యాలు') అప్లికేషన్ ఇంటిగ్రేషన్,సైబర్‌సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అనలిటిక్స్ (డేటా) తదితర విభాగాల్లో తాముసేవలందిస్తామన్నారు. సంస్థ ఎండి సాగర్‌చాప్కే మాట్లాడుతూ మా టర్నోవర్లో సంవత్సరానికి 25శాతం పెరుగుదల అంచనావేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వ్యూహాత్మక దృష్టితో ఐటి విభాగంలో ముందు వరుసలోనిలవాలని నిర్ణయంతోవున్నామన్నారు. 2012 నుండి డైపోల్ ఆస్ట్రేలియా కేంద్రంగా సేవలందిస్తోందని, వేలాదిమందికి ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు.

## విజయవాడలో రుణపంపిణీ వ్యవస్థ ప్రారంభానికి ఆర్‌యులోన్స్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ సిద్ధం

**అమరావతి, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** విజయవాడలో ఆర్‌యు లోన్స్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ ప్రారంభానికి ప్రణాళిక రచిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. దేశవ్యాప్తంగా 4వేల నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్‌యులోన్స్ ఇప్పటికే విజయవాడలో తన కార్యకలాపాలను ప్రారంభించిందన్నారు. గృహ, వాహన, వ్యాపార, తనఖా, పునరుత్పాదక ఇంధన, వ్యక్తిగత రుణాలనందిస్తున్నామన్నారు. 275 పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకుల బలమైన నెట్వర్క్ కలిగి వున్న తాము ఇపుడు సరసమైన గృహరుణాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తామన్నారు.

## అన్న క్యాంటిన్‌లో స్పెషల్ ఆఫీసర్లు ఆహారంలో నాణ్యతను పర్యవేక్షించాలి : మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 14,ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.సోమవారం ఆయన పటమట హైస్కూలు రోడ్‌లో ఉన్న అన్న క్యాంటిన్‌ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వ హణ సక్రమంగా చూసుకోవలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. బాత్రూంల నిర్వహణ,నీటి సరఫరా,ఇంజనీరింగ్ తదితర అంశాలను ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అన్న



క్యాంటిన్ కిచెన్‌లో ఉన్న ప్లేట్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని దగ్గరుండి పరిశీలించారు.సాయంత్రం కృష్ణవేణి ఘాట్‌లో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. భవానీ భక్తులు విడిచిపెట్టిన రెడ్ క్లాత్‌ను ఎప్పటికప్పుడు తీసేస్తూ పరిశుభ్రంగా నిర్వహణ పకా ్బగా జరిగేటట్లు చూసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోక్వల్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం,ఇతర ఇంజనీరింగ్ అధికారులు,సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసినఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**తిరువూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు భాగంగా మండలానికి ఐదు కోట్లు చొప్పున సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు ఏర్పాటు చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం నడుము



బిగించిందని, దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం కింద రాష్ట్రం మొత్తం 4500 కోట్లు మంజూరు చేసింది. విస్సనపేట మండలానికి-5కోట్లు, ఎ కొండూరు మండలానికి-5కోట్లు, తిరువూరు మండలానికి-5కోట్లు, గంపలగూడెం మండలానికి -5కోట్లు చొప్పున మొత్తం 20కోట్లు తిరువూరు నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. పిట్టలవారి గూడెం ఎత్తిపోతల పథకాన్ని అతి త్వరలో పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానని, త్వరలో పేదలకు పక్కా ఇళ్లు పెన్షన్‌లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు.

## టొయోటా నుండి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్

**గుంటూరు, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను పరిచయం చేస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రతినిధులు ప్రకటించారు. 2022లో విడుదలైనప్పటినుండి అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో, అత్యాధునిక సాంకేతికతతో, డైనమిక్‌పనితీరుతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానం పొందిన టొయోటా ఈ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌తో జెన్యూన్ యాక్సెసరీస్ ప్యాకేజ్‌లు ఈనెల 31 వరకు దేశంలోని డీలర్స్ వద్ద రు.50,817ల విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజ్‌ను కస్టమర్లకు అందిస్తామన్నారు.

## ఈనెల 15నుండి హ్యుండయ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్

**గుంటూరు, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** ఈనెల 15న హుండయ్ మోటార్ ఇండియా తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. యాంకర్ ఇన్వెస్టింగ్ బిడ్డింగ్ తేదీ దానికి ఒకపనిరోజు ముందున 14న వుంటుందన్నారు. బిడ్, ఆఫర్ ముగింపు ఈనెల 17న వుంటుందన్నారు. క్రిసెల్ నివేదిక ప్రకారం సిఐ 2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఓఈఎంగా వున్న హుండయ్ మోటార్‌గ్రూప్‌లో హుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భాగమన్నారు. ఐపిఓకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రు.1,865 నుండి రు.1,965వరకు వుంటుందన్నారు. కనీసం ఏడు ఈక్విటిషేర్లకు, ఆ తర్వాత ఏడు ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి వుంటుందన్నారు. బిఎస్, ఎన్ఎస్ఇ లలో లిస్టింగ్ చేయబడతాయన్నారు.

## ఐడిఎఫ్ ఇండియా కన్వెన్షన్లో డేటా ఆధారిత పద్ధతి ఆవిష్కరణ

**విజయవాడ, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** ఒక ప్రైవేట్ లాభాపేక్ష లేని పరిశోధన సంస్థ అయిన ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఐడిఎఫ్) అన్ని ఆన్‌లైన్ గేమింగ్ ఫార్మట్లలో నైపుణ్యం యొక్క ప్రాముఖ్యాన్ని గణాంకపరంగా నిర్ణయించగల పరిణామాత్మక ఫ్రేమ్‌వర్క‌ను అందించే ఆన్‌లైన్ గేంలలో నైపుణ్యం యొక్క పాత్ర నమూనాపై ఒక నివేదికను ప్రచురించింది. అనుభవం ద్వారా నైపుణ్యం ఎలా సంపాదించబడుతుందో చివరికి ఆన్‌లైన్ గేమింగ్‌లో గెలుపును నిర్ణయిస్తుందో అర్థంచేసుకోడానికి సైద్ధాంతిక ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఇది మొదటిఅధ్యయనం, భారతీయ గేమింగ్ కన్వెన్షన్ 2024 పాలసీ రూపకర్తలు పరిశ్రమ వాటాదారులచే నివేదిక ప్రారంభించబడింది.

# రాష్ట్ర అభివృద్ధే తెదేపా మేనిఫెస్టో : ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):** రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం మండలంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ అధికారం చేపట్టిన కొద్ది నెల్లోనే రాష్ట్ర అభివృద్ధికి చేయాల్సిన పనులపై ముందడుగు వేసిందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను చక్కదిద్దుకోవడానికి సమయం పడుతుందని, వైకాపా ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి అహర్నిశలు కృషి చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుకు ప్రజలు ప్రభుత్వానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామీణ



ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో వచ్చే ఏడాది జనవరి నుంచి అన్ని కాలనీల్లో సీసీ రోడ్లను, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గడచిన అయిదు సంవత్సరాల ప్రభుత్వంలో పనులు చేయకుండానే నిధులను అడ్డగోలుగా తమ ఖాతాల్లో జమ చేసుకున్నారని, వాటి లెక్కలను త్వరలోనే తేలుస్తామని హెచ్చరించారు. తన నియోజకవర్గంలో చేయాల్సిన పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు ప్రశాంతతకు భంగం కలగకుండా గ్రామీణ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పే విధంగా ఉండాల న్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల పాపిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 19న ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మెగా జాబ్‌మేళా : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, అక్టోబర్14, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని చిలకలూరిపేట పట్టణం, నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట మండలాలలోని విద్యార్ధులు, యువతకోసం ఈనెల 19వ తేదిన పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 30కి పైగా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేసి 1000 మందికిపైగా యువతకు ఉద్యోగాలు ఇవ్వనున్నారు. 2016-24 మధ్య 10వతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బి టెక్, యంటెక్, అన్ని డిగ్రి, పిజి, ఫార్మా కోర్సులు చేసినవారంతా అర్హులేనని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యవత వినియోగించుకోవలసినదిగా ఆయన కోరారు.

## ఐసిఐసిఐ బ్యాంక్‌లో జరిగిన కుంభకోణానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి : కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట, అక్టోబర్14, ప్రభాతవార్త:** బ్యాంక్ నిర్వహణకు అవసరమైన ఉద్యోగులను ఎంపికచేసుకున్న యాజమాన్యమే వారు చేసిన తప్పిదాలకు, అక్రమాలకు కూడా బాధ్యత వహించాలని, డిపాజిటర్‌కు సత్వర న్యాయం చేయాలని, నమ్మకంతో వారు దాచుకున్న డబ్బు, బంగారం తిరిగి ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ సోమవారం డిమాండ్ చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ బ్రాంచిల లో మూడింటిలో జరిగిన అక్రమాలలో మేనేజర్‌గా ఒకే వ్యక్తి ఉన్నారని, అంతే పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడానికి కొన్ని సంవత్సరాలు కాలం పట్టి ఉంటుందని అన్నారు. ఒక్కొక్క బ్రాంచిలో ఉద్యోగులు 2,3 సంవత్సరాలు పనిచేస్తారని, షుమారు ఐదు సంవత్సరాలనుంచి అక్రమాలు జరుగుతుంటే యాజమాన్యం నిద్రపోతుందా, లేక నిద్ర నటిస్తుందా అని ప్రశ్నించారు. సిఐడి విభాగం నిష్పాక్షిక, లోతైన విచారణ జరిపి దోషులను గుర్తించి శిక్షిస్తుందని, కానీ డిపాజిటర్లకు న్యాయం చేయవలసిన బాధ్యత బ్యాంక్ యాజమాన్యం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్‌గా ఉన్న సమయంలో అక్రమాలు



ప్రారంభమై సంవత్సరా లు గడిచిందని, ఈ సమయంలో బ్యాంక్ నిబందనల మేరకు ఏన్నోసార్లు ఆడిట్ జరిగి ఉంటుందని, ఇంత పెద్ద కుంభకోణం జరిగినా ఆడిట్ అధికారులు గుర్తించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సాంకేతిక పరమైన డిపాజిటర్ల ప్రశ్నలకు ఆడిటర్లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్మును రక్షణకోసం బ్యాంక్‌లో దాచుకుంటే దోచుకున్న తీరు చూస్తుంటే కంచే చేనును మేసినట్లు ఉందని అన్నారు. అతిపెద్ద బ్యాంక్ విశ్వసనీయతను దెబ్బతీసి అప్రతిష్టపాలు చేసిన ఈ కుంభకోణాన్ని వెలికితీసేందుకు సిఐడి అధికారులు లోతుగా అన్ని కోణాలలో విచారణ జరిపి బ్యాంక్ ఉద్యోగులేనా, వెనుక అదృశ్య శక్తులు ఏమైనా ఉన్నాయా అని తెల్చాలని, దోషులు ఎరరైన కఠినంగా శిక్షించాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నవంబర్6లోగా ఓటు నమోదు చేయించుకోవాలి

**చిలకలూరిపేట, అక్టోబర్14, ప్రభాతవార్త:** కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు 2025 మార్చి నెలలో జరుగనున్నాయి. దీనికి సంబందించి ప్రైవేటు పాఠశాలలో ప్రైవేటు



ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గ్రాడ్యుయేట్‌లందరూ నవంబర్ 6వ తేదీలోగా ఓటు హక్కుకోసం ధరఖాస్తు పూర్తిచేసి తహసిల్దార్ కార్యాలయంలో అందచేయాలని ప్రైవేట్ ఉపాధ్యాయుల, అధ్యాపకుల ఫోరం అధ్యక్షులు షేక్ జాఫర్ కోరారు. గతంలో ఉన్న ఓట్లన్నీ రద్దయ్యాయని, గ్రాడ్యుయేషన్‌కు సంబందించిన ఫారం 18 పూర్తిచేసి, ఫోటో, డిగ్రి సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్ నకలును జతచేసి వాటిపై గజిటెడ్ అధికారి సంతకం చేయించి తహసిల్దార్ కార్యాలయంలో అందచేయాలని ఆయన తెలిపారు.

## విషం సేవించి వ్యక్తి మృతి



నాదెండ్ల, అక్టోబర్14, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన షేక్ జానీబాషా(46) పక్షవాతంతో బాదపడుతున్నాడు. ఈ కారణంగా శుక్రవారం విషం సేవించాడు. గమనించిన కుటుంబసభ్యులు జానీబాషాను చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా శనివారం చికిత్సపొందుతూ జానీబాషా మరణించాడు. అయితే ఈ విషయాన్ని సోమవారం అతని భార్య షేక్ రషీదా నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది.

## బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** మేడికొండూరు మండలం, పేరేచర్ల రెండవ సచివాలయం పరిధిలోని కమ్యూనిటీహాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవెర్‌నెస్ పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో బ్యాంకింగ్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా సబ్సిడీలోన్‌లు, ముద్రాలోన్లు, భీమా పాలసీలు లాంటివి ఉపయోగించు




కొని అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ప్రతి తల్లి తన పిల్లల్ని మంచిగా చదివించడం కోసం ప్రభుత్వంలోని అనేక అవకాశాల్ని వాడుకొని కుటుంబ పరంగా, సమాజ పరంగా అభివృద్ధి పధంలో నడవాలని సూచించారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ కె.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, ఆ ఖాతానే మీ పొదుపుకు కారణమవుతుందనా న్నరు. ల్యాంప్ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న షేక్ బాజీ మాట్లాడుతూ ఏటిఎం సెంటర్లలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, మీ పిన్ నెంబర్‌ని ఇతరులెవ్వరికి చెప్పకూడదని, మోసపూరిత సైబర్ లింక్ ల ఎడల జా గ్రత్తగా ఉండాలన్నారు. డ్వాక్రా సిసి కరీముల్లా మాట్లాడుతూ వివిధ ఖాతాల గురించి, సిబిల్ స్కోర్ కలిగి ఉండాలంటే ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పేరేచర్ల యానిమేటర్లు పర్వీన్, దుర్గ, మల్లీశ్వరీ, సుధ, శ్రీదేవి, మహముద, వివిధ బ్యాంక్ ఖాతాదారులు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌కి 12మంది క్రీడాకారుల ఎంపిక

**గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్‌గుంటూరు జిల్లా కు చెందిన12మంది క్రీడాకారులు ఈనెల17నుంచి 19వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణాది రాష్ట్రాల అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్‌గుంటూరు జిల్లా చైర్మన్ జి.శేషయ్య, ఏఐసిసి కార్యదర్శి జి.ఉషారాణీలు అభినందించారు.

**ఎంపికైన క్రీడాకారుల వివరాలు :** ఏస్కె రోషన్, ఎం.కిషోర్, బి.నాగవిహారిక, జి.భావన, ఎస్కె హమీద్, రూపులిక పాత్ర ఎండి ఆసియా, విశోభిత పి.వెంకటసాయి చేతనశ్రీ.

## మండలంలో రూ.3.6 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం : ఎమ్మెల్యే జేబీఆర్

**వెల్దుర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రూ.3.6 కోట్ల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.60 లక్షలతో వెల్దుర్తి గ్రామంలోని బంగ్లా నుంచి గ్రామ కూడలి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి, 20 లక్షలతో నిర్మించే మండాది ఎస్టీ కాలనీ రోడ్డుకు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి నిధులతో రచ్చమల్లపాడుకు రూ.15 లక్షలు, శ్రీరాంపురం



తండా గ్రామానికి రూ.10 లక్షలు, బోదిలవీడుకు రూ.10 లక్షలు, కండ్లకుంట గ్రామానికి రూ.10 లక్షలు, కేపీ గూడేనికి రూ.19 లక్షలు, గొట్టిపాళ్ల గ్రామానికి రూ.20 లక్షలు, మరసపెంటకు రూ.10 లక్షలు, గంగలకుంటకు రూ.15 లక్షలు, హనుమాపురం తండాకు రూ.10 లక్షలు, శిరిగిరిపాడుకు రూ.10 లక్షలు, లోయపల్లికి రూ.17 లక్షలు, పిచ్చయ్యబావితండాకు రూ.10 లక్షలు, వెల్దుర్తి గ్రామానికి రూ.50 లక్షలు, ఉప్పలపాడుకు రూ.18 లక్షలు, మండాదికి రూ.20 లక్షలు, పట్లవీడు గ్రామానికి రూ.15 లక్షలు, ఎరబ్రాలేనికి రూ.10 లక్షలు వెరసి మొత్తం రూ.3.9 కోట్ల నిధులను వెచ్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు నిర్ణీత వ్యవధిలో ఈ రోడ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. అవినీతికి తావు లేకుండా పనులను పారదర్శకంగా చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ బి.విభీషణ, తెదేపా రాష్ట్ర యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, గుజ్జుల పాపిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివారెడ్డి, ఎంపీడీఓ ప్రసాదరావు, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వజ్రం నాయక్, పీఆర్ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.బాబునాయక్, పశువైద్యాధికారి సరిత, చిన్నపురెడ్డి అంకిరెడ్డి, పలువురు ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చేసి మహాత్ముని కల సాకారం చేస్తాం : ఎమ్మెల్యే జీ.వీ

**ఈపూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పిన జాతిపిత మహాత్మాగాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బోడిశంభునివారిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి సోమవారం శంకుస్థాపనలు చేశారు. రూ.10లక్షలతో సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణానికి, పశువుల సంరక్షణకు మినీ గోకులం పథకం



ద్వారా షెడ్లు నిర్మాణాలు చేసేందుకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ఐదేళ్ళ వైకాపా నిరంకుశ పాలనతో గ్రామపంచాయితీల్లో అభివృద్ధి కుంటుపడి అస్తవ్యస్తంగా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయితీలకు కొత్త ఊపిరి వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌లు గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు పరితపిస్తున్నారని చెప్పారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తుందన్నారు. గ్రామ సభలు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు గుర్తించి ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**అమృతలూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు విమర్శించారు. అమృతలూరు గ్రామంలో సోమవారం జరిగిన పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన



రూ.30లక్షల పనులకు ఎమ్మెల్యే ఆనందబాబు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో గత ప్రభుత్వం ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదని ఎద్దేవ చేశారు. సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, ఇన్‌చార్జీ డిఎల్‌పిఓ, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి కుమార్, మాజీ ఎంపిపి జి.పూర్ణకుమారి, నాయకులు కొత్తపల్లి రవీంద్రబాబు, బి.రామేశం, నార్ల శ్రీనివాసరావు, ఎ.బాబురావు, ఎ.ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉండవల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

**గుంటూరు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర-2047 దార్శనిక ప్రణాళిక తయారీలో భాగంగా వివిధ మండలాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్లో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీల్లో తాడేపల్లి మండలం ఉండవల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో 8వ తరగతి చదువుతున్న బాపట్ల సోమ సహస్ర వకృత్వ విభాగంలో తృతీయ బహుమతి సాధించి గుంటూరు జిల్లా



ఏపిసి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినిని, పోటీలకు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు షేక్ షాహిద్ ఆలీని జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ, తెనాలి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి.శాంతకుమారి, మండల విద్యాశాఖ అధికారి డి.నాగేశ్వరరావు, గుంటూరు రేంజ్ ఉర్దూ డిఐ ఎండి ఖాశీం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోకల ఆంజనేయులు, పాఠశాల విద్యాకమిటి సభ్యులు అభినందిస్తూ ముమ్ముందు మరిన్ని విజయాలు సాధించేదిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

## రేపల్లె నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ ధ్యేయం

**చెరుకుపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** రేపల్లె నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు తెదేపా నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. పల్లె పండుగలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి గ్రామ శివారు ఆదర్శనగర్ కాలనీకి సిమెంటురోడ్డు నిర్మాణానికి ముఖ్య అతిధిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి



గ్రామంలో రోడ్డు సమస్య లేకుండా అన్ని రోడ్లను అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికబద్దంగా నిర్మాణాలు చేపట్టినన్నారు. ఆదర్శ కాలనీకి ప్రస్తుతానికి 20లక్షల రూపాయ్ధలు నిధులు మంజూరు చేయడం జరిగిందని మిగిలిన రోడ్డు నిర్మాణాన్ని కూడా త్వరిగతిన నిధులు మంజూరు చేస్తామన్నారు. రోడ్డు నిర్మాణదారులు త్వరిగతిన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఆర్డీఓ ఎం.రామలక్ష్మి, ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని, తాహాశీల్దార్ సిహెచ్ పద్మావతి, డి ఇ బి.రామారావు, పంచాయితీ కార్యదర్శి విజయబాబు, మండలపార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఎంఆర్ కే మూర్తి, రాంబాబు, గ్రామ సర్పంచ్ దేవరకొండ వాణి, గోగినేని వసుధ, ఉప్పలపాటి, సొంటి సుబ్బయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నవలో సిసి రోడ్డుకు శంఖుస్థాపన

**యడ్లపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన గావించారు. తొలుత గ్రామంలో గ్రామ సభనిర్వహించి గతంలో గుర్తించిన పనులపై సమీక్షనిర్వహించారు. తదుపరి



ఎన్‌అర్‌జీఎస్ ద్వారా మంజూరు అయిన 20లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్, మైకుసెట్ వితరణ

**యడ్లపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు పదవీవిరమణ చేసిన పీఇటి కాటూరి కృష్ణన్ మరియు కుటుంబ సభ్యులు 30వేల రూపాయల విలువ కలిగిన ప్రింటర్, మైకుసెట్‌ను పాఠశాల హెచ్‌ఎమ్ ఎ వెంకటాద్రినాయుడుకు సోమవారం అందజేసారు.



ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మండలానికి రూ.2.30 కోట్లు నిధుల మంజూరు

**రెంటచింతల, అక్టోబరు 14 ప్రభాతవార్త:** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మండలంలోని 11 గ్రామాలకు రూ.2.30 కోట్లు విడుదలైనట్లు ఎంపీడీఓ కె.సరోజినిదేవి చెప్పారు. సోమవారం మల్లవరం, జెట్టిపాలెం గ్రామాల్లో రూ.30 లక్షల వ్యయమయ్యే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీఓ జయచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెన్ను



వెంకటేష్, తెదేపాకు చెందిన జి.శ్రీనివాసరెడ్డి, ప్రభురాజ్, మల్లయ్య, లింగయ్య, బాలునాయక్, మౌలాలి, ఎర్రయ్య, బాలయ్య, సెక్రటరీలు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్కీ ఛాన్స్ కొట్టేసిన తెదేపా నేతలు

**రెంటచింతల, అక్టోబరు 14 ప్రభాతవార్త:** గురజాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు సంబంధించి సోమవారం నరసరావుపేటలో నిర్వహించిన డ్రాలో రెంటచింతలకు సంబంధించి ఇద్దరు తెదేపా నేతలకే దక్కాయి. 94 షాపునకు సంబంధించి మూలి రాయపరెడ్డి తన కూతురైన గీతాంరెడ్డి, 95 షాపు గతంలో వైన్స్ నిర్వహణలో అనుభవం ఉన్న వెన్నా శ్రీనివాసరెడ్డికే దక్కింది. రెండు షాపులకు సంబంధించి 45 దాకా దరఖాస్తులొచ్చాయి.


## భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు నియామకం



**చిలకలూరిపేట, అక్టోబర్14, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ నోటరీగా పట్టణానికి చెందిన న్యాయవాది దాసరి చిట్టిబాబు మరోసారి నియమితులయ్యారు. చిట్టిబాబు 2029 అక్టోబర్ వరకు నోటరీగా పనిచేస్తారు. గతంలో అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదిగా పనిచేశారు. ప్రస్తుతం పలు బ్యాంకులను న్యాయసలహదారుగా పనిచేస్తున్నారు. వీరిని భారత ప్రభుత్వ నోటరీగా 2వసారి నియమించడం పట్ల పలువురు స్థానిక న్యాయవాదులు అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ పేదలకు న్యాయ సహాయం అందించడంతో పాటు నోటరీగా సేవలు అందించే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే జీవీ

**ఈపూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. సోమవారం మండలకేంద్రమైన ఈపూరు ఎంపిడివో కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు, అర్జీలు ఎమ్మెల్యే జీ.వీకి అందజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం, విశ్వాసం పెంచేందుకు ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. అక్కడికక్కడే పరిష్కరించతగ్గ సమస్యలు ఉంటే వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, వచ్చిని ప్రతీ అర్జీ నిర్ధిష్ట కాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మునిసిపల్ కమీషనర్ సుభాష్

**వినుకొండ, అక్టోబర్14, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న అధిక వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ సూచించారు. సోమవారం పట్టణంలోని పెద్ద మసీదు బజారు, కోటనాల్స బజారు తదితర ప్రాంతాల్లోని సైడు కాలువల్లోని పూడికను కార్మికులతో శుభ్రం చేయించారు. పట్టణ పరిధిలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 08646-273656 మున్సిపల్ కార్యాలయంకు సంప్రదించాలని చెప్పారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




**బాపట్ల, అక్టోబర్14,ప్రభాతవార్త:** అల్పపీడన ప్రభావం నేపధ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఒక ప్రకటనలో తెలిపారు.తీర ప్రాంత,లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు.మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళవద్దని అన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పెర్కొన్నారు..అత్యవసర పరిస్థితులలో ప్రజలకు సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్దంగా ఉందని తెలిపారు.బాపట్ల నియోజకవర్గంలో అనేక చోట్ల పిడుగుల ప్రభావం అధికంగా ఉన్న నేపధ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు.భారీ వర్షాలకు ఇబ్బందులు తలెత్తే ప్రాంతాలల్లో ప్రజలకు సహాయక చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని అన్నారు.నిరంతరం అధికరుల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు.ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి సురక్షిత ప్రాంతాలు దాటి బయటకు రావద్దని అన్నారు.అన్ని విధాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడించారు.

# సత్తెనపల్లిలో పల్లె పండుగ

**సత్తెనపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ఈ కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కన్నా తెలిపారు.



ఐదేళ్ళ పాటు వైకాపా విధ్వాంస పాలన సాగిందన్నారు. గ్రామ సభలలో ఆమోదించిన పనులకు సంబంధించి కార్యక్రమాలు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. కట్టావారిపాలెంలో రూ.15 లక్షలతో, కంటెపూడి గ్రామంలో రూ.20 లక్షలతో, భీమవరం గ్రామంలో రూ.8 లక్షలతో అంతర్గత సి.సి.డ్రైన్లు, మెటల్ రోడ్లకు శంఖుస్థాపన చేయడం జరిగిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 16నుంచి మండలంలో పల్లెపండుగ : ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు



**పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర రావు తెలిపారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 16వ తేదీ ఉదయం 9గంటలకు జూపూడి, 9.45గంటలకు పచ్చలతాడిపర్రు, 10.30గంటల కు గోళ్ళమూడిపాడు, 17న ఉదయం 9గంటలకు తాళ్ళపాలెం, 9.45కు ఆరెమండ, 10.30కు గాయంవారిపాలెం, 11.15గంటలకు దండమూడి, 18న ఉదయం 8గంటలకు మామిళ్ళపల్లి, 8.45గంటలకు వెల్లలూరు, 9.30గంటలకు బ్రాహ్మణకోడూరు, 10,15గంటలకు మునిపల్లె, 11గంటలకు దొప్పలపూడి, 11.45గం లలకు మన్నవ గ్రామాల్లో జరుగు తుందన్నారు. ఈ గ్రామాలలో జరిగే కార్యక్ర మాల్లో ఎమ్మెల్యే ధూళి పాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొంటారని చెప్పారు. 19వ తేదీ 8గంటలకు ములుకుదురు, 9.15కి మాచవరం, 10గంటలకు నందూరు, 10.45కి వల్లభరావు పాలెం, 11.30కి ఉప్పరపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొంటారని చెప్పారు. 20వ తేదీన 9గంటలకు సీతారామపురం, 9.45కి పెదపాలెం, 10గంటలకు కొండముది, 11గంటలకు జడవల్లి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తారని ఎంపిడిఓ తెలిపారు.

# సాయిబాబు మరణం తీరనిలోటు

## -మానవ హక్కుల వేదిక కన్వీనర్ జిఎస్ రాయెల్

**పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త:** మానవ హక్కుల ఉద్యమనాయకుడు, ఆదివాసీ హక్కుల నాయకుడు ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబు మృతి ఉద్యమాలకు తీరనిలోటని మానవ హక్కుల వేదిక



కన్వీనర్ జిఎస్ రాయెల్ అన్నారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో సోమవారం సాయిబాబు మృతికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయెల్ మాట్లాడుతూ సాయి బాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. హక్కుల ఉద్యమ కర్తగా ఊపా లాంటి నల్లచట్టాలు రద్దు ఆయన చేసిన కృషికి నిదర్శనమన్నారు. సాయిబాబు మృతికి రాజ్యం యొక్క నిర్బంధమే కారణమని అందుకు రాజ్యం బాధ్యత వహించాలని ప్రజా సంఘాలన్నీ ఏక కంఠంతో డిమాండ్ చేస్తున్నాయన్నారు. తొలుత సాయిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ఆకురాతి మురళీకృష్ణ జిఎన్ సాయిబాబుతో తనకున్న అను బంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఏది ఏమైనప్పటికీ మంచి ఉద్యమ నాయకుడిని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ నాయకులు పొందుగల మస్తాన్‌రావు, తోడేటి శ్రీనివాస్, కిషోర్, ప్రజానాట్యమండలి నాయకుడు కొప్పుల విజయకుమార్, గుడిసె వాసుల సంఘం నాయకుడు బొలగాని వెంకటేశ్వర్లు, హక్కుల కార్యకర్తలు, న్యాయ వాదులు తమకం ఆనంద్, బేతాళ ప్రకాశరావు, మూకిరి సునీల్, షేక్ సుబాని ప్రసంగించారు.

# బుగ్గవాగు రిజర్వాయర్‌లో యువకుని మృతదేహం లభ్యం

**దుర్గి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** ఆత్మకూరు చేపకాలనీ సమీపంలో బుగ్గవాగు రిజార్వాయర్‌లో



యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. మృతుని జేబులో సెల్‌ఫోన్ ఆధారంగా మృతుని వివరాలు గుర్తించారు. మాచర్లకు చెందిన వేమునూరి వెంకటేశ్వర్లు (38)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గత వారంరోజుల క్రితం వెంకటేశ్వర్లు ఇంటినుంచి వెళ్లాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లుగా గుర్తించారు. మృతదేహం బాగా చీకి ఉండటంతో సంఘటనా స్థలంలోనే మాచర్ల వైద్యులు శవపంచానామ చేశారు. బంధువుల ఫిరా ్యదు మేరకు దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పేద కుటుంబానికి ప్రజా సంఘాలు ఆర్థిక చేయూత

**నకరికల్లు, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు ప్రజా సంఘాల నాయకులు ఆర్థిక చేయూతను అందించారు. ఆదివారం వివరాలను అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి, బి.నాగేశ్వరరావు, ఉదయగిరి అంజలి, ఎం.సత్యనారాయణ, ఎన్.బ్రహ్మయ్య, ఎంఐఎం నాయకులు



మస్తాన్‌వలి, గుత్తికొండ లక్ష్మి, నాగవరపు ప్రసాద్ తెలియజేశారు. ఈ నెల 5వతేదీన పేద కుటుంబానికి చెందిన రజకులు ఎ.కోటేశ్వరమ్మ కనుమూయడం జరిగిందన్నారు. ఏ ఆధారం లేనటువంటి వారి కుమార్తె వెలినీడు బుల్లెమ్మాయికి సహాయం చేయడం జరిగిందన్నారు. ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, ఐరన్ మంచం, గ్యాస్ అందించడం జరిగిందన్నారు. రజక ఐక్యవేదికతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి సహకారం అందించారని ఉదయగిరి వెంకటస్వామి తెలియజేశారు.

# వైకాపా నేతలు విచారణకు సహకరించక పొంతనలేని సమాధానాలు : మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు



మంగళగిరి,అక్టోబర్ 14,ప్రభాతవార్త : టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డ నిందితులను విచారించగా గతంలో అడిగిన ప్రశ్నలకు ప్రస్తుతం ఇస్తున్న సమాధానం పొంతనలేదని సిఐ శ్రీనివాసరావు వెల్లడించారు.సిసి పుటేజ్‌లో ఉన్న నిందితులను గుర్తించి సాక్ష్యాధారాలతో వారిపై కేసు నమోదు చేశామని వివరించారు. తాడేపల్లి టిడిపి రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డ వైసీపీ కి చెందిన నాయకులు తలసరి రఘురామ్ లేళ్ళ అప్పిరెడ్డి,దేవినేని అభిలాష్‌ను తిరిగి విచారించేందుకు నోటీసులు జారీ చేయడంతో సోమవారం మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌కు అధికారులు ముందు నిందితులు హాజరైనట్లు సిఐ శ్రీనివాసరావు తెలియజేశారు. నిందితులను రెండు గంటల పాటు విచారించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డ వైసిపీ నాయకుల అనుచరులను విచారించగా మాకు వచ్చిన సమాచారం మేరకు నాయకులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం ఇస్తూ విచారణకు సహకరించటం లేదన్నారు.కేసుకు సంబంధించి కీలకమైన ఆధారాలు గతంలో వాడిన సెల్‌ఫోన్ ప్రస్తుతం వాడుతున్న సెల్‌ఫోన్స్ ఆధారాలు కోరగా ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్లు చెప్పారు.నిందితులు అడిగిన ప్రశ్నకు విరుద్ధమైన సమాధానం చెబుతూ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పోలీసులు దర్యాప్తు సక్రమంగా సాగుతుందన్నారు. టిడిపి కార్యాలయంపై దాడికి సంబంధించి 120మందికి గాను 128మందిని అరెసు ్ట చేసి విచారించినట్లు తెలియజేశారు. ఇప్పటివరకు జరిగిన విచారణలో నిందితుల వద్ద నుండి సరైన సమాచారం అందలేదని తిరిగి నిందితులను విచారించాల్సి న అవసరం ఉందన్నారు.

# జాతరను తలపించిన మద్యంషాపుల డ్రా

## - జిల్లాలో 129షాపులకు 2638 దరఖాస్తులకు డ్రా

**నరసరావుపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో మద్యం షాపులకు నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం తిరునాళ్ళను తలపించింది. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ప్రత్యేక పర్యవేక్షణలో పట్టణంలోని టౌన్‌హాల్లో డ్రాను ఎక్సైజ్ అధికారులు నిర్వహించారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్‌శాఖ ప్రత్యేక బందోబస్తు నిర్వహించింది.




మొత్తం 129 షాపులకు డ్రాను అధికారులు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన డ్రా ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. కాగా 129షాపులకు 2638 దరఖాస్తులు అధికారులు అందాయి. ఈ దరఖాస్తుల ద్వారా రూ.52.76 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. లాటరీ ప్రక్రియలో నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలో ఉన్న 7మద్యం షాపులను డ్రాలో కోటేశ్వరరావు, అమరలింగేశ్వరరావు, రంగారావు, బ్రహ్మయ్య, ఖాసిం సైదులు, వేణు, రాధ దక్కించుకున్నారు. రూరల్‌కి సంబంధించి 10షాపులను శివకోటేశ్వరరావు, రాఘవయ్య, పి కిరణ్‌కుమార్, లలిత్ చౌదరి, ఐ నాగేశ్వరరావు, నల్లబోతుల సైదారావు, రాధ, చంద్రశేఖర్‌రెడ్డి, మరో షాపును చంద్రశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌లు దక్కించుకున్నారు. కాగా డిఎస్పీ కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌తో పాటు బందోబస్తును పోలీస్‌లు నిర్వహించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

**సత్తెనపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని వేద కళాశాల, కాకతీయ కళ్యాణ మండపంలో సోమవారం ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.




ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ విద్యావంతులు, మేధావులు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓటు నమోదు కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించాలన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ సభ్యత్వాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా మాట్లాడుతూ వ్యవస్థలను గత వైకాపా ప్రభుత్వం కలుషితం చేసిందన్నారు. మద్యం వరదలై పారిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. నూతన ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు మంచి చేస్తుందని ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెంకటాయపాలెం అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన సూపర్‌వైజర్

**బెల్లంకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఎస్.టి.కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం బెల్లంకొండ మండల సూపర్‌వైజర్ వనిజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పసిపిల్లలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టిక ఆహారంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. బాలింతలు, అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పంపిణీ



చేయాల్సిన పప్పు నూనె, గుడ్లు పంపిణీ చేసినట్లు మెనూ ప్రకారం రికార్డు మెయింటెనెన్స్ చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధికంగా ఉన్న గిరిజన తండాలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# సూపరింటెండెంట్‌గా రాజా రమేష్ మోహన్



**పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయ పర్యవేక్షకులు (సూపరింటెండెంట్)గా కుంచకర రాజా రమేష్ మోహన్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా ఫిరంగిపురం తహశీల్దార్ కార్యాలయం లో పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయన గతంలో వేమూరు, రేపల్లె, గుంటూరు కలెక్టర్ కార్యాలయం, చిలకలూరిపేట మండలాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మోహన్ మాట్లాడుతూ కార్యాలయాని కి వివిధ పనులవచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉండి వారి సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు కూడా వారి సమస్యలను నేరుగా తమకు చెప్పుకోవచ్చన్నారు. నిబంధనల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఇక్కడ ఇప్పటి వరకు పనిచేసిన ఇసుకపల్లి ప్రశాంతి దుగ్గిరాల మండలం రీసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు.

# మహిళ పై హత్యాయత్నం



**సత్తెనపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** మహిళ పై హత్యాయత్నం సంఘటన చోటు చేసుకుంది. వివరాలను బాధితురాలు రావినూతల కరుణమ్మ ఫిర్యాదులో తెలియజేసింది. తనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపింది. పట్టణంలోని 2వ వార్డు 16వ లైన్‌కు చెందిన పూర్ణ అనే వ్యక్తితో రెండు సంవత్సరాల నుండి తన కుమార్తెకు పరిచయం ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోన తనపై దాడి జరిగిందన్నారు. తన కుమార్తె కనిపించడం లేదని నిందితుడు పూర్ణ రాడ్డుతో దాడి చేశాడని బాధితురాలు పేర్కొంది. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బాధితురాలు కరుణమ్మ చికిత్స పొందుతుంది.

# రూ.35లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**దుర్గి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** పల్లెపండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా సోమవారం ఓబులేశునిపల్లె, రాజానగర్, గ్రామ పంచాయితీలలో రూ.35లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. జాతీయ, గ్రామీణ ఉపాధిహామి పథకం నిధులతో సిసి డ్రైన్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఓబులేశునిపల్లెలో రూ.15లక్షలు, రాజానగర్, గజాపురంలో రూ.20లక్షలతో రోడ్ల నిర్మాణానికి



స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరిసునీతాసాయిశంకర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఎవో శివ ప్రసాద్, రాజానగర్ సర ్పంచ్ జక్కా రమేష్, ఎపివో గంగనబోయిన చిన్నవెంకటేశ్వర్లు, పిఆర్‌ఏఈ హనుమంతరావు, ఉన్నం మహేష్, పసుమర్తి వెంకటేశ్వర్లు(బుజ్జి), యన్ఆర్ఈజియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారై హాస్పటల్‌లో వృద్ధునికి అరుదైన శస్త్ర చికిత్స


**తాడేపల్లి,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** గత నెల 30న తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 75ఏండ్ల వృద్ధునికి అత్యాధునిక ప్రక్రియ ద్వారా గుండె రక్తనాళాల్లోని కాల్షియం సమర్ధవంతంగా తొలగించి స్టంట్ అమర్చడం జరిగిందని వైద్యులు తెలిపారు.ఆర్బిటల్ అథెరెక్టమి నిర్వహించి కాల్షిం మోడిఫికేషన్ చేయడం జరిగింది.గుండెల్లోని మూడు రక్తనాళాల్లో జబ్బు తీవ్రత అధికంగా ఉండడంతో కరోనరీ ఆర్టరీ




బైపాస్ గ్రాఫ్టింగ్ చేయించుకోవాలని మొదట సూచించినా,చాకచక్యంతో వ్యవహరించి ఈ అధునాత సాంకేతికతతో సిఏబిజికి బదులుగా విజయవంతంగా స్టెంటింగ్ ప్రక్రియ జరిగిందన్నారు.కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ జన్ సతీష్ మార్గదర్శకత్వంలో డాక్టర్ కృష్ణప్రసాద్ మరియు డాక్టర్ తిరుపతిరావు కాంప్లెక్స్ ఇంటర్వెన్షన్ విజయవంతంగా నిర్వహించారు.ఇలాంటి క్లిష్టతరమైన మరియు అధునాతన వైద్య విధానాలు ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఈ అధునాతన చికిత్సలు చాలా తక్కువ లేదా ఖర్చు లేకుండా అందించబడతాయని,అత్యాధునిక సంరక్షణ అందరికీ అందుబాటులో ఉంచుతున్న ఎన్ఆర్ఐ మేనేజ్‌మెంట్ కృషిని రోగులు మరియు వారి కుటుంబీకులు కొనియాడారు.

# ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా జొన్నాదుల బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**మంగళగిరి,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** స్థానిక టిడిపి కార్యాలయంలో డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో జిల్లా టిడిపి పద్మశాలీయ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ



జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను బాలకృష్ణ కట్ చేశారు.పలువురు దేశం తమ్ముళ్ళు బాలకృష్ణను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జొన్నాదుల బాలకృష్ణ మంగళగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం వద్ద యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు,వాకా మాధవరావు,అన్నం నాగబాబు,గోసాల రాఘవ,చిమట కోటేశ్వరరావు,జంజనం వెంకట సుబ్బారావు,నందం బాబురావు,ఆకురాతి లక్ష్మణ్,బిట్రా నాగరాజు సుబ్రహ్మణ ్యం,గుంటి నాగరాజు వెనిగళ్ళ నవీన్,దామర్ల కోటేశ్వరరావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వీయ గృహ నిర్భంధన

**గుంటూరు విద్య,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** ఆదర్శ మహిళా మండలి ఆధ్వర్యంలో వికాస్‌నగర్‌లోని 1/1రోడ్డులోని గృహంలో స్వీయ గృహనిర్భందన ఆమరణ నిరాహారదీక్షకు పలువురు మహిళలు కూర్చున్నారు.వైసీపీ గుండాల అరాచకాన్ని అరికట్టండని,న్యాయం చేయండి అని నినదిస్తూ ఆయా మహిళలు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు.గుంటూరు రూరల్ మండలం స్వర్ణభారతి నగర్,తులసీ నగర్,స్వరా ్ణంధ్ర నగర్,జన్మభూమి నగర్‌లలో వైసీపీ గూండాలు గత 5సంవత్స రాలు చేసిన,ప్రస్తుతం చేస్తున్న భూ కబ్జాల గురించి అమాయ



కులైన వారిని కొట్టి బెదిరించి లాక్కున్న ప్లాట్లు గురించి,రెవెన్యూ పోలీస్ అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం శూన్యమని ఆ మహిళలు వాపోయారు.ఈ విషయమై గత నెలలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలసి అర్జీ సమర్పించగా తక్షణమే చర్యలు తీసుకోమని అధికారులను ఆయన ఆదేశించారని మహిళలు పేర్కొన్నారు.గూండాలకు ఈ విషయం తెలిసి వారి మీద సీఎంకి ఫిర్యాదుచేశామని కోపంతో ఈనెల 10న ఆటోలో ప్రయాణిస్తున్న ఆదర్శ మహిళా మండలి సభ్యుల మీద దాడి చేశారని ఆరోపించారు.అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దానికి నిరసనగానే ఈ స్వీయ గృహ నిర్భందన దీక్ష చేస్తున్నామని ఆదర్శ మమిళా అధ్యక్షురాలు కోపూరి శ్రీలక్ష్మీ తెలిపారు.

# పురుగుమందుల నిల్వలపై అధికారుల తనిఖీలు

**సత్తెనపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని వడ్డవల్లి ప్రాంతంలో ఒక గోడౌన్ నందు



అనధికారికంగా పురుగుమందులు నిల్వ చేశారన్న సమాచారం మేరకు వ్యవసాయ అధికారులు దాడులు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.శ్రీధర్‌రెడ్డి, విఆర్ఓ అనీల్ తనిఖీలను నిర్వహించారు. గోడౌన్ యజమానిని ఎవరికి అద్దెకు ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. పురుగుమందులు ఎవరిని అని విచారించారు. పట్టణంలోని శివశంకర ఫర్టిలైజర్స్ షాపుకు చెందినవిగా యజమాని తెలిపారు. పురుగుమందుల లైసెన్స్ కాపీని గోడౌన్ అడ్రస్‌కు జతపరచలేదని అధికారులు తెలిపారు. పురుగుమందుల మొత్తం విలువ రూ.5,85,240లు ఉంటాయని, వీటిని సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పొన్నూరు సబ్ డివిజన్‌లోమద్యం షాపుల కేటాయింపు పూర్తి


## -ఎక్సైజ్ సిఐ మేడికొండ రమేష్



**పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త:** పొన్నూరు ఎక్సైజ్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ఎక్సైజ్ సిఐ మేడికొండ రమేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసిన వివరాలను ఆయన వెల్లడించారు. పొన్నూరు పరిధిలో పొన్నూరు పట్టణం, రూరల్, కాకుమాను, పెదనందిపాడు మండలాలున్నాయన్నారు. పట్టణ పరిధిలో యాదగిరి అన్నెబోయిన, రాకేష్ ఎమినేని, బండ్ల అంకమ్మ చౌదరి, ఉడుతా మధు ప్రభు కుమార్‌లు పొందారన్నారు. పొన్నూరు రూరల్ పరిధిలో పొన్నం కూర్మరావు, రాయుడు హేమంత్‌కుమార్, శ్రీకాంత్ ఇక్కుర్తి కైవసం చేసుకొన్నట్లు చెప్పారు. కాకుమాను మండల పరిధిలో దామచర్ల వరప్రసాద్, సబ్బినేని మోహన్‌కృష్ణ, పెదనందిపాడు మండలంలో మూల్పూరి హరిబాబు, శృంగారపు భవాని, మదమంచి రాజశేఖరరావులకు లాటరీ పద్ధతిలో షాపులను కేటాయింపు చేయడం జరిగిందన్నారు.

# పల్లె పండుగ- పంచాయితీ వారోత్సవాలను జయప్రదం చేయాలి : బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల,అక్టోబర్14,ప్రభాతవార్త:** పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. స్దానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలపై జిల్లా,మండల,గ్రామస్ధాయి అధికారులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు విస్తృతమైన ప్రచారం చేయాలని అన్నారు.జిల్లాలో రూ.88కోట్లు నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పంచాయితీ శాఖ ద్వారా కొన్ని పనులు జరుగుతుండగా మరికొన్ని పనులు జాతీయ ఉపాధి హామి పథకం




నిధులతో నిర్వహిస్తున్నట్లు వివరించారు.స్మశాన వాటికలు,మురికి కాల్వలు,సిసి రోడ్డు,వసతి గృహాల,పాఠశాలల ప్రహరీ గోడలు నిర్మిస్తున్నట్లు వివరించారు.ఏయే గ్రామాల్లో ఏఏ పనులు చేపట్టారో అనే అంశాలపై ప్రచార బోర్డుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను ఉంచాలన్నారు. భూమి పూజ చేసిన తదుపరి కార్యక్రమం ఫోటోలను సంబంధిత యాప్‌లో నిక్షేప్తం చేయాలన్నారు.454 గ్రామ పంచాయితీలు ఉండగా ప్రతి పంచాయితీలో నిర్వహించే కార్యక్రమాలను జియో ట్యాగింగ్ చేయాలన్నారు.ప్రజా ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాలలో విధిగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. వారోత్సవాలు జయప్రదంగా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మీ,పిఆర్ ఎస్ఈ హరేరామకృష్ణ డిపివో పాల్గొన్నారు.

## వరదలతో శిథిలమై ప్రమాదకరంగా మారిన రోడ్లగుంటలను పూడ్చాలి

**జగ్గయ్యపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో శిథిలమై ప్రమాదకరంగా మారిన రోడ్ల వద్ద ఏర్పడిన గుంటలను పూడ్చాలని సిపిఎం నేతలు సోమవారం ఆందోళన చేపట్టారు. జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ సమీపంలో జగ్గయ్యపేటకు పోవు మార్గంలో గల పెద్ద మోరీ వద్ద ఏర్పడిన భారీ గోతులనుతక్షణమే పూడ్చాలని, రోడ్ల మరమత్తు పనులు యుద్ధప్రాతిపదికన మొదలుపెట్టాలని సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి డిమాండ్ చేశారు. పార్టీ నేతలతో కలిసి ఆమె దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. అనంతరం



మీడియాతో మాట్లాడుతూ వరదల వలన పంటలు, ఆస్తులు, భూమి కోతలతో తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పల్లె పండుగ కార్యక్రమం నిమిత్తం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి విచ్చేసిన ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌ను కలుసుకున్న సిపిఎం బృందం రోడ్లు, గుంటలు, డ్రైన్లు, కోతులు, కుక్కల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి సత్వరమే అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టేలా చూడాలని కోరారు. ఇందుకు ఎంఎల్ఏ సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం బృంద నేతలు కోట కృష్ణ, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్‌మియా, కోట రవికుమార్, షేక్ బడేమియా, బాలు, కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాఖ్య పాలన పారదర్శకంగా ఉంటేనే సత్ఫలితాలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 14 : ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణ సమాఖ్య పాలన పారదర్శకంగా ఉంటేనే సత్ఫలితాలు వస్తాయని, నాయకత్వ పటిమతో ప్రగతి సాధ్యమవుతుందని స్టేట్ రిసోర్స్‌పర్సన్, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు అన్నారు. ఇటీవల ఎన్నికైన పట్టణ సమాఖ్య కార్యవర్గ సభ్యులు కర్లపాటి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకోగా శ్రీనివాస్ వారికి పలు సూచనలందించారు. పరిపాలనలో



జవాబుదారితనం ఉండాలని, ప్రభుత్వ లక్ష్యాలపట్ల అవగాహన ఉంటేనే ఇది సాధ్యమవుతుందని శ్రీనివాస్ అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారాన్ని తమ సంస్థ అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు షేక్ నజీమూన్, కార్యదర్శి గోనెల పద్మ, కోశాధికారి పద్మ,టిఎల్ఎఫ్ రిసోర్స్‌పర్సన్ లావణ్య, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మత సామరస్యం హిందూ ముస్లీంల ఐక్యతకు అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గా ప్రతీక

### - ఈ నెల 16 నుండి 18వరకు ఉర్సు


**ఎ కొండూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** మత సామరస్యానికి హిందూ ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా గత 65ఏళ్లుగా నిలుస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె బాగ్దాద్ షరీఫ్‌లో ఈ నెల 16, 17, 18 తేదీల్లో నిరతాన్నదాత నఖీబుల్ ఔలియా బాబా సూఫీ ఖ్వాజా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ ఔలియా (ర.అ) వారి తృతీయ ఉర్సు ముందు రోజుల మహా వేడుక, అనుదినం అనుక్షణం అవిరామంగా బాబా అతావారి పేర ఆహార మహా సమారాధన కులమతాలకతీతంగా వేలాది మందికి మహాయజ్ఞంలా నిర్వహిస్తున్నట్లు అతావుల్లా బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆదివారం మీడియాకు తెలిపారు. ఈ ఉర్సు మహోత్సవంలో భారతదేశం నలుమూలల నుండి వేలాదిగా అతావుల్లా బాబా వారి భక్తులు పాల్గొంటారని వారికి ఈ దర్బార్ అండ్ దర్గాలో అన్ని వసతి ఏర్పాట్లు ఇంకా ఇతర సౌకర్యాలు సమకూర్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. శాంతి మత సామరస్యం, లౌకికవాదం, సెక్యులరిజం ప్రేమతత్వం స్నేహసౌభ్రాతృత్వంతో దేశ సమైక్యత సమగ్రత లౌకికవాదం పునాదులపై సూఫీయిజం మహోన్నత ఆదర్శమని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ తెలిపారు.

## ఆధ్యాత్మిక సంఘ సేవా కార్యక్రమాలకు తనవంతు సాయమందిస్తా :ఎన్నారై బొప్పన మహీనాద్

**ఎ కొండూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో రామదూత దసరా ఉత్సవ కమిటీ పంజా సెంటర్‌లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా ఉత్సాహభరితంగా శోభాయమానంగా సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరింపచేశారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రుడు ఎన్ఆర్ఐ (లండన్) బొప్పన మహీనాద్ చౌదరి ఈ దసరా పండుగ బతుకమ్మ పండుగ కోలాటం లాంటి సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలకు కనకదుర్గమ్మ వారి లడ్డు ప్రసాదంతో పాటు అమ్మవారి చీరలు గాజులు పసుపుకుంకుమలు మహిళలకు తన మిత్రుల ద్వారా అందించడంతో పాటు ఒక్కో కమిటీకి రూ.15వేలు విరాళాలను నగదు రూపంలో అందించి తన భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నారై మహీనాద్ చౌదరి చరవాణి ద్వారా మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎక్కడ ఉన్నా చీమలపాడు గ్రామ ప్రజల గురించి, గ్రామాభివృద్ధి గురించి ఆలోచిస్తానని గ్రామాభివృద్ధి ప్రతి ఆధ్యాత్మిక సంఘసేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు ఎన్నారై మహీనాధ్ చౌదరి భరసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మరీదు జమలయ్య, అన్నె రవి, మోర్ల తిరుపతిరావు, ఎస్‌కె బాజి, బెజవాడ పూర్ణ, మేకల రామారావు, బి గోవిందు, నాగార్జున, కరీముల్లా, సుభాని టైలర్ హుస్సేన్‌బాబు, ఎస్ నరసింహారావు, పాగాల అంజి గ్రామ పెద్దలు, టీమ్ మహీనాధ్ బృందం పాల్గొన్నారు. మహీనాద్‌చౌదరి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## మానవ హక్కుల యోధునికి నివాళి

**మైలవరం, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ప్రజాకవి మేధావి ప్రఖ్యాత మానవ హక్కుల యోధుడు జిఎన్ సాయిబాబుకు మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం ఉదయం అసోసియేషన్ హాల్లో సీనియర్ న్యాయవాదులు పివి శేషగిరిరావు, పజ్జూరు రామకృష్ణపూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు ప్రసంగిస్తూ ప్రొఫెసర్ సాయిబాబాను ఉపా చట్టం కింద అరెస్ట్ చేసి 9 సంవత్సరాలు ఎటువంటి బెయిలు లేకుండా నిర్బంధించడం చాలా



దారుణమని, వారితల్లి మరణించిన చూసుకోడానికి అవకాశం ఇవ్వకుండా, ఆయనకు జైల్లో వికలాంగులైన సాయిబాబుకు ఎటువంటి వైద్యము అందించకుండా మరింత కుంగదీసి సుమారు తొమ్మిది నెలల క్రితం విడుదల చేశారు. ఆయన ఆరోగ్యం క్షీణించి మొన్న అకాల మరణం చెందడం వారి ఉద్యమ దీక్షకు న్యాయవాదులు సంఘీభావం ఉంటుందని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎడి ప్రసాద్ విటి కిషోర్, కమిటీ మానవ హక్కుల కన్వీనర్ రావూరి రమేష్ బాబు న్యాయవాదులు ఎస్‌వికె సత్యనారాయణరావు, బుద్దవరపు వెంకటరావు, మధు ఆంజనేయులు, జి శ్రీనివాసరావు, ఎం శరత్‌బాబు, ఎం తనూజ్ తదితరులు నివాళులర్పించారు.

### విజయవాడలో ఏపి భారతీయ ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో

## ఘనంగా ప్రమాణాల దినోత్సవం

**విజయవాడ, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు గల వస్తువులను అందుబాటులోకి తీసుకురావడమే భారతీయ ప్రమాణాల బ్యూరో ఉద్దేశమని భారతీయ ప్రమాణాల విజయవాడ కార్యాలయం హెడ్ సీనియర్ డైరెక్టర్ అండ్ సైంటిస్ట్ ఎంఏజె వినోద్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో హయత్ హోటల్లో నిర్వహించిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువు కొనుగోలులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వున్నాయా లేదా అన్న విషయం వినియోగదారులు సరిచూసుకోవాలన్నారు. బిస్ కేర్ యాప్ ని విధిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. నాణ్యతా లోపాలు కనిపిస్తే ఆయా వస్తువులపై ఫిర్యాదుచేయాలని, ఫిర్యాదు చేసిన




వినియోగదారులకు తగు నష్టపరిహారం పొందడమే కాక నాణ్యతలేని వస్తువులు విక్రయాలను నిరోధించవచ్చునన్నారు. వినియోగదారుల భద్రత కోసం నాణ్యమైన మెరుగైన జీవన ప్రమాణాలకోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామనాు. బిఐఎస్ రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు తాను కొనుగోలు చేసిన వస్తు నాణ్యత తెలుసుకోడానికి బిఐఎస్ యొక్క కేర్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అక్టోబర్ 20న బందర్‌రోడ్డులోని ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం వద్ద ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాలిటి వాక్ అనే నినాదంతో ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించిన తయారీ దారులు అనేక మందిని ఈ సందర్భంగా సన్మానించి బహుమతులందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శర్మ సిలిండర్ అండ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ జివిఎస్ శర్మ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ , డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ వై ప్రసాద్, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్‌సివిల్ ఇంజనీరింగ్ పివిపి సిద్దార్ధ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, విజయవాడ డా జగదీష్ వెంగళ, బిఐఎస్ డిప్యూటి డైరెక్టర్ విజయవాడ వివేక్ వర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు, సాయికౌశిక్, డి అఖిల్, ఎస్‌విఎస్ భవన్‌నారాయణ, ఎస్ పద్మలత, కృష్ణవీర్, పలువురుపారిశ్రామిక వేత్తలు, ఇతర వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్

**ఎ కొండూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పల్లె పండుగ




వారోత్సవాలను టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో, కూటమి లీడర్స్‌తో కలిసి సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విస్సన్నపేట మం డలంలో కొండపర్వ గ్రామంలో మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లె పండుగవారోత్సవాల్లో భాగంగా సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విస్సన్నపేటలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్డుకు శంకుస్థాపన జరిపారు. తాతకుంట్ల గ్రామ పంచాయతీ గౌరవాలెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీల్లో ఈ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమాలను నిర్వహించి సర్పంచ్‌లకు విధులు నిధులు సమకూర్చి పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి సిఎం చంద్రబాబు డిసిఎం పవన్‌కళ్యాణ్‌లు కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీనివాసరావు తెలిపారు.

## ఎ కొండూరు ఎంపిడివో'గా హరిప్రియ

**ఎ కొండూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు ఎంపిడివోగా పి హరిప్రియ బాధ్యతలు చేపట్టారు. ఈస్ట్ గోదావరి పత్తిపాడు ఎంపిడివో'గా అలాగే పిఠాపురం గొల్లప్రోలు బిఆర్ అంబేద్కర్ కోనసీమ గుంటూరు జిల్లా తాడేపల్లి పంచాయతీరాజ్ కమీషనర్ కార్యాలయంలో పనిచేస్తూ అంతర్ జిల్లా బదిలీల్లో భాగంగా హరిప్రియను ఎ కొండూరు ఎంపిడివో'గా ప్రభుత్వం బదిలీ చేసింది. ఎంపిడివో హరిప్రియ బాధ్యతలు చేపట్టడంలో ఇన్‌చార్జ్ ఎంపిడివో పాలనకు తెరపడింది.



## పారా మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** పారా మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని నాయకులు కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ కనీస వేతనం ఔట్ సోర్సింగ్‌వారికి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు రమేష్‌బాబు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు ఎన్నికల్లో తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదన్నారు. పిహెచ్‌సి, సిహెచ్‌సిలలో 15 వేల మందికి పైగా రాష్ట్రంలో పని చేస్తున్నారన్నారు.

## 16 నుండి ఏపి లాసెట్ వెబ్ కౌన్సిలింగ్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 14,ప్రభాతవార్త : వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపి లా సెట్,పీజీ లాసెట్ 2024కు సంబంధించిన అడిమ్షన్స్ కౌన్సిలింగ్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లులా కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ తెలిపారు.ఏపిలోని న్యాయశాస్త్ర కళాశాల్లో ఈ



ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా ప్రవేశాల కౌన్సిలింగ్,రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ వైస్ చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు విడుదల చేశారు.ఈనెల 16నుంచి 20వరకు వెబ్ కౌన్సిలింగ్,రిజిస్ట్రేషన్ నమోదు జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ ద్వారా ఈనెల 22నుంచి 25వరకు కళాశాలలను ఎంపిక చేసుకోవచ్చని,వెబ్ అప్షన్‌లోమార్పులు ఈనెల 26న చేసుకోవచ్చని పేర్కొన్నారు.అలాగే స్పెషల్ కేటగిరికి చెందిన అభ్యర్థులు ఈనెల 19న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ప్రవేశాల విభాగం వద్ద ఏపి లాసెట్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈనెల 28న అడ్మిషన్ల అలాట్‌మెంట్ జరుగుతుందని తెలిపారు.ఆయా కళాశాలల్లో ప్రవేశం పొందిన అభ్యర్థులు ఈనెల 29,30తేదీల్లో హాజరు కావాలని సూచించారు.ఈ సందర్భంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జీ రెక్టార్ ఆచార్య రత్నషీలామణి,ఇన్‌చార్జ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తదితరులు ఆచార్య సత్యనారాయణను అభినందించారు.

## కార్మికులు తగిన రక్షణ పరికరాలను ధరించి విధులు నిర్వహించాలి : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు సిటీ, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** గుంటూరు నగర పాలక సంస్థలో పార్క్ విభాగంలో విధులు నిర్వహించే కార్మికులు తగిన రక్షణ పరికరాలు ధరించి విధులు నిర్వహించాలని, అందుకు తగిన రక్షణ పరికరాలను అందిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జిఎంసి పార్కు విభాగాల్లో విధులు నిర్వహించే కార్మికులకు రక్షణ పరికరాలను అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నగర పాలక సంస్థలోని వివిధ విభాగాల కార్మికులు ప్రజారోగ్యం, మౌలిక వసతుల కోసం ఎంతో



కార్మికులకు పరికరాలను అందజేస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

కష్టపడుతున్నారని, అటువంట కార్మికులకు నగర పాలక సంస్థ అండగా నిలుస్తుందన్నారు. కార్మికుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. పార్క్ విభాగంలోని కార్మికులకు విధుల్లో వినియోగించే హ్యాండ్ గ్లౌజులు, లాంగ్ బూట్లు, రెయిన్ కోట్లు, హెల్మెట్లు వంటి రక్షణ పరికరాలను అందిస్తున్నామని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ సి.హెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సి.హెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవి, ఏడిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : కమిషనర్ శ్రీనివాసలు

**గుంటూరు సిటీ, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** భారీ వర్షాల నేపథ్యంలో జిఎంసిలో కంట్రోల్ రూమ్ 0863-2345105 (24 గంటలు) వాతావరణ శాఖ హెచ్చరికలు మేరకు భారీ వర్షాల ప్రభావంతో గుంటూరు నగరంలో ప్రజలు తమ ప్రాంతాల్లో సమస్యలను తెలియజేయడానికి, ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర స్పందన కోసం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో 0863-2345105 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలపై వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో గుంటూరు నగరంలో ముందస్తు చర్యలు



తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా వర్షాల వలన ఏ సమస్య ఎదురైనా ప్రజలు జిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న 0863-2345105 కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించవచ్చన్నారు. తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీనివాసులు తెలియజేశారు. అలాగే వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు విరిగిపడితే తొలగించడానికి వీలుగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఏడిహెచ్‌ని, త్రాగునీటి పంపింగ్ రిజర్వాయర్లలో విద్యుత్ అంతరాయం వలన సరఫరాకి ఇబ్బంది రాకుండా ముందస్తుగా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో ఇల్లు, కిచెన్ అవుట్‌డోర్స్ అప్‌గ్రేడ్ చేయండి

**విజయవాడ, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** పండగ సీజన్ ఆరంభమవడంతో, అమేజాన్‌గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సమయంలో అందుబాటులో వున్న హోం, కిచెన్, అవుట్‌డోర్స్ లో విస్తృత శ్రేణి ఉత్పత్తులతో మీ ఇంటిని మెరుగుపరుచుకోవాలని అమేజాన్ ప్రతినిధులు తెలిపారు. అగారో, ప్రెస్టిజ్, సెల్లో కొఫ్లార్, నీలకమల్, క్యాబో, గోద్రేజ్, బాష్ ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్‌పై ఉత్తేజభరిత డీల్స్ పొందాలన్నారు. అమేజాన్ గ్రేట్ ఫెస్టివల్ సమయంలో హోం, కిచెన్, అవుట్‌డోర్స్ ఉత్పత్తులు అందుబాటులో వున్నాయన్నారు.

## దీపావళికి డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ అంతర్జాతీయ షిప్‌మెంట్లపై 50శాతం తగ్గింపు


**విజయవాడ, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** దీపావళి పండగ సందర్భంగా ఇంటర్నేషనల్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ల్లో గ్లోబల్ లీడర్ అయిన డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ అంతర్జాతీయ, డొమెస్టిక్ అవుట్‌బౌండ్ షిప్‌మెంట్లపై డిస్కౌంట్లను నవంబర్ 2 వరకు అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. దివాలి50 ప్రొమోకోడ్‌తో ఇంటర్నేషనల్ షిప్‌మెంట్లపై 50శాతం రాయితీ, డొమెస్టిక్ షిప్‌మెంట్లపై 40శాతం తగ్గింపునిస్తామని సంస్థ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా తెలిపారు.

## ఐటిసి మంగళదీప్ నుండి ఫ్యూజన్ అగరుబత్తి ఆవిష్కారం

**విజయవాడ, అక్టోబర్ 14, ప్రభాత'వార్త' :** మంగళ్‌దీప్ ఫ్యూజన్‌ను మార్కెట్లోకి ఆవిష్కరించినట్లు ప్రముఖ అగరుబత్తి సంస్థ ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ అండ్ అగరుబత్తి వ్యాపార విభాగం ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ ప్రకటించారు. క్లాసిక్, ఆధునిక పరిమళాల యొక్క వినూత్న మిశ్రమమైన ఈ అగరుబత్తి ఆధ్యాత్మిక భావాలను పెంచుతుందన్నారు. సాంబ్రాణి, వెటివేర్, లావెండర్, ఔద్, రెసిన్ వాసనలతో భారతీయ గృహాల్లో సాంప్రదాయకంగా ఉపయోగించే సహజ పదార్థాల సువాసనలను మేళవించి రూపొందించామన్నారు.

## విద్యార్థికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత

**జగ్గయ్యపేట, అక్టోబర్ 14 : ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెంనకు చెందిన గుంజ రవి గణేష్ చదువు కోసం శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి ముత్యాల శేషు రూ.25 వేల ఆర్థిక సహాయం ఏర్పాటుచేశారు. సోమవారం జనసేన నేత, మాజీవిప్ సామినేని ఉదయభాను శేషు ద్వారా సహాయ చెక్కును జనసేన పార్టీ కార్యకర్త గుంజా దుర్గారావు కుమారుడు రవి గణేష్‌కు అందజేశారు. ఈసందర్భంగా తండ్రి కుమారులు ఉదయభాను, శేషులకు కృతజ్ఞతలు తెలిపారు.



**జనసేనలో చేరిన ఇరువురు దేవస్థానాల చైర్మన్లు:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి దేవస్థానాల చైర్మన్లుగా నియమితులైన ఇరువురు నేతలు సోమవారం జనసేన పార్టీలో చేరారు. జనసేన నేత సామినేని ఉదయభాను సమక్షంలో తిరుమలగిరి దేవస్థాన చైర్మన్ కొమరగిరి భరద్వాజ, పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ దేవస్థాన చైర్మన్ జంగాల శ్రీనివాసరావు జనసేనలో చేరారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచెయ్యాలని ఉదయభాను కోరారు. ఉదయభానుతోనే తమ ప్రయాణం కొనసాగుతుందని వారు అన్నారు.

## వాహనదారుల ప్రాణాలతో ఆర్‌అండ్‌బి రోడ్లు చెలగాటం

**అమరావతి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** వాహనదారుల ప్రాణాలతో ఆర్‌అండ్‌బి రోడ్లు చెలగాటం ఆడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన అమరావతి బస్టాండ్ సమీపంలో సత్తెనపల్లి క్రాస్ రోడ్డులో మోకాళ్ళ లోతు గుంటలు పడటంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే ఆ ప్రాంతం జలమయం కావడంతో వాహనదారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో రోడ్లు దారుణంగా మారాయని స్థానికులు అంటున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మునగోటి శ్రీనివాసరావు, బి.రామకృష్ణ, ఎస్.విజయ, కారంపూడి చెన్నకేశవరావులు కోరారు.



15-10Pg5.qxd:15-10Pg5.qxd 01/01/01 7:43 AM Page 1



# ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం!

## ర్యాలీ సమీపంలో ఓ వ్యక్తి గన్‌లతో సంచారం!



**వాషింగ్టన్, అక్టోబరు 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచరం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్‌గా గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్‌కు గాని, ర్యాలీకి హాజరైనవారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీపాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హైకెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు. రివర్‌సైడ్ కౌంటీ షరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్‌లైసెన్స్ సైతం ఉండటంతో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏరాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపడేశాడు.

తాను ట్రంప్‌కు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకుని బట్లర్ ప్రాంతం మీదుగా వెళుతున్న సమయంలో పోలీసులు దాడిచేసి బలవంతాన తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది.

వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. మరోసారి ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం చోటు చేసుకుంది. ఫెన్సింగ్‌నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



నడియాలో దసరా వేడుకల ముగింపు సందర్భంగా దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

## చంద్రయాన్-3తో ఐఎఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డు అందుకున్న సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అత్యుత్తమ సేవలలో ఒకటైన ఐఎఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డును భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు, డిఓఎస్ సెక్రటరి డాక్టర్ ఎస్.సోమనాథ్ సోమవారం అందుకున్నారు. ఈ ప్రిస్టేజియస్ అవార్డుకు ఆయన చంద్రయాన్-3 సాధించిన విజయంతో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న సోమనాథ్ ఇక తన పూర్తి దృష్టి చంద్రయాన్-4పైనే ఉందని పేర్కొన్నారు. చంద్రయాన్-1 నుంచి మూడు ప్రాజెక్టులకు ఎంతోమంది ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఇతర సంస్థల వారుకూడా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌ను దేశంలోని వివిధ అంతరిక్ష పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు, సీనియర్ ఇస్రో అధికారులు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఉద్యోగులు అభినందించారు.

## ఇజ్రాయెల్ స్థావరంపై హెజ్‌బొల్లా భీకర దాడులు

### ఐడిఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి మృతి!



**జెరూసలేం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్‌లోని బిన్యమిన ప్రాంతంలోని సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవరహిత విమానాలు దాడిచేశాయి. ఈఘటనలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందగా.. దాదాపు 67 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో ఐడిఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి మృత్యువాత పడినట్లు తొలుత ఇంటర్నెట్‌లో ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె కూడా దీనిని ప్రస్తావించడంతో ఈ ప్రచారం తీవ్రమైంది. వెరిఫైడ్ ఎక్స్ ఖాతాల్లో ఈ విషయాన్ని ప్రచారం చేశారు. కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలేం పోస్టు ఓ కథనం ప్రచురించింది. దాడి జరిగిన ప్రదేశం ఐడిఎఫ్ గోలాన్ బ్రిగేడ్‌కు చెందిన శిక్షణ శిబిరంలోని మెస్‌గా తెలుస్తోంది. డ్రోన్ల దండు ఏకకాలంలో విరుచుపడటంతో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు నిర్వీర్యమైపోయినట్లు సమాచారం. దీనిపై ఐడిఎఫ్ ప్రతినిధి హగారీ స్పందిస్తూ.. తమకు ఈ యుద్ధంపై పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. దాడి చేసిన మానవరహిత విమానం తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ఎలా తప్పించుకుందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటి. హెజ్‌బొల్లా అమ్ములపొదిలోని మిర్సాద్-1 రకం డ్రోన్లుగా వెల్లడించారు.

ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో దాదాపు 40 కిలోల పేలుడు పదార్థాలను అమర్చవచ్చని తెలిపారు. ఇది దాదాపు 3,000 మీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. ఇది ఇరాన్‌కు చెందిన సూసైడ్ డ్రోన్ మొహాజిర్-2 శ్రేణికి చెందినది. హెజ్‌బొల్లా ప్రధాన డ్రోన్ కూడా ఇదే. దీనిని 2002 నుంచి హెజ్‌బొల్లా వినియోగిస్తోంది. హెజ్‌బొల్లా భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి ఈ డ్రోన్లను ప్రయోగించడంతో ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఇది తప్పించుకోవడం ఇదే తొలిసారి అని టెల్‌అవీవ్ సైనిక నిపుణులు వెల్లడించారు.

## భారత్, కెనడా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు

### దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిచిన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** భారత్, కెనడాల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. కెనడాలో గత ఏడాది జరిగిన ఖలిస్తాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన అనుమానితుల జాబితాలో భారత దౌత్యవేత్తతో పాటు ఇతర దౌత్యవేత్తల పేర్లను కెనడా చేర్చడంపై న్యూఢిల్లీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దీనికి నిరసరగా కెనడాలో భారత రాయబారి సంజయ్ కుమార్ వర్మతో పాటు ఇతర దౌత్య సిబ్బందిని వెంటనే వెనక్కు రావాలని కేంద్రం సోమవారం రాత్రి ఆదేశించింది. కెనడా సర్కారు వైఖరిని తీవ్రంగా ఖండించడంతో పాటు ఆ దేశంలో వున్న తమ రాయబారులను వెనక్కు పిలిపిస్తున్న లేఖను ఢిల్లీలోని కెనడా రాయబార కార్యాలయానికి అందించింది.

కెనడాలో ఏడాది క్రితం జరిగిన ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య ఉదంతాన్ని అక్కడి ట్రూడో సర్కారు తనకు అనుకూలంగా సొమ్ము చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు మరింత పెంచింది. ఈ హత్య కేసులో భారత అనుకూల శక్తుల ప్రమేయం వుందని మొదటి నుంచి ఆరోపించిన కెనడా తాజాగా మరో అడుగు ముందుకు వేసి ఇందులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను దర్యాప్తులో భాగంగా పర్సన్ ఇంట్రెస్ట్‌లుగా పేర్కొంది. ఈ మేరకు కెనడా సర్కారు ఆ దేశంలోని భారత విదేశాంగ శాఖ కార్యాలయానికి సమాచారం పంపింది. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం ఈ ఘటన వెలుగు చూడగా దీనిపై న్యూఢిల్లీలోని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇది పూర్తి అసంబద్ధమైనదని పేర్కొంది. ఓటు బ్యాంకు రాజకీయాలతో నడిచే జస్టిన్ ట్రూడో సర్కారు అజెండాకు ఇది అనుకూలంగా వుందని మండి పడింది. కెనడా చర్యతో ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా ఇతక దౌత్యవేత్తల పేరును అనుమానితుల జాబితాలో చేర్చినట్లయ్యిందని, ఇది ఎంత మాత్రం సరైంది కాదని కేంద్రం మండి పడింది. నిజ్జర్ హత్య తరువాత 2023లో ట్రూడో సర్కారు ఈ ఆరోపణలు చేయగా దీనిని భారత్ వెంటనే ఖండించింది. దీనికి సంబంధించిన ఆధా రాలు ఇవ్వాలని భారత్ కోరగా ట్రూడో సర్కారు వీటిని ఇవ్వడంలో విఫలమయ్యింది. తాజాగా కెనడా మరోసారి ఇదేఅంశంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో పాటు భారత దౌత్య ప్రధానఅధికారి, ఇతర సిబ్బందిని అనుమానితుగా పేర్కొనడంతో భారత్ కెనడా సంబంధాలు మరోసారి ముదిరాయని చెప్పాలి. కెనడా తాజాగాతీసుకున్న నిర్ణయంతో ఆదేశంలో వున్న భారత రాయబార అధికారి సంజయ్ కుమార్‌వర్మ సహా ఇతర సిబ్బందిని వెంటనే కెనడా వదిలి వెనక్కు రావాలని ఆదేశం చింది. కేంద్రంఆదేశాలతో వారంతా హుటా హుటిన ఢిల్లీకి బయలుదేరారని సమాచారం.

## ముంబయిలో ప్రవేశించే లైట్‌మోటార్ వాహనాలకు ఇకపై 'నో' టోల్‌ఫీజ్..



**ముంబయి, అక్టోబర్ 14:** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబయి నగరంలోకి ప్రవేశించే టోల్‌ప్లాజాలవద్ద లైట్ మోటార్ వాహనాలకు ఇకపై టోల్‌ఫీజు వసూలుచేయబోమని ప్రకటించింది. కార్లు, ఎస్‌యువిలకు మాత్రమే ఈ నిర్ణయం వర్తిస్తుంది. సోమవారం అర్ధరాత్రి నుంచి ఇది అమల్లోకి రానుంది. మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. థానే నుంచి శాసనసభకు ప్రాతినిథ్యం వహిస్తున్న షిండే గతంలో చాలాసార్లు టోల్ వసూళ్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఇప్పుడు వాటిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వానికి ఇదే చివరి మంత్రివర్గ సమావేశం. ఇక మహారాష్ట్రస్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ పేరు మార్చుతూ ఈ మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కన్నుమూసిన రతన్‌టాటా గౌరవార్థం ఈ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారు. 'రతన్ టాటా స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ'గా దీనిని మార్చారు. తాజా నిర్ణయంతో వాహదారులకు అయిదు టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుముల నుంచి విముక్తి లభించనుంది. దహిసర్, ములుండ్, వాషి, ఐరోలి, తిన్హంత్ నాకాల్లో కార్లు, ఎస్‌యువిలు ఎలాంటిరుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇక్కడ ప్రస్తుతం టోల్‌ఫీజుగా రూ. 45 వసూలు చేస్తున్నారు. ముంబయి నగరంలోకి చిన్న వాహనాలతో ప్రవేశించే రోజువారీ ప్రయాణికులకు ఇది ఊరట కలిగించే నిర్ణయమని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం టోల్ రుసుములు తొలగిస్తూ తీసుకున్న నిర్ణయంపై విపక్షాలు మండిపడ్డాయి. ఎన్నికలకు ముందు ఇది పొలిటికల్ స్టంట్ అంటూ విమర్శించాయి.

మహారాష్ట్రలో ఎన్సీపినేత బాబా సిద్దిఖీ హత్య ఘటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని శివసేన నేత ప్రియాంక చతుర్వేది ఆరోపించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘంఈ వారం ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

నవంబర్ రెండులేదా మూడో వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటితోపాటు వివిధ రాష్ట్రాల్లోని 45 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజవర్గాల్లో ఉప ఎన్నికలు సైతం జరపనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామా చేసిన కేరళలోని వయనాడ్ నియోజకవర్గం కూడా ఉంది.

## పాకిస్థాన్ ప్రధాని విందుకు భారత్ విదేశాంగ మంత్రి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. రెండురోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంఘం వార్షిక సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో పాక్ ప్రధాని ఇచ్చే డిన్నర్‌లో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు తెలిసింది. ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న తరుణంలో విదేశాంగ మంత్రి పాక్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఎస్‌సివో సదస్సులో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారు. అనంతరం సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇచ్చే విందులో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు విశ్వసీన వర్గాలు వెల్లడించాయి. మొత్తంగా ఆయన పాకిస్థాన్‌లో 24 గంటల కంటే తక్కువ సమయమే ఉండనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ సమావేశానికి చైనా, రష్యా ప్రధానులు కూడా హాజరుకానున్నారు. ఇందుకోసం చైనా ప్రధాని ఇప్పటికే ఇస్లామాబాద్ చేరుకున్నారు. సభ్య దేశాల నుంచి ముఖ్యులు రానున్న నేపథ్యంలో ఇస్లామాబాద్ మొత్తం భద్రతావలయంలో ఉంది. ఈ యేడాది ఎస్‌సివో సదస్సుకు పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోంది.





ఇందులో భాగంగా భారత్‌కు ఆహ్వానం అందించింది. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం రెండు నెలల కిందటే ధృవీకరించింది. అయినప్పటికీ పాకిస్థాన్‌తో ఎటువంటి ద్వైపాక్షిక చర్చలు ఉండవని స్పష్టం చేసింది. అటు పాకిస్థాన్ కూడా ద్వైపాక్షిక చర్చలపై ఇలాగే స్పందించింది. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశాంగ మంత్రి పాకిస్తాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబర్‌లో నాటి విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ అఫ్గాన్‌పై ఏర్పాటు చేసిన ఓ సదస్సులు భాగంగా పాక్‌కు వెళ్లారు.

## మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరేకు అస్వస్థత

**ముంబై, అక్టోబరు 14:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సోమవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ముంబైలోని రిలయెన్స్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. గతంలోనూ గుండె సంబంధిత సమస్యలు తలెత్తడంతో 2012లో ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించారు.

అయితే ఆ తర్వాత నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం లేదు. కాగా, ఉద్ధవ్ థాకరే రొటీన్ ఆరోగ్య పరీక్షల కోసం సోమవారం ఉదయం ఆస్పత్రిలో చేరాని, సాయంత్రానికల్లా ఆయన డిశ్చార్జి అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే, థాకరే మరోరోజు ఆస్పత్రిలో ఉండవచ్చని, మంగళ వారం ఉదయం లేదా సాయంత్రం డిశ్చార్జి కావచ్చని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి.

**పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు: ఆదిత్య థాకరే**

కాగా, ముందస్తుగా అనుకున్నట్లుగానే ఆరోగ్య పరీక్షల కోసం ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో సోమవారం ఉదయం చేరానని, అందరి ఆశీస్సులతో అంతా సవ్యంగానే ఉందని, ప్రజాసేవ చేసేందుకు పూర్తి సన్నద్ధతతో ఆయన ఉన్నారని థాకరే కుమారుడు, శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే ఒక ట్వీట్‌లో తెలిపారు.



## మహారాష్ట్రలో పెరుగుతున్న అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం

### శివసేన నేత సంజయ్ రౌత్



**ముంబయి, అక్టోబరు14:** ఎన్సీపి సీనియర్ నేత, సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్దిఖీ హత్య నేపథ్యంలో శివసేన నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత మహాయుతి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో గ్యాంగ్‌వార్‌లు, అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం పెరుగుతోందని దుయ్యబట్టారు. ఈకుట్రలు గుజరాత్‌లో జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల గుజరాత్‌లో రూ,5,000కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమైన విషయం గురించి ప్రస్తావిస్తూ అంత పెద్ద మొత్తంలో డ్రగ్స్‌పట్టుబడ్డాయంటే ఇంకా దేశంలో ఏ స్థాయిలో డ్రగ్స్ పంపిణీ అయ్యుంటాయో అని అనుమానం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి గుజరాత్‌కు చెందిన అండర్‌వరల్డ్ డాన్‌ల మద్దతు ఉందని సంజయ్‌రౌత్ ఆరోపించారు. నిజంగా వారితో ఎటువంటి సంబంధాలు లేకపోతే సిద్దిఖీ హత్యకు కుట్ర పన్నిన వారికి శిక్ష విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు సవాలు విసిరారు. బద్లాపూర్ లైంగిక వేధింపుల కేసులో చర్య తీసుకున్న తర్వాత షిండే తనను తాను సింహమని ప్రకటించుకున్నారు. అదే నిజమైతే, ఆయనకు ధైర్యముంటే సిద్దిఖీ హత్యకు కుట్రపన్నిన వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి అని రౌత్ అన్నారు. ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ తన కుమారుడి కార్యాలయం ముందు టపాసులు కాలుస్తున్న సమయంలో హర్యానాకు చెందిన గుర్మయిల్ బల్జిత్‌సింగ్, యుపికి చెందిన ధర్మరాజ్‌రాజేష్ కశ్యప్ అనే యువకులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన ఆసుపత్రిలో కన్నుమూశారు.

ఈ కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన కర్నైల్‌సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారమని పేర్కొన్నారు. అనంతరం సిద్దిఖీని హత్య చేసింది తామే అని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఈ హత్య నేపథ్యంలో రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై సిఎం ఏక్‌నాథ్‌షిండే స్పందించారు. హత్యకు పాల్పడింది బిష్ణోయ్ గ్యాంగ్ అయినా, మరే ఇతర అండర్ వరల్డ్ సంస్థ అయినా తమ నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

## హిట్ లిస్ట్‌లో సిద్దిఖీ కుమారుడు!



**ముంబయి, అక్టోబరు 14:** ఎన్సీపి కీలక నేత, బాలీవుడ్ మిత్రుడు, మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యతో ముంబయి నగరం ఉలిక్కిపడింది. ఆ కేసును విచారిస్తోన్న పోలీసులకు మరో కీలక విషయం తెలిసినట్లుసమాచారం. ఆయన కుమారుడు, ఎమ్మెల్యే జిషన్ సిద్దిఖీ కూడా బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రీ కుమారులను చంపేందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు షూటర్లు విచారణలో పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. హత్య జరిగిన ప్రాంతంలోనే సిద్దిఖీ, ఆయన కుమారుడు ఉంటారని తమకు ఆదేశాలు ఇచ్చిన వ్యక్తులు చెప్పారని షూటర్స్ వెల్లడించారు. ఇద్దరిపైనా దాడి చేసే వీలులేకపోతే ఎవరు దొరికితే వారిని హత్య చేయా లని చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడించారు. జీషన్ సిద్దిఖీ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. ముగ్గురు దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్దిఖీ ప్రాణాలు కోల్పోయారు. దుండగులు ఆయనపై కాల్పులు జరుపుతున్న సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు వినిపించలేదు. ఇది ఒక కిరాయి హత్యని, వ్యాపారలావాదేవీల్లోగానీ, మురికివాడ అభివృద్ధి ప్రాజెక్టులో విభేదాల వల్ల గానీ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సిద్దిఖీని తామే చంపామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఎన్నికలు జరిగే అవకాశమున్న మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఈ హత్య కలకలం రేపుతోంది.

## పూరీ జగన్నాథ్ ఆలయంలో భక్తులకు ఉచితంగా ప్రసాదం



**భువనేశ్వర్, అక్టోబరు 14:** పవిత్ర ఒడియా కార్తీక మాసం తరువాత ఈ కార్యక్రమం అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు. దీంతో ప్రభుత్వంపై ఏటా రూ.14 నుంచి 15 కోట్ల అదనపు భారం పడనుందని చెప్పారు. ఆర్థికంగా ఉన్న కొంతమందిభక్తులను ఈ పథకంలో చేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. పూరీ జగన్నాథ ఆలయంలోని మహాప్రసాదాన్ని భక్తులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఒడిశా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు ఆ రాష్ట్ర మంత్రి ఒకరు వెల్లడించారు. పవిత్ర ఒడియా కార్తీక మాసం తరువాత ఈ కార్యక్రమం అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు. జగన్నాథుని ఆలయంలో దర్శనం అనంతరం భక్తులు ఇంటికి తిరిగి వెళ్లేప్పుడు వారి కుటుంబసభ్యులు, ఇరుగుపొరుగు వారు మహాప్రసాదం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లుగా వివరించారు. ప్రభుత్వంపై భారాన్ని తగ్గించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు. ఇది మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ జగన్నాథుడు ఆశ్వీదానుగ్రహం కలిగిస్తుందని సూచించారు.



సోమవారం క్వాలిటీ వాక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విజయవాడలో ఘనంగా ప్రమాణాల దినోత్సవం

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాతవార్త :** వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు గల వస్తువులను అందుబాటులోకి తీసుకురావడమే భారతీయ ప్రమాణాల బ్యూరో ఉద్దేశమని భారతీయ ప్రమాణాల విజయవాడ కార్యాలయం హెడ్ సీనియర్ డైరెక్టర్ అండ్ సైంటిస్ట్ ఎంఏజె వినోద్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాల దినో త్సవం సందర్భంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో హయత్ హోటల్లో నిర్వహించిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువు కొనుగోలులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వున్నాయా లేదా అన్న విషయం వినియోగదారులు సరిచూసుకోవాలన్నారు. బిస్ కేర్ యాప్ ని విధిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. నాణ్యతా లోపాలు కనిపిస్తే ఆయా వస్తువులపై ఫిర్యాదుచేయాలని, ఫిర్యాదు చేసిన వినియోగదారులకు తగు నష్టపరిహారం పొందడమే కాక నాణ్యతలేని వస్తువుల విక్రయాలను నిరోధించవచ్చునన్నారు. వినియోగదారుల భద్రత కోసం నాణ్యమైన మెరుగైన జీవన ప్రమాణాలకోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామనా్రు. బిఐఎస్ రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు తాను కొనుగోలు చేసిన వస్తు నాణ్యత తెలుసుకోడానికి బిఐఎస్ యొక్క కేర్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అక్టోబర్ 20న బందర్‌రోడ్డులోని ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం వద్ద ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాలిటి వాక్ అనే నినాదంతో ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించిన తయారీదారులు అనేక మందిని ఈ సందర్భంగా సన్మానించి బహుమతులందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శర్మ సిలిండర్ అండ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ జివిఎస్ శర్మ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ , డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టి వై ప్రసాద్, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్‌సివిల్ ఇంజనీరింగ్ పివిపి సిద్దార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, విజయవాడ డా జగదీష్ వెంగళ, బిఐఎస్ డిప్యూటి డైరెక్టర్ విజయవాడ వివేక్ వర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు, సాయికౌశిక్, డి అఖిల్, ఎస్‌వి ఎస్ భవన్‌నారాయణ, ఎస్ పద్మలత, కృష్ణవీర్, పలువురు పారిశ్రామిక వేత్తలు, ఇతర వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
### విద్యుత్తు పునరుద్ధరణకు అవసరమైన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోండి: విజయానంద్



**విజయవాడ, అక్టోబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ దృష్ట్యా విద్యుత్తు పునరుద్దరణకు అవసరమైన సామాగ్రిని సిద్దంగా ఉంచుకోవాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.భారీ వర్షాల తాకిగి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప భారీ వర్షాలు కురుస్తాయన్నారు. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఎపీజెన్కో ఎండీ కెవిఎన్ చక్రధర్‌బాబు, ఏపీ ట్రాన్స్కో జెఎండీ, చేకూరి డిస్కంలు,సీఎండీలు, రవి పట్టన్ శెట్టి. పృధ్వి,తేజ్., ఇమ్మడి కె.సంతోష రావు, ట్రాన్స్కో డైరెక్టర్ ఏకేవీ భాస్కర్ తదితరులత టెలికాన్ఫరెన్స్ ద్వారా విజయానంద్ సమీక్షించారు.లైన్మెన్ నుంచి చైర్మన్ వరకు ప్రతి ఒక్కరు 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ఎవ్వరికి సెలవులు ఉండకూడదన్నారు. ఎక్కడిక్కడి విద్యుత్తు సరఫరాకు అంతరాయంగా చెట్లు పడిపోతే వాటిని తొలిగించాలన్నారు.ఏఏ ఇబ్బందులు ఇటీవల చవిచూసామో వాటిని ముందుగానే ఎదుర్కోవాలన్నారు.

## పొన్నవోలు సుధాకర్ రెడ్డికి హైకోర్టులో షాక్

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ న్యాయవాది,ఆంధ్రప్రదేశ్ మాజీ అడిషినల్ అడ్వొకేట్ జనరల్(ఏఏజీ) పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది.

తనకు భద్రత కల్పించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.సుదీర్ఘ వాదనల తరువాత తీర్పును ఇటీవల హైకోర్టు రిజర్వు చేసింది.ఇక ఇప్పుడు తీర్పును వెలువరించింది. పొన్నవోలుకు భద్రత కల్పించాల్సిన అవసరం లేదని తీర్పులో హైకోర్టు అభిప్రాయపడింది. అంతేకాకుండా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు: వ్యక్తి మృతి



**దగదర్తి, (నెల్లూరు) అక్టోబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం నుండి తిరుపతికి వెళ్తున్న కారు దగదర్తి మండలం సున్నపుబట్టి వద్ద కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన వున్న డివైడర్‌ని సోమవారం ఢీకొట్టింది. ఈ కారులో ప్రయాణిస్తున్న కె.సారయ్య (70) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తెలంగాణా రాష్ట్రం లోని ఉప్పల గ్రామానికి చెందిన వ్యక్తి. ఈ కారు లో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న కుమారుడు, కోడలు, చిన్నపిల్లలు స్వల్ప గాయాలతో బయ టపడ్డారు. దగదర్తి ఎస్ఐ జంపన్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్లలో అధికారులు అప్రమత్తం

### పునరావస కేంద్రాలు ఏర్పాటు
### కాలనీ వాసుల తరలింపు
### ఆర్‌డిఓ భానుప్రకాష్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ


సోమవారం వేడాం గ్రామంలో పరిశీలిస్తున్న ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 14 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి డివిజన్లో తుఫాను, రుతు పవనాల ద్వారా అత్యధిక వర్షపాతం నమోదౌతుందన్న వాతావరణ కేంద్ర హెచ్చరికలతో వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి వివరించారు. సోమవారం ఉదయం నుంచి ఆయన పలు గ్రామాల్లోనూ, పట్టణంలో పర్యవేక్షించారు. సోమవారం వేకువ జాము 4గంటల నుంచి శ్రీకాళహస్తి పరిసరాల్లో వర్షం కురుస్తుంది.రోడ్లు కాలనీలు జలమయమయ్యాయి. ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి ఇటు మున్సిపల్ కమిషనర్ బి.యస్.గిరి,తహశీల్దార్ లక్ష్మీనారాయణ, శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీఖాన్, వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి,పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించారు. ముఖ్యంగా గ్రామాల్లో పర్యటించి పరిశీలిస్తున్నారు. ఉదయం 8గంటల వరకు రెవెన్యూ కార్యాలయం వద్ద నమోదైన వర్షపాత వివరాలను పరిశీలిస్తే 36 మి.మీల వర్షపాతం నమోదైంది.

**15 పునరావస కేంద్రాలు ఏర్పాటు:** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్, పట్టణం, తొట్టంబేడు మండలాల్లో 15 పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఒక వేళ వర్షాలు అధికమైతే పునరావస కేంద్రాల్లో భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సచివాలయ సిబ్బందికి సూచించామన్నారు. అలాగే శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో చెంచులక్ష్మీకాలనీ, కుమారస్వామి తిప్ప, సన్నిధివీది,వీరముష్టిపాళెం ప్రాంతాల్లో ఏర్పాటు చేసామన్నారు.ఎక్కడైనా ఇబ్బంది అయితే టోల్ ఫ్రి నెంబర్ ఏర్పాటు చేసామన్నారు.శ్రీకాళహస్తి మండలం వేడాం,రామాపురం,అబ్బాబట్ల పల్లిలో దళిత, గిరిజనులు అధిక సంఖ్యంలో ఉన్నారని వేడాం లో పర్యటించి పరిస్థితి పరిశీలించారు. ఇక్కడ వేడాం పాఠశాలలో పునరావస కేంద్రం ఏర్పాటు చేసామన్నారు.శ్రీకాళహస్తిడివిజన్లో 10 కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎటువంటి సమస్యలున్నా కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. అధికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని వివరించారు. కాగా శ్రీకాళహస్తి మండలంలో వేడాం,భైరవకోన, తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు, కొత్త కండ్రిగ, ఈదులగుంట, కంచనపల్లిలో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు.

**కమిషనర్ పరిశీలన**

శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం ఉదయం 4 గంటల నుంచి వర్షం కురుస్తుంది. ఉదయం నుంచి మున్సిపల్ కమి షనర్ బి.యస్ గిరి పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోనూ, లొతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ శానిటేషన్‌ను పర్యవేక్షించారు. అలాగే రోడ్ల మీద నీళ్ళు నిలవకుండా సిబ్బందికి సూచించారు. కాగా ఇటీవల సిల్టు తీసిన ఓటేరు కాల్వను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

## పైడిమాంబకు మొక్కు చెల్లించుకున్న హోంమంత్రి అనిత
### సిరిమానోత్సవ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



**విజయనగరం, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ఘటాన్ని సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఆమెకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం హోం మంత్రి అనిత పైడితల్లి అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. సిరిమానోత్సవం సందర్భంగా చేసిన పద్దతి ఏర్పాట్లును సమీక్షించారు.సిసి కెమేరాలను పరిశీలించారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలునుతీసుకోవాలని పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పైడితల్లి అమ్మవారు ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా పేర్కొన్నారు ఉత్తరాంధ్ర ప్రజలకు పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు తెలిపారు. పండుగలో ప్రజలకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది భక్తులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. సిరిమానోత్సవాన్ని మధ్యాహ్నం 3 గంటలకే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ప్రతి సంవత్సరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకోవడం తనకు అలవాటుగా మారిందని చెప్పారు.గత సంవత్సంర అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినపుడు తనను ఇబ్బంది పెట్టారని అన్నారు. ఇప్పుడు ప్రోటోకాల్‌తో అమ్మవారికి దర్శించుకునే అవకాశాన్ని అమ్మవారు కల్పించారని అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని పైడిమాంబను కోరుకున్నానని మంత్రి తెలిపారు. హోం మంత్రితో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ పూసపాటి అధితి విజయలక్ష్మి గజ పతిరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున దేవాదాయ శాఖ అదనపు కమీషనర్ రామచంద్ర మోహన్,సిఎఫ్ఓ త్రినాదరావు తదితరులు ఉన్నారు.

## ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులకు మరమ్మతులు: సిఎం చంద్రబాబు


సోమవారం మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆకస్మికంగా వచ్చే వరదల కారణంగా వైల్వే లైన్‌లు,సమీపంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాగులు,చెరువలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్ష సూచన నేపథ్యంలో నీటిపారుదల శాఖపై మంత్రి రామానాయుడితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుంగభద్ర,శ్రీశైలం, సోమశిల ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, ప్రకాశం, సత్యసాయి, అనంతపురం,చిత్తూరు సహా వివిధ జిల్లాల్లో వాగులు,కాలువల క్యాచ్‌మెంట్ ఏరియాల్లో వరద నీటిని అంచనరా వేసి అందుకనుగ/ణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద నీటి నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేశామని, ఇంకా కొన్ని జిల్లాల్లో రిజర్వాయర్లు నింపాల్సి ఉందన్నారు. గత ఐదేళ్ళలో చాలా ప్రాజెక్టులను సరిగా నిర్వహించలేకపోయారన్నారు. కనీసం రూ.30 లక్షల నుండి రూ.40 లక్షలు కూడ జగన్ ప్రభుత్వం కేటాయించలేక పోయిందన్నారు. నవంబర్ నెల నుండి ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల మరమ్మత్తులు ఇతర పనులు చేపడతామని,పోలవరం పనులపై వర్క్ క్యాలెండర్ రూపొందిస్తున్నామన్నారు. డయాఫ్రం వాల్ పనులు కూడ నవంబర్ నెల నుంచే ప్రారంభమవుతాయని, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం కూడ వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.

## కొరియోగ్రాఫర్ జానీకి బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త :** లైంగిక వేధింపుల కేసులో నిందితుడు, కొరియోగ్రాఫర్, జనసేన నాయకుడు జానీ బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో మరో బిగ్‌షాక్ తగిలింది. సదరు కేసులో జానీకి బెయిల్ ఇచ్చేందుకు రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు నిరాకరించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగా అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో జానీ అరెస్టయి ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా జైలులో ఉన్న జానీకి ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఢిల్లీలో జరిగే బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా నేషనల్ అవార్డు అందుకోవాలని, అందుకు బెయిల్ ఇవ్వాలని జానీ పిటిషన్ దాఖలు చేశారు. జానీ విజ్ఞప్తిమేరకు అవార్డు కార్యక్రమానికి హాజరయ్యేందుకు న్యాయస్థానం 5రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

లైంగిక వేధింపుల కేసులో అరెస్టు కావడంతో జానీ నేషనల్ అవార్డును కమిటీ రద్దుచేసింది. దీంతో తిరిగి జానీ జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్న జానీ మరోసారి రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (అక్టోబరు 14 సోమవారం) విచారణ చేపట్టిన న్యాయస్థానం జానీకి బెయిల్ నిరాకరించింది.

కేసు విచారణ కీలకదశలో ఉన్న ఈ సమయంలో బెయిల్‌పై వెళితే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని నార్సింగ్ పోలీసులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు జానీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జానీకి మరోసారి నిరాశే ఎదురైంది.

## తల్లి కుమార్తె అదృశ్యం
### ఆచూకీ కోసం గాలిస్తున్న బంధువులు

**వెంకటగిరి, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని తిమ్మాయిగుంట గ్రామంలో తల్లి కూతురు అదృశ్య సంఘటనతో


గుణశ్రీ


స్వప్న (ఫైల్)

కుటుంబ సభ్యులు దు:ఖిస్తున్నారు. ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న తల్లి కూతుర్లు ఒక్కసారిగా అర్ధరాత్రి దాటిన తర్వాత కనిపించకపోవడంతో ఆవేదనతో కలత చెందుతున్నారు. ఏడు నెలలుగా తమ భార్య స్వప్న, కూతురు గుణశ్రీ కనిపించకపోవడంతో ఆచూకి కోసం తిమ్మాయిగుంట హరిజనవాడకు చెందిన బాపన అంకయ్య వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఏప్రిల్ 7వ తేది పొదుపు డబ్బుల విషయమై భార్యభర్తల మధ్య జరిగిన గొడవలో స్వప్న తమ భర్త అంకయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసిందని స్వప్న తల్లిదండ్రులతోపాటు భర్త అంకయ్య తెలిపారు. అదే రోజు విచారించిన పోలీసులు భార్య భర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి సర్ది చెప్పారని వారు తెలియ జేశారు. అయినా ముభావంగా ఉన్న స్వప్న ఏప్రిల్ 8వ తేదీ తెల్లవారు జామున ఉగాది రోజున తన 8సంవత్సరాల వయస్సు గల కూతురు గుణశ్రీతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయిన దాన్ని తెలిపారు. వారి ఆచూకీ నేటికి తెలియలేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఏప్రిల్ 15 - 2024న వెంకటగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మిస్సింగ్ కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. 7 నెలలుగా పోలీస్ ఫిర్యాదులో ఎలాంటి పురోగతి లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఇక నైనా ఉన్నతాధికారులు స్పందించి అదృశ్యమైన వారి ఆచూకీ తెలియ జేయాలని వారు ప్రాధేయపడుతున్నారు.

## మంత్రి కొండా సురేఖపై కెటిఆర్ పరువునష్టం కేసు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో నాగార్జున కుటుం బంతో ముడిపెడుతూ తనపై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్య లపై మాజీమంత్రి కెటిఆర్ దాఖలు చేసిన పరువునష్టం కేసుకు సంబంధించి నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ మొదలయింది. ఈ కేసులో పిటిషనర్ కెటిఆర్‌తోపాటు సాక్షులుగా ఉన్న బాల్క సుమన్, సత్యవతిరాథోడ్, తుల ఉమా, దాసోజు శ్రవణ్ వాంగ్మూలాన్ని ఈ నెల 18న నమోదు చేస్తామనిన్యాయమూర్తి తెలిపారు. దీనిపై తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేశారు.

## ఆచరణ సాధ్యం కాని నిబంధనలతో భక్తులకు సంకటం
### ఇరకాటంలో అధికార పార్టీ నాయకులు


ఆలయం కంచుగడప వద్ద ఘర్షణ పడుతున్న మహిళ

**శ్రీకాళహస్తి,అక్టోబరు 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల చేపడుతున్న కొన్ని ఆచరణ సాధ్యం కాని నిబంధనలతో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ముందస్తు సమాచారం లేక ఇక్కట్లు పడుతుంటే స్థానిక భక్తులు దర్శనానికి కిలోమీటర్ దూరంలోని పిఆర్‌ఓ కార్యాలయంకు వెళ్ళి స్లిప్ తీసుకోవాలన్న నిబంధన ఒక్కసారిగా స్థానిక భక్తుల తిరుగుబాటుకు తెరతీసింది. సోమవారం దర్శనానికి వచ్చిన మహిళా భక్తులను ఆధార్ కార్డు చూపి పిఆర్‌ఓ కార్యాలయం నుంచి అనుమతి పొందాలని నిలపటంతో కంచుగడప వద్ద ఉన్న సిబ్బందిపై మహిళలు తిరగబడ్డారు.ఆలయంలో ఆచరణ కాని నిబంధనల అమలుతో ప్రభావం స్థానిక ఎంఎల్‌ఏ మీద పడుతుంది. ఇందుకేనా గెలిపించింది?అని బహిరంగంగానే విమర్శి స్తున్నారు.

**కొత్త నిబంధనలతో ఇక్కట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేస్తున్న ఇఓ (తిరుపతి ఆర్‌జెసి)ని సాధారణ బదిలీల్లో బదిలి చేసారు. ఇక్కడకు నెల్లూరులోని నుడా కార్యాలయం వైస్ చైర్మెన్ బాపిరెడ్డిని నియమించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేవాదాయశాఖ మంత్రిని ఆనం రామనారాయణరెడ్డి కోరినట్లు తెలిసింది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంకు సంబంధించి అవగాహన ఉన్న మంత్రి కూడా బాపిరెడ్డి పనితీరుపై అవగాహనతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.కానీ ఈ ఉత్తర్వులు అమలు జరగలేదు. దాంతో తిరుపతి ఆర్‌జెసిగా నియమించిన ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌ను శ్రీకాళహస్తీ శ్వరాలయం పరిపాలనా బాధ్యతను పర్యవేక్షించాలని దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశించారు. దాంతో ఇఓ గా చంద్రశేఖర్ ఆజాద్ గత నెల 22న బాధ్యతలు స్వీకరించారు.20 రోజులుగా ఆలయంలో సంస్కరణలు చేపడుతున్నారు.గాడి తప్పిన పాలనను దారికి తీసుకురావటానికి పరిపాలనా పరంగా తీసుకునే నిర్ణయాలు హర్షణీయమే. కానీ భక్తులను, స్థానిక మహిళా భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు వ్యవస్థపై స్థానిక ప్రజాప్రతినిధి పై తిరుగుబాటుకు కారణమౌతుంది. ముఖ్యంగా ఆలయంలో సిబ్బందితో పాటు భక్తులకు డ్రెస్‌కోడ్‌ను అమలు చేయ టం మంచిదే. కానీ సుమారు 30 సంవత్సరాలుగా రాహుకేతుదోష నివారణ పూజలకు ఎలాంటి డ్రెస్ కోడ్‌లేదు. అభిషేకాలు, అంతరాలయ దర్శనంకు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించాలని నిర్ణయించటం అందరికి అమోదయోగ్యమైంది. కానీ కొత్తగాబాధ్యతలు స్వీకరించిన ఇఓ వడివడిగా హఠాత్తుగా కనీసం ముందస్తు సమాచారం లేకుండా 'రాహుకేతుదోష నివారణ పూజలకు డ్రెస్ కోడ్ 'విధించటంతో గతంలో వచ్చిన భక్తులు ప్రస్తుత భక్తులు ఇదేమి చోద్యమంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. కొందరు భక్తులు పూజారులతో ఘర్షణ పడుతున్నారు. దూషిస్తున్నారు.

**స్థానికులపై ఆంక్షలతో తిరగబడుతున్న మహిళలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాలుగు గేట్లు ఉన్నాయి. బిక్షాల గాలిగోపురం(1వ గేటు), శివయ్య గోపురం(2వ గేటు)ల నుంచి స్థానిక భక్తులు దర్శనాలకు వస్తుంటారు. పిఆర్‌ఓ కార్యాలయం నాల్గవ గేటు లోపల ఉంది. అంటే సుమారు ఒక కిలోమీటర్ తిరుక్కొని చేరాలి. స్థానికంగా ఉదయం సాయంత్రం ఆలయానికి మహిళా భక్తులే అధికంగా వస్తుంటారు. వారికి ఉదయం, సాయంత్రం సమయం ఒకటిన్నర గంట పాటు కేటాయించారు. దానిని గురించి ఎవ్వరూ పట్టించుకోలేదు. అయితే ఆధార్ కార్డులను తీసుకు రావాలని నాల్గవగేట్ వద్ద పిఆర్‌ఓ కార్యాలయం నుంచి స్లిప్ తీసుకు రావాలని నిబంధన విధించారు.అంటే దేవాలయం చుట్టుకొని వెళ్ళాలి, దర్శనం తరువాత మళ్ళీ పాదరక్షల కోసం తిరుక్కొని రావాల్సి ఉంటుంది. అంటే ఒక సారి ఆలయానికి దర్శనానికి రావాలంటే కనీసం మూడు గంటల సమయంకేటాయించుకొని రావాల్సి ఉంటుంది. నిబంధనల పేర ఆంక్షలు విధించటం ఇబ్బంది కల్గిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఇక ప్రతి రోజూ చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు వస్తుంటారు. మరి వారు ఎంత సమయం కేటాయించాలి? అనే విషయం చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణలో వక్క సాగుకు ప్రోత్సాహం
### ఎపిలో తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో వక్క సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని వక్క తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వక్క సాగును చేపట్టిన రైతులు లక్షల రూపాయల్లో మంచి ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. ఆ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా కామవరపుకోటలో వాణిజ్య పంట వక్క తోటల సాగు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే వక్క సాగు చేపట్టిన రైతులతో నేరుగా చర్చించారు. రైతులు అవలంబిస్తున్న సాగు పద్దతులు, మేలైన విధానాలు, వాటి ద్వారా వచ్చే దిగుబడి, తెగుళ్ల, ఎరువులు, మార్కెటింగ్, ఆదాయం, పెట్టుబడుల వివరాలను గూర్చి ఆరాతీశారు. అంతేకాకుండా తెలంగాణ భూముల పరిస్థితి, వాతావరణం, సాగుకు అనుకూల విధానాలు తదితర అంశాలు, సాగుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ పంట సాగుపై వ్యవసాయ నిపుణుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు రైతులు కొబ్బరి, పామాయిల్ తోటలలో అంతర పంటగా వక్కను సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. అన్నదాతలు ఆధునిక సాగు వైపు అడుగులు వేయాని, అధిక ఆదాయం పొందేందుకు ఈ పంటలు ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. వక్క సాగు చేస్తున్న అనేక మంది రైతుల నుండి అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్నారు. వక్క సాగు చాలా ఆశాజనకంగా ఉందని అక్కడి రైతులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలియచేశారు. తెలంగాణలోని రైతాంగాన్ని రాజును చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

# తెలంగాణ సినీపరిశ్రమ ప్రపంచస్థాయికి ఎదగాలి

## సినీపరిశ్రమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

## గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క



సోమవారం సచివాలయంలో జరిగిన గద్దర్ సినీఅవార్డుల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సినీ పరిశ్రమ దేశంలోనే కాదు ప్రపంచ స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు ఏ సమస్యలు ఉన్నా వినడానికి పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అందరితో చెప్పాలని కోరినట్లు తెలిపారు. సినీ పరిశ్రమల అవార్డుల విషయానికి వస్తే నంది అవార్డులను ఒక పండుగలా నిర్వహించే వారనీ, రాష్ట్ర విభజన తరువాత ఎందుకో గత ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలే దన్నారు. తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనం, తెలంగాణ అంటేనే ఆట, పాట ఇక్కడ బాధ వచ్చినా, సంతోషం వచ్చినా పాట ద్వారానే వ్యక్తపరుస్తామని గుర్తు చేశారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ సమాజాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాయత్తం చేసి నడిపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని కొనియాడారు. గద్దర్ ఒక లెజెండ్...ఒక శతాబ్ద కాలంలో ఆయన లాంటి వ్యక్తి పుడతారని తాను అనుకోవడం లేదనీ, ప్రపంచంలోని అన్ని సమస్యలపై ఆయన ప్రజలను పాటలతో కదిలించారని కొనియాడారు. అన్ని అంశాలు పరిశీలించే ప్రభుత్వం గద్దర్ పేరిట సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని కమిటీ సభ్యులకు వివరిం చారు. అన్ని రంగాలకు గద్దర్ అవార్డులు ఇచ్చుకోవచ్చని తెలిపారు. సినీ పరిశ్రమలోని అందరినీ గౌరవించు కోవాలనీ, ప్రతీఅవార్డు గొప్పగా ఉండాలని ప్రభుత్వం కోరుతోందని తెలిపారు. గద్దర్ అవార్డుల కార్య క్రమం గొప్ప పండుగలా జరగాలనీ, ఏ తేదీన జర పాలనేది కమిటీ నిర్ణయం తీసుకోవాలన్నారు. గద్దర్‌ను అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తిగాప్రభుత్వం గుర్తించిందనీ, కొద్ది రోజుల్లోనే కమిటీ మరోమారు సమా వేశమై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కమిటీ సభ్యులను కోరారు ఈ సమావేశంలో సినీ నిర్మాత దగ్గు బాటి సురేశ్ మాట్లాడుతూ స్కిల్ వర్సిటీలో యాక్టింగ్ స్కిల్స్ కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమిటీ సభ్యులు నర్సింగరావు, తనికెళ్ల భరణి, సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్‌రాజు, హరిశంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, గుమ్మడి విమల, సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

# తెగ తాగేశారు!

## దసరా 'కిక్కు' సామాన్యం కాదు..

## 10 రోజుల్లో రూ. 1,100 కోట్ల విక్రయాలు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగలు ఎక్సైజ్ శాఖకు కాసుల పంట పండించాయి. ప్రతీ ఏటా ఈ రెండు పండుగల సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా జరుగుతుంటాయి. ఈ ఏడాది కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1100 కోట్ల విలువైన మద్యాన్ని సేవించారు. గత ఏడాదితో పోలిస్తే బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు మద్యం ఆదాయం భారీగా తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1171 బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు జరుగుతుంటాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మోతాదులో అమ్ముడవుతుంది. ఈసారి అదే అంచనాతో ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది. అయితే, ఆర్డర్లు ఊహించిన దానికన్నా అధికంగా ఉండటంతో ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆది వారాల్లో పీక్స్‌కు చేరుకుంది. సెప్టెంబర్ 30 వరకు రూ. 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరుగగా, అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ.1100 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ అధికారులు వెల్లడించారు. కేవలం 10 రోజుల వ్యధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడైనట్లు వివరించారు.

మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడి, ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకు గాను అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుత ఏడాది రూ.312 కోట్లు మాత్రమే ఖజానాకు మద్యం విక్రయాల ద్వారా ఆదాయం సమకూరింది.

గతంతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం ఈ జిల్లా నుంచి రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం. కాగా ఈ ఏడాది మందుబాబులు బతుకమ్మ, దసరా పండుగల సీజన్‌లో హార్డ్ డ్రింక్ కంటే సాఫ్ట్ డ్రింక్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. దసరా పండుగ వేళ రాష్ట్రంలో 17.59 లక్షల కేసుల బీర్లు అమ్మకాలు జరుగడం ఇందుకు నిదర్శనం.

# ఇద్దరు అటవీ అధికారులు సస్పెన్షన్

## మరో ఇద్దరు ఒప్పంద ఉద్యోగుల తొలగింపు

## అటవీశాఖ అధికారులు దావతే కారణం



సస్పెన్షన్‌కు గురైన అధికారి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవి శాఖ కార్యాలయంలో పని చేస్తున్న నలుగురు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా డిఎఫ్‌వో రవి ప్రసాద్ సోమవారం తెలిపారు. డిఎఫ్‌వో తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా డిఎఫ్‌వో తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవిశాఖ కార్యా లయ ఆవరణలో ఈనెల 11న అటవిశాఖ అధికారులు మందు మాంసంతో దావత్ నిర్వహించుకున్నారు. ఈ దావత్‌లో అటవి శాఖ ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ దావత్ కట్ట మిషన్ల నిర్వాహకులు ఇచ్చినట్లు సమాచారం. ఈ దావత్ విషయం ఉన్నత అధికారులకు తెలియడంతో విచారణ చేపట్టగా వాస్తవమే అని తేలింది. దీంతో డిప్యూటీ రేంజ్ అరుణ్ కుమార్ కొండగట్టు బీట్ ఆఫీసర్ సాయిరాం లను సస్పెండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ పనిచేస్తున్న టెక్నిషియన్ లక్ష్మణ్ వాచ్‌మెన్ రెహమాన్‌ను విధుల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. ఈ దావత్‌లో మరో కొంత మంది ఉద్యోగులు కట్ట మిషన్ల నిర్వాహకులు పాల్గొన్నట్లు సమాచారం. ఇంకెంతమంది ఉద్యోగులు పాల్గొన్నారు అనే విషయమై సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

# 24 నుంచి బిసి కమిషన్ జిల్లాల్లో బహిరంగ విచారణ

## ఉమ్మడి 10 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు

## బిసి కమిషన్ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. భవిష్యత్ కార్యాచరణ కోసం సోమవారం బిసి కమిషన్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించింది. సమావేశానికి ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాని యాను ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి చేస్తున్న సన్నాహకాలను కమిషన్‌ను వివరించారు సందీప్ కుమార్ సుల్తానియా. బీసీ సంక్షేమ శాఖ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సమన్వ యంతో బీసీ కమిషన్ పర్యవేక్షణలో కుల గణన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించాల్సి ఉంది. ఈ అధ్యయనంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పాత 10 జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 24 నుంచి ప్రారంభించాలని బీసీ కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇందుకుగానూ త్వరలోనే కమిషన్ నోటిఫికేషన్ ను జారీ చేయనుంది. అన్నీ వర్గాల అభిప్రాయాలను తెలుసుకోవాలని, ఇందులో భాగంగా వెనుకబడిన తరగతులకు చెందిన మేధావులతో త్వరలోనే సమావేశమై సంప్రదింపులు జరపాలని కమిషన్ నిర్ణయించింది. రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలని రాష్ట్రం ప్రభుత్వం జీవో నంబర్ 18ని జారీ చేసిన విషయం తెలిసిందే. ప్లానింగ్ శాఖ నోడల్ శాఖగా సమగ్ర సర్వేను నిర్వహించనున్నారు.

# సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డులో కారుణ్య నియామకాల విషయాన్ని పరిశీలించండి

## ఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ భేటీ



**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డులో కారుణ్య నియామకాల విషయాన్ని పరిశీలించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌కోరారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. కంటో న్మెంట్‌లో గత 15 సంవత్సరాల్లో కారుణ్య నియామకాలు జరగడం లేదని విమర్శలు వినిపిస్తు న్నాయన్నారు. అనేక కుటుంబాలు కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తు న్నారని, ఈ విషయంలో కేంద్రం అనుకూల నిర్ణయం తీసుకోవాలని చాలా కాలంగా బాధిత కుటుంబాలు అభ్యర్థిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తమకు మేలు జరుగుతుందని, ఈ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారవారు ఆశతో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జాయింట్ కమిటీ ఆన్ ఆఫీసెస్ ఆఫ్ ప్రాఫిట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఈటల**

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సోమవారం ఢిల్లీలో లోకసభ జాయింట్ కమిటీ ఆన్ ఆఫీసర్స్ ప్రాఫిట్ ఎన్‌లైట్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజుల క్రితం చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసింది. ఈ క్రమంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈటలను పలువురు ఎంపిలు అభినందించారు.

# కులగణన వల్ల పంచాయతీ ఎన్నికల్లో అధిక మెజారిటీ

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ఆశాభావం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కులగణన చేయడం వల్ల పంచాయతీ ఎన్నికల్లో అధిక మెజార్టీ వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ మాట ప్రకారం అసెంబ్లీలో కులగణన అమలు చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చారని, అదేవిధంగా మాటలను అమలు చేస్తున్నారన్నారు. నరేంద్రమోడి ఒక బిసి అయినప్పటికీ పది సంవత్సరాలుగా బిసిలను పట్టించుకోలేదన్నారు. కులగణనతో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు. తమ వద్దకు వచ్చే బడుగు బలహీన వర్గాల సంఖ్యను నమోదు చేయాలని పార్టీ నేతలను కోరుతున్నానన్నారు. మన రాష్ట్రంలో కులగణన అమలు చేసి మొట్టమొదటి తెలంగాణను దిక్సూచిగా నిలబెట్టాలన్నారు. కర్ణాటకలో కూడా కులగణన అమలు అయ్యేలా చూస్తామన్నారు. నేను ఎప్పటికీ కాంగ్రెస్‌పార్టీలోనే ఉండి పార్టీకి సేవ చేస్తా అన్నారు. నా బుక్ లాంచ్‌కి పార్టీ అభిమానులంతా రావాలని కోరుతున్నానని, నా పుస్తకం చదవడం వల్ల భవిష్యత్తు తరాలు ప్రేరణ పొందుతారు అన్నారు.

# సికిందరాబాద్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం

## దోషులను కఠినంగా శిక్షించాలని వివిధ పార్టీల నేతల డిమాండ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), అక్టోబరు 14, ప్రభాత వార్త:** సికిందరాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయ సమీపంలోని కుమ్మరిగూడలో ప్రసిద్ధిగాంచిన ముత్యాలమ్మ దేవాలయం తలుపులను కొందరు దుండగులు బద్దలుకొట్టి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అదేవిధంగా ఆలయంపైన ఉన్న చిన్నచిన్న విగ్రహాలను బయటికి పడవేయడంతో విషయం తెలుసుకున్న స్థానికులు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఆ వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిపై కఠినచర్యలు తీసు కుంటామని పోలీసులు తెలిపారు. దసరా నవరాత్రుల ముగింపురోజే ఈ ఘటన జరగడం బాధాకరమని స్థానికులు, భక్తులు వివిధ పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఉత్తర మండలం డిసిపి రేష్మి పెరుమాల్, ఉత్తర మండలం పరిధి లోని ఎసిపిలు, ఆయా పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేశారు. నిందితులను కఠినంగా శిక్షిం చాలని ఆలయం వద్ద ధర్నా నిర్వహించారు. పోలీ సులు ఆందోళనకారులను అరెస్టుచేసి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**ఆలయాలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని సర్కార్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్ మహానగరంలో హిందూ దేవాలయాలపై వరుసదాడులు జరుగు తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. కొన్ని మతో న్మాద శక్తులు దాడులకు పాల్పడుతూ మతకలహాలు సృష్టించడానికి ప్రయ త్నాలు చేస్తున్నారన్నారు. రోజుల వ్యవధిలోనే పలు దేవాలయాలో నాలుగు సార్లు సంఘటన జరగడం బాధాకరమన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా శ్రీపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి

## రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సంఘం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** త్వరలో తెలంగాణలో జరగబోయే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పీఆర్‌టీయూ టీఎస్ తమ అభ్యర్థులను ప్రకటించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న పింగిలి శ్రీపాల్ రెడ్డిని నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డిని అధికారికంగా ఎంపిక చేసినట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి సోమవారం తెలిపారు.

సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రస్తుతం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తు న్నారు. సిద్దిపేట జిల్లాకి చెందిన వంగ మహేందర్ రెడ్డి సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేస్తూ.. ఏడాదిన్నర క్రితమే ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. సంఘం నియమావళి ప్రకారం 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఇద్దరు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్రన ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్ రెడ్డి, పూల రవీందర్‌తోపాటు సంఘం మాజీ నాయకులు బీరెల్లి కమలాకర్ రావు, పి వెంకట్‌రెడ్డి, గుర్రం చెన్నకేశవ రెడ్డి, గుండు లక్ష్మణ్, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్న సంఘం నాయకులకు ఉపాధ్యాయులు ఓటేసి ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుడు విజయరామరాజు కన్నుమూత

## నివాళులు అర్పించిన మాజీమంత్రి హరీశ్‌రావు

**పెద్దశంకరంపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ జెడ్పీటీసీ విజయరామరాజు (42) ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో విజయ రామరాజు పాత్ర అనన్య సామాన్యం. స్థానికంగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. అప్పట్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని సైతం వదులుకొని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో నారాయణఖేడ్ నియోజక వర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విజయ రామరాజు స్వస్థలం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం. ఇతను గ్రామ సర్పంచిగా, జెడ్పీటీసీగా, పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. విజయరామరాజు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు అత్యంత సన్నిహితులకు గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన మృతి పట్ల పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కన్నీరు మున్నీరయ్యారు. మాజీ మంత్రి హరీష్‌రావు గ్రామానికి చేరుకొని విజయరామరాజు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈయన వెంట జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి హరీశ్‌రావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు అన్నివిధాలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. విజయరామరాజు అంత్యక్రియల్లో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య విజయ రామరాజు అంత్యక్రియలు జరిగాయి.



భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

# గ్రామీణ రహదారులకు మహర్దశ

## రూ.1377.66 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని గ్రామీణ ప్రాంత రహదారులకు మహర్దశ పట్టింది. 92 నియోజకవర్గాలలోని 641 పనులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 323 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మించేందుకు రూ.1377.66 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మానానికి ప్రభుత్వం నిధులను కేటాయించిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రెండు మూడు రోజుల్లో సిఆర్ఆర్ రహదారుల కోసం మరో రూ.400కోట్లు విడుదల చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# తెలంగాణ హక్కుల కోసం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పోరాడరెందుకు?

## కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల శ్రీనివాస్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎందుకు పోరాడటం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, టీచర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చింది బండి సంజయ్‌కి గుర్తుకు రాలేదా? అంటూ ప్రశ్నించారు. కులగణన పేరుతో టైం పాస్ చేస్తున్నాం అని బండి సంజయ్ అంటున్నారు. కానీ వర్షాల కారణంగా రాష్ట్ర అతలాకుతలం అవుతుంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురాకుండా ఎందుకు టైంపాస్ చేశారన్నారు. పేదలకు మంచి చేయాలని హైడ్రా చేపడుతుంటే ప్రతిపక్షపార్టీలు అనవసరంగా పేదలను రెచ్చ గొడుతున్నారన్నారు. జవహర్‌నగర్‌లో పేదలకు 150 గజాలు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారన్నారు. మేం చేసే పనులను అడ్డుపడాలని బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సమాధానం చెప్తారన్నారు.

# బిజెపి అంటేనే బిసిల వ్యతిరేక పార్టీ

## కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బిజెపి అంటేనే బిసిలకు వ్యతిరేకమైన పార్టీ అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం యాదవ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాటలను నిలెబట్టుకుంటు న్నామన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే కులగణన జరగాలని రాహుల్‌గాంధీ నిర్ణయించారన్నారు. అలాంటి మంచి నిర్ణయంపై కూడా బిజెపి విమర్శలు చేస్తుందన్నారు. కులగణన చేస్తే బండి సంజయ్‌కు జరిగే నష్టం ఏమిటన్నారు. బిజెపికి ఎందుకు భయపడుతుందన్నారు. బిజెపి అంటేనే బిసి వ్యతిరేక పార్టీ అన్నారు. బిసి రిజర్వేషన్లు తగ్గడానికి బిఆర్ఎస్ కూడా కారణం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు కలిసి బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడు తున్నారన్నారు.

# దూరదర్శన్, ఆకాశవాణిలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రంలో కాంట్రాక్టు, పూర్తికాలపు ప్రాతిపదికన కాపీ ఎడిటర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను ప్రసారభారతి వెబ్ చిరునామా హెచ్‌టిటిపిఎస్:అప్లికేషన్స్.ప్రసార్‌భారతి.ఓఆర్‌జి ద్వారా నిర్ణీత గడువులోగా స్పందించాల్సి ఉంటుంది. అలాగే, కాపీ ఎడిటర్ ఉద్యోగానికి సంబంధించిన విద్యార్హతలు, వయసు, నిర్వహించాల్సిన పనులు, భత్యం వంటి అదనపు సమాచారం కోసం ప్రసారభారతి వెబ్‌సైట్‌లోని వేకెన్సీ విభాగంలో ఉన్న నోటిఫికేషన్‌ను చూడవచ్చు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటి పిఎస్:ప్రసార్ భారతి. జిఓవి.ఇన్.పిబి వెకెన్సీస్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

# ఇతర రాష్ట్రాలకు తరలుతున్న పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రంలో పత్తి దిగుబడి వస్తోంది. రాష్ట్రంలో అంతంత మాత్రంగానే రేటు రావడంతో గత్యంతరం లేక పలువురు రైతులు తెగనమ్ముకుంటుండగా, వ్యాపారులు వాటిని పక్క రాష్ట్రాలకు తీసుకెళ్లి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. రాష్ట్రంలో ఇంత వరకూ పత్తి కొనుగోళ్లు ప్రారంభించలేదు. దీంతో ప్రైవేటు వ్యాపారులు, దళారులదే రాజ్యమవు తోంది. వర్షాల కారణంగా పత్తి నాణ్యత దెబ్బతిన్నదని వ్యాపారులు పత్తి ధరలను తగ్గించి వేశారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలు 6,700 రూపాయల నుండి 7 వేల రూపాయల వరకూ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో దళారులు అయితే రైతుల వద్ద 6 వేల రూపాయలు నుండి 6,400 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. కాగా ఇటీవల తెలంగాణలో పత్తికి రికార్డు స్థాయిలో రేటు పలికింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల కంటే భారీగా మంచి రేటు పలికింది. కేంద్రం పత్తి క్వింటాలుకు 7,521 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్వింటాల్‌కు 8 వేల రూపాయలు నుండి 8,500 రూపాయల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్లలోకి పత్తి అధికంగా రావడంతో నాణ్యత పేరుతో వ్యాపారులు వాటి రేట్లను తగ్గించి వేశారు. ఇలా కొనుగోలు చేసిన పత్తిని దళారులు, వ్యాపారులు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి 9 వేల రూపాయకు పైగా అమ్ముకుంటున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు.

# నల్గొండ జిల్లా గుర్రంపోడ్ ఎస్‌ఐ నారాయణరెడ్డిపై వేటు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** హత్య కేసులో ఇద్దరు నిందితులను జాబితాలో చేర్చకుండా లంచం తీసుకున్నందుకు నల్గొండ జిల్లా గుర్రంపోడ్ ఎస్ఐ నా రాయణ రెడ్డిని సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. క్రైం నంబర్ 118/24 కేసులో ఎ2, ఎ3లను నిందితుల జా బితాలో చేర్చకుండా కానిస్టేబుల్ 3524 ద్వారా ఎస్ఐ నారాయణ రెడ్డి లక్ష రూపాయల లంచం తీసుకున్నట్లు జిల్లా ఎస్పి జరిపిన విచారణలో తేలినందున ఎస్ఐను ఐజి సత్యనారాయణ సస్పెండ్ చేశారు. దీనిపై తదుపరి విచారణ ఆధారంగా ఎస్ఐపై చర్యలు వుంటాయని ఐజి సత్యనారాయణ తెలిపారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణతో పాటు డ్రగ్స్ కేసులో నిందితులకు సహకరించినందుకు మల్టీ జోన్ 2 పరిధిలో పలువురు సిఐలు, ఎస్ఐలపై వేటు పడడం తెలిసిందే.

# సివరేజ్ ఓవర్‌ఫ్లోపై గూగుల్‌మ్యాప్‌లో నమోదు

## జలమండలి 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ఎండి అశోక్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ఎండి అశోక్‌రెడ్డి సమీక్షించారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ ఈ 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ప్రధాన కార్యాలయంలో డాష్‌బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో సివరేజ్ ఓవర్‌ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసిసికి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నెంబర్లను జిపిఎస్ ఆధారంగా గూగుల్‌మ్యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాన్‌లో ఒక బుడగలా కనిపించేలాగా ఏర్పా టు చేశామన్నారు. ఫిర్యాదుల సంఖ్యను బట్టి ఆ బుడగ పరిమాణం మారు తుందని చెప్పారు. ఆ ఏర్పాటు వల్ల సమస్య తీవ్రతను బట్టి అధికారులు దాన్ని పరిష్కరించే వీలుందన్నారు. ఈ సమావేశంలో ఇఎన్‌సి, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు స్వామి, విజయరావు పాల్గొన్నారు.

15-10pg10exHV.qxd:15-10pg10exHV.qxd 01/01/01 8:21 AM Page 1



## ఆట



## టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌లో భారత్‌కు మూడు కాంస్యాలు

**ఢిల్లీ:** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ప్యాడ్లర్లు మూడు కాంస్యాలతో మెరిశారు. కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఈ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మహిళల డబుల్స్ సెమీస్ పోరులో భారత్ ప్యాడ్లర్లు ఐహిక ముఖర్జీ, సుదీర్ఘ ముఖర్జీ ద్వయం 4-11, 9-11, 8-11తో జపాన్‌కు చెందిన మివా హరిమోటో, మియు కిహారాచేతిలో ఓడి కాంస్యంతోసరిపెట్టుకుంది. ఈ టోర్నీలో ఇది వరకే భారత్ మహిళల జట్లు మనికా బత్రా, ఐహిక ముఖర్జీ, సుతీర్థ ముఖర్జీ చారిత్రాత్మక కాంస్యం నెగ్గగా, ఆచంట శరత్ కమాల్, మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్‌తో కూడిన పురుషుల జట్టు సైతం కాంస్యం గెలిచిన విషం తెలిసిందే. కాగా 1972 నుండి ఈ టేబుల్ టెన్నిస్‌టోర్నమెంట్ జరుగుతుండగా, మహిళలటీమ్ ఈవెంట్‌లో భారత్ పతకం గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై భారత్ స్కెచ్

## భారత్-ఎ కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్

## నవంబరు 22 నుండి పెర్త్‌లో మ్యాచ్ ప్రారంభం



**ఢిల్లీ:** త్వరలో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై టీమిండియా దృష్టిసారించింది. ఈ ట్రోఫీని కైవసం చేసుకునేకునేందుకు భారత్ సేన సిద్ధమవుతోంది. గవాస్కర్ ట్రోఫీలో టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వడానికి ఆస్ట్రేలియా జట్టు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. వరుసగా రెండు సార్లు భారత్ చేతితో స్వదేశంలో ఓటమిని చవిచూసిన నేపథ్యంలో కంగారూ జట్టు ఇప్పటికే ఒత్తిడితో ఉంది. ఇదే సమయంలో నవంబరు 22 నుండి పెర్త్‌లో జరిగే మ్యాచ్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు మెన్ ఇన్ బ్లూ ప్రత్యేక మ్యాచ్ ఆడనుంది. ఇది ఆస్ట్రేలియా గడ్డపై మాత్రమే నిర్వహించనున్నారు. నిజానికి సిరీస్‌కు సన్నద్ధం కావడానికి భారత్ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సేన భారత్-ఎ తో తలపడనుంది. సీనియర్ భారత్ జట్టు ఆస్ట్రేలియా చేరుకోవడానికి కొద్ది రోజుల ముందు ఇండియా-ఎ జట్టు కూడా అక్కకు వెళ్లనుంది. ఈ జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వం వహించనున్నాడు. టీమిండియాతో మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు భారత్-ఎ జట్టు ఏర్పాట్లు చేసింది. ఈ సిరీస్ ఆడిన తర్వాత కొన్ని రోజులు అక్కడే ఉంటుంది. ఇరు జట్ల మధ్య ఈ మ్యాచ్ నవంబరు 15 నుండి 17 మధ్య జరుగుతుంది. ఇక ఈ నెల 31 నుండి నవంబరు 3 వరకూ గ్రేట్ బారియర్ రీఫ్ ఎరీనాలో ఇండియా-ఎ కు, ఆస్ట్రేలియా-ఎ కు మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత నవంబరు 7 నుండి 10వ తేదీ మధ్య మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో రెండవ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి భారత జట్టును ప్రకటించేందుకు ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కసరత్తు చేస్తోంది. కాగా బాంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకోవడంలో భాతర్ జట్టు విజయవంతం అయింది. ఆ తర్వాత ఆతిథ్య జట్టు టీ20 సిరీస్‌లో కూడా 3-0 తేడాతో గెలుపు సాధించింది. ఇప్పుడు రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవుతోంది. ఈ నెల 16వ తేదీ నుండి బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో ఈ టెస్టు సిరీస్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత రెండో ఖ్యాచ్ ఈ నెల 24 నుండి 28 మధ్య పూణెలో జరగనుంది. కాగా మూడో, చివరి టెస్టు నవంబరు 1 నుండి 5వ తేదీ వరకూ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. దీని తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాలో పర్యటించి 4 టీ20 మ్యాచ్‌లు ఆడి, అక్కడి నుండి ఆస్ట్రేలియాకు బయలు దేరుతుంది.



## 5 వికెట్ల తేడాతో లంకపై వెస్టిండీస్ ఘన విజయం

**ఢిల్లీ:** శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. దంబుల్లా వేదికగా జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. 180 పరుగుల లక్ష్యాన్ని కరేబియన్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్‌లో ఛేదించింది. లక్ష్య ఛేదనలో విండీస్ ఓపెనర్ల బ్రాండెన్ కింగ్, ఈవెన్ లూయిస్ హాఫ్ సెంచరీలతో మెరిశారు. 22 బంతులు ఎదుర్కొన్న కింగ్ 11 ఫోర్లు, 1 సిక్స్‌లతో 63 పరుగులు చేయగా, లూయిస్ 28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేశాడు. శ్రీలంక బౌలర్లలో మతీషా పతిరానా 2 వికెట్లు పడగొట్టగా, హసరంగా, మెండిస్, ధీక్షణ చెరో వికెట్ సాధించారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కెప్టెన్ అసలంక 59 పరుగులు, 9 ఫోర్లుతో టాప్ స్కోరర్‌గా నిలువగా, కమిందు మెండీస్ 51 పరుగులతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో షెఫర్డ్ 2 వికెట్లు, అల్జారీజోషఫ్, షెమర్ జోషఫ్, మోటీ, స్ప్రింగర్ తలా ఒక వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 టెస్టు ఈ నెల 15వ తేదీన దంబుల్లా వేదికగానే జరగనుంది.



## పవర్ లిఫ్టింగ్‌లో హైదరాబాదీ అమ్మాయికి స్వర్ణం

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం లభించింది. హైదరాబాదీ అమ్మాయి చాంప్ వైష్ణవి ఈ స్వర్ణ పతకాన్ని సాధించింది. దక్షిణాఫ్రికాలోని సన్ సిటీలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భాగంగా 84 కిలోల విభాగంలో (స్కాట్, బెంచ్ ప్రెస్)లో ఈ పసిడి పతకాన్ని దక్కించుకుంది. సికింద్రాబాద్‌కు చెందిన వైష్టవి 2021లో జరిగిన జాతీయ సబ్ జూనిర్ పవర్ లిఫ్టింగ్ పోటీలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 2022లో కేరళలోని సబ్ జూనియర్ క్లాసిక్స్‌లో బంగారు పతకాన్ని, ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.




## ఆసియా కప్ కోసం భారత్ జట్టు ఖరారు

## నాయకత్వం వహించనున్న తిలక్ వర్మ

## 18 నుండి 8 దేశాల జట్ల మధ్య వార్

**ఢిల్లీ:** ఒమన్ వేదికగా జరగనున్న ఎమర్జింగ్ ఆసియా కప్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టు ఖరారైంది. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జట్టును ప్రకటించింది.
ఈ జట్టుకు రైజింగ్ స్టార్, ముంబై ఇండియన్స్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అదేవిధంగా ఈ జట్టులో యువ సంచలనం అభిషేక్ శర్మ, స్పిన్నర్ రాహుల్ చాహర్ భాగమయ్యారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున అదరగొట్టిన యువ ఆటగాడు ఆయుష్ బదోనీ, కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందని రమన్‌దీప్ సింగ్ పంజాబ్ కింగ్స్‌కు చెందిన ప్రభ్ సిమ్రాన్ సింగ్, ముంబై ఇండియన్స్ ప్లేయర్ నేహాల్ వదేరా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్ సభ్యుడు అనుజ్ రావత్‌కు ఆసియా కప్‌లో ఆడే టీమిండియాలో చోటు దక్కింది. అండర్-19 ప్రపంచ కప్-2022లో అదరగొట్టిన ఆల్ రౌండర్ నిశాంత్ సింధుకు అవకాశం లభించింది. ఇక ఈ టోర్నీ ఈ నెల 18వ తేదీ నుండి మొదలు కానుంది. కాగా ఈ టోర్నీల మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. గ్రూప్-ఎ లో అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, హాంగ్‌కాంగ్, శ్రీలంక ఉన్నాయి. గ్రూప్-బిలో భారత్, ఒమన్, పాకిస్థాన్, అమెరికా దేశాల జట్లు ఉన్నాయి. గ్రూప్‌లలో తొలి రెండు సాథనాలోలన నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుతాయి. ఇందులో భాగంగా ఈ నెల 25 నుండి సెమీస్, 27వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగనుంది.
భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించిన ఎమర్జింగ్ ఆసియా కప్‌లో పాల్గొనే భారత్ ఏ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), అభిషేక్ శర్మ, ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, అనుజ్ రావత్, ప్రభ్ సిమ్రాన్ సింగ్, నేహాల్ వదేరా, అన్షుల్ కాంబోజ్, హృతిక్ షోకీస్, అకీబ్ ఖాన్, వైభవ్ అరోరా, రసీక్ సలామ్, సాయి కిశోర్, రాహుల్ చాహర్ ఉన్నారు.

## టపాసుల నుంచి బీమా రక్షణ..

**ముంబై, అక్టోబరు 14:** దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే క్రమంలో గాయపడేవారికి బీమా కల్పించే ఉద్దేశంతో ఫోన్‌పే కొత్త తరహా బీమాపాలసీని తీసుకొచ్చింది. ప్రమాదవశాత్తూ ఎవరైనా బాణసంచావల్ల గాయపడితే వారికి ఈబీమా అండగా నిలుస్తుంది. రూ.9చెల్లించడం ద్వారా రూ.25 వేల వరకు కవ రేజీ లభిస్తుందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. అక్టోబర్ 25 నుంచి 10రోజుల పాటు ఈబీమా కవరేజీ లభిస్తుందని ఫోన్ పే తెలిపింది. ఫోన్‌పే యూజర్‌తో పాటుభార్య పిల్లలు సహా నలుగురు వ్యక్తుల వరకు సమగ్ర కవరేజీ కూడా తీసుకోవచ్చని పేర్కొంది. అక్టోబర్ 25 తర్వాత కొనుగోలు చేసిన వారికి పాలసీ ఆ రోజు నుంచే కవరేజీ ప్రారంభం అవుతుంది. దీపావళిని దృష్టిలో పెట్టుకుని బజాజ్ అలియాంజ్ జనరల్‌ఇన్సూరెన్స్ కంపెనీతో కలిసి దీన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఫోన్‌పేలోని ఇన్సూరెన్స్ సెక్షన్‌లోకి వెళ్లి ఫైర్ క్రాకర్ ఇన్సూరెన్స్ ఎంపిక చేసుకుని వివరాలు ఇచ్చి పాలసీని కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

## నేడే హ్యుండాయ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 14:** ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూ అక్టోబరు 15న ప్రారంభం కాబోతోంది. రూ.27 వేల కోట్లను మార్కెట్ నుంచి సమీకరించబోతోంది. అంతేకాకుండా ఐపిఒల చరిత్రలో అతిపెద్ద ఐపిఒగానూ నిలవనుంది. ఇప్పటి వరకు ఎల్ఐసి పేరిట ఉన్న రికార్డు చెరిపేయబోతోంది. అయితే ఎన్నో అంచనాల మధ్య వచ్చిన పెద్ద ఐపిఒలు కొన్ని ఇన్వెస్టర్లకు నిరాశ మిగిల్చాయి. ఇష్యూ ధరకు చాలా దూరంలో నిలిచాయి. కొన్ని మాత్రమే లాభాలు ఇచ్చాయి. దీంతో హ్యుండాయ్ ఆ మచ్చను




తొలగిస్తుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. పేటిఎం, రిలయన్స్ పవర్, జనరల్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా, న్యూ ఇండియా అస్యూరెన్స్ వంటి కంపెనీల ఐపిఒలు ఇన్వెస్టర్లకు పెద్దమొత్తంలో నష్టాన్ని మిగల్చగా, కోల్ ఇండియా, జొమాటో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ వంటి కంపెనీలు మాత్రమే ఇన్వెస్టర్లకు మంచి రిటర్నులు ఇచ్చాయి. దీంతో పెద్ద ఐపిఒల పట్ల ఇన్వెస్టర్లలో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది.

# 5జితో భారత ఆర్థికవ్యవస్థకు భారీగా ఆదాయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** 5జి సాంకేతికత 2040 నాటికి భారత ఆర్థిక వ్యవస్థలోకి అదనంగా 450 బిలియన్ డాలర్ల సొమ్మును తీసుకొస్తుందని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ స్టాండర్డ్స్ సింపోజియంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అతిపెద్ద టెలికం ఈవెంట్లలో ఇదొకటి. ఒక్క భారత్‌లోనే 2024 నాటికి 5జి ద్వారా 450 బిలియన్ల సమకూరతాయని అంచనాలున్నాయి. ఇది కేవలం వేగవంతమైన ఇంటర్నెట్ లేదా లో లేటెన్సీ ఉన్నది కాదు, స్మార్ట్‌సిటీలకు అవసరమైన క్షేత్రస్థాయి పని దీనిలోనే సాధ్యం. అత్యాధునిక మౌలిక వసతులు, అటానమస్ ఆవిష్కరణలకు ఇది చాలాముఖ్యం. ఇప్పటికే దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5జి అందుబాటులోకి వచ్చింది. కేవలం 22 నెలల్లోనే 98 శాతం జిల్లాలు, 80శాతం జనాభా దీని పరిధిలోకి వచ్చాయి. భారత్‌లోని మార్పునకు ఇదే చిహ్నం. హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయంలో అత్యాధునిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. అంతర్జాతీయ సహకారంతో 5జి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐవొటి పూర్తి శక్తుల్ని వాడుకలోకి తెచ్చుకోవచ్చు అని సింధియా పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విషయంలో బలమైన నిబంధనలు అవసరమని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో వ్యక్తిగత గోప్యతను కాపాడేందుకు నైతిక అంశాలు, రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్ అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆవిష్కరించనున్న 6జిని దృష్టిలో పెట్టుకొని ఇవి సమగ్రంగా ఉండాలన్నారు. 5జి విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలు, భాగస్వామ్యాల ఏర్పాటులో ప్రపంచదేశాలు కృషి చేయాలని కోరారు.








# 17వేల ఉద్యోగులపై 'బోయింగ్' వేటు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** విమాన తయారీ దిగ్గజ సంస్థ బోయింగ్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. తమ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10శాతం మంది అంటే 17వేల మంది ఉద్యోగులపై వేటుకు రెడీ అయింది. ఈ మేరకు సంస్థ సిఇఒ కెల్లీ ఓర్ట్‌బెర్గ్ ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు తెలియచేశారు. కంపెనీ తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సియాటెల్ ప్రాంతంలో ఆ సంస్థకు చెందిన 33వేల మంది కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో పలు విమానాల ఉత్పత్తి నిలిచి పోయింది. సమ్మె కారణంగా 2025లో డెలివరీ చేయాల్సిన 777 ఎక్స్ విమానాలను ఆ తర్వాతి యేడాదికి అంటే 2026కు వాయిదా వేసింది. ఇప్పటికే ఉన్న ఆర్డర్లు పూర్తయిన తర్వాత 2027 నుంచి 767 ఫ్రైటర్ విమానాల ఉత్పత్తిని కూడా నిలిపివేయాలని కంపెనీ యోచిస్తోంది. ఇక ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లు 1.7 శాతం పతనమయ్యాయి. కార్మికుల సమ్మె కారణంగా మూడో త్రైమాసికంలో సంస్థ 5 బిలియన్ డాలర్ల నష్టాన్ని మూటగట్టుకుంది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకు ఇప్పుడు 17వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. బ్యాంకింగ్, ఐటి, ఫైనాన్షియల్ సర్వీసెస్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ త్రైమాసిక ఫలితాల వేళ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం 81,576.93 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 591 పాయింట్లు పెరిగి 81,973 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 163.73పాయింట్ల లాభంతో 25,127.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయివిలువ రూ.84.06 గా ఉంది. టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐటిసి, ఇన్ఫోసిస్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 77.03 డాలర్లుగా కొనసాగింది.



# క్షీణించిన డీమార్ట్ స్టాక్..

**ముంబై, అక్టోబరు 14:** సోమవారం మార్కెట్లు తెరుచుకోగానే రాధా కిషన్ దమానీ యాజమాన్యంలోని అవెన్యూ సూపర్ మార్ట్స్ స్టాక్ భారీ నష్టాన్ని చవిచూసింది. వాస్తవానికి ఈ కంపెనీ డీమార్ట్ పేరుతో దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో రిటైల్ స్టోర్ల చైన్ నిర్వహిస్తోంది. ఇంట్రాడేలో డీమార్ట్ స్టాక్ 9 శాతం మేర క్షీణతను చూడడంతో ప్రమోటర్లు నిమిషాల్లోనే ఏకంగా రూ.20,800 కోట్ల మేర సంపదను కోల్పోయారు. ప్రస్తుతం దమానీ, ఇతర ఇన్వెస్టర్లకు కంపెనీలో 74.65 వాటాలున్నాయి. కంపెనీ గడచిన వారంలో తన రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఫలితాలు మార్కెట్లోని ఇన్వెస్టర్లను నిరాశకు గరిచేయడంతో బిఎస్ఇలో స్టాక్ ధర 2019 తర్వాత ఒక్కరోజులో అత్యధిక పతనాన్ని నమోదు చేయడంతో రూ.4,143.60 స్థాయికి చేరుకున్నాయి. దేశంలో ఆన్ లైన్ కిరాణా ఆర్డర్లతో పాటు క్విక్‌కామర్స్ వ్యాపారం పుంజుకుంటున్న వేళ డీమార్ట్ స్టోర్లు గట్టిపోటీని చూస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రానున్న ఆర్థిక సంవత్సరాల్లో డీమార్ట్ ఆదాయాల అంచనాలను వారు తగ్గవచ్చని అంచనాలు బయటకు వచ్చినవేళ దమానీ కంపెనీ షేర్లు పెద్ద పతనాన్ని చూస్తున్నాయి. ముందుగా విదేశీ బ్రోకింగ్ సంస్థ జెపి మోర్గాన్ అవెన్యూ సూపర్ మార్ట్స్ స్టాక్ రేటింగ్‌మార్చింది. ఓవర్ వెయిట్ నుంచి తటస్థానికి రేటింగ్ తగ్గించిన వేళ తాజాగా టార్గెట్ ధరను రూ.5,400 నుంచి రూ.4,700కి తగ్గింది. ఆశించిన స్థాయిలో ఇటీవల ప్రకటించిన రెండవ త్రైమాసిక ఫలితాలు లేవని బ్రోకరేజ్ వెల్లడించింది. కంపెనీ వ్యాపారం ప్రస్తుతం మెట్రో దుకాణాల నుంచి పోటీని ఎదుర్కొంటున్నందున 2025-25 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయ వృద్ధి అంచనాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇక మరో బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా డీమార్ట్ స్టాక్ రేటింగ్ తగ్గించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు టార్గెట్ ధరను రూ.3702కి తగ్గిస్తున్నట్లు పేర్కొంది. అమెరికాకు చెందిన మరో సంస్థ గోల్డ్‌మాన్ శాచ్ డీమార్ట్ షేర్ల టార్గెట్ ధరను రూ.4వేలుగా ప్రకటిస్తూ షేర్లకు 'సేల్' రేటింగ్ ఇచ్చింది. పండుగ సీజన్‌లో విక్రయాల పోకడలను నిశితంగా పరిశీలిస్తామని దేశీయబ్రోకరేజ్ ప్రభుదాస్ లిల్లాధర్ వెల్లడించారు. ఇదే క్రమంలో గతంలో ఇచ్చిన టార్గెట్ ధర రూ.5,168ను ప్రస్తుతం రూ.4,748కి తగ్గిస్తూ 'హోల్డ్' రేటింగ్‌షేర్లకు ఇచ్చింది. ఇదేక్రమంలో మరో బ్రోకరేజ్ బెర్న్‌స్టెయిన్ మాత్రం డీమార్ట్ షేర్ల పనితీరుపై బుల్లిష్ వ్యూహాన్ని ప్రకటిస్తూ ఒక్కో షేరుకు టార్గెట్ ధరను రూ.5,800గా ఉంచుతున్నట్లు పేర్కొంది. చివరిగా డీమార్ట్ షేర్లకు బ్రోకరేజ్ హౌస్ సిఎల్ఎస్ఎ టార్గెట్ ధర రూ.5,360గా ప్రకటిస్తూ అవుట్ పెర్ఫార్మ్ రేటింగ్ అందిస్తూ కంపెనీపై తన సానుకూలతను ప్రకటించింది.




## వాణిజ్యం

## స్ట్రీమింగ్ రంగంపై అంబానీ ఫోకస్

**ముంబై, అక్టోబరు 14:** భారత్‌లో మార్కెట్ విలువపరంగా అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్. దేశంలోనే అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీ దీనికి ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ సంస్థ ఆయిల్, టెలికం, మీడియా, పవర్, న్యూఎనర్జీ, విండ్, రిటైల్ ఇలా ఎన్నో విభాగాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది. ఇదివరకే అంబానీ తన వ్యాపార విభాగాల్ని తన సంతానానికి అప్పజెప్పారు. రిలయన్స్ రిటైల్ బాధ్యతల్ని ఇషా అంబానీ చూస్తుండగా, రిలయన్స్ జియో బాధ్యతల్ని పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ, న్యూఎనర్జీ విభాగం అనంత్ అంబానీ చూస్తున్నారు. అయితే వీరి చేతుల్లోకి వెళ్లిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంకా దూకుడు పెంచింది. విస్తృతంగా పెట్టుబడులు పెడుతూ, పలు కంపెనీల్లో మెజార్టీ వాటాల్ని దక్కించుకుంటోంది.



ముఖ్యంగా ఇషా దూకుడుతో రిటైల్ దూసుకెళ్తోంది. ఇప్పుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో పెద్ద కంపెనీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంబానీ డిజిటల్‌స్ట్రీమింగ్ వ్యాపారాల్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. డిస్నీ హాట్ స్టార్ కొనుగోలు కోసం ఇప్పటికే అనుమతులు పొందగా, స్ట్రీమింగ్ రంగంపై అంబానీ దృష్టి మరింత పెరిగింది. ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్ కంపెనీలో కీలక వాటాదారుగా మారాలని చూస్తున్నట్లురిపోర్ట్స్ వస్తున్నాయి. కరణ్‌జోహార్ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్, పూర్ అండ్ సన్స్, కల్ హో నా హో, కభీ ఖుషీ కభీ ఘుమ్, యే జవానీ హై దీవానీ వంటి హిట్ సినిమాలు తీసింది. అయితే రిలయన్స్ కంటెంట్ ప్రొడక్షన్ వ్యాపారంలో ముందుకెళ్లేందుకు ఈవాటా కొనుగోలుకు దిగుతున్నట్లు తెలుస్తోంది. డీల్ విలువ ఎంత అనేది బయటికి రాలేదు. ప్రస్తుతం ధర్మ ప్రొడక్షన్స్ హౌస్‌లో కరణ్ జోహార్ వాటా 90 శాతానికిపైగా ఉంది. మిగతా 9.24 శాతం ఆయన తల్లి హిరూ జోహార్ వద్ద ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14